ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
31-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 59, పేజీలు : 12 వెల : 6.50

ఫిలిప్పీన్స్ నౌకలో అగ్ని ప్రమాదం, 31 మంది మృతి 5లో

రాహుల్‌గాంధీపై దావా వేస్తా: లలిత్ మోడీ



గురువారం భద్రాచలంలో కన్నులపండువగా జరిగిన సీతారాముల కళ్యాణం దృశ్యం 7లో

## వైభవంగా సీతారాముల కళ్యాణం

## రెడీ అవుతున్న కొత్త పార్లమెంటు!

### ఆకస్మిక తనిఖీలు జరిపిన ప్రధాని

**న్యూఢిల్లీ, మార్చి 30:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధాని నరేంద్రమోడీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తుదిదశలో ఉన్న నిర్మాణ పనుల్ని పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నడక మార్గాల్లో కలియతిరుగుతూ భవనంలోని సెంట్రల్ హాల్‌లో టేబుళ్లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న కార్మికులు, పర్యవేక్షిస్తున్న అధికారులతో చర్చించారు. దాదాపు గంటసేపు అక్కడే గడిపినట్లు తెలుస్తోంది. ప్రధాని వెంట లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కూడా అక్కడికి ≫2

ఆలయంలో 'నవమి' విషాదం

## కూలిన మెట్లబావి పైకప్పు

### 10 మంది మహిళలు సహా 14మంది మృతి

### పలువురికి తీవ్రగాయాలు

### ఇండోర్‌లో దుర్ఘటన



ఇండోర్‌లో కూలిన మెట్ల బావి నుంచి క్షతగాత్రులను తరలిస్తున్న సహాయక సిబ్బంది

**ఇండోర్, మార్చి 30:** మధ్యప్రదేశ్‌లో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా విషాదం చోటుచేసుకుంది. ఇండోర్‌లోని ఓ ఆలయంలో మెట్లబావి పైకప్పు కూలి అందులోకి భక్తులు పడిపోయారు. ఈ ఘటనలో 14మంది మృతి చెందారు. మృతుల్లో 10మంది మహిళలున్నారు. పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ≫2

# రూ. 2,500 కోట్ల ఉపాధి నిధులివ్వండి


- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం జగన్ విజ్ఞప్తి
- పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ. 2020 కోట్లు ఇవ్వాలి
- రిసోర్స్ గ్యాప్ ఫండ్ కూడా మంజూరు చేయండి



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.10వేల కోట్లు, డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.2,020 కోట్లు ఇవ్వాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసారు. గురువారం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రెండవ రోజు ఢిల్లీలో ఉదయం పర్యటించారు. నిన్న రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను సిఎం జగన్ కలిసి రాష్ట్రానికి విభజన హామీలు అమలు, ఇతరంశాలపై అమిత్‌షాకు వివరించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విడుదల. పోలవరం అంశంపైన ఆయన అమిత్‌షాతో సంప్రదింపులు జరిపారు. నేడు ఆయన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలుసుకున్నారు. ఆమెకు పుష్పగుచ్ఛం, జ్ఞాపికలను అందజేసారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిపిన భేటీలో సిఎం జగన్ ఉపాధి హామీ పనులకు సంబంధించి రాష్ట్రానికి ఇవ్వాల్సిన బకాయిలు సుమారు రూ.2500 కోట్లు ఉన్నాయని, ఆ నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రస్తుత తమ ప్రభుత్వం తప్పులేకున్నా, కేంద్రం ఆంక్షలు విధించడం సరికాదన్నారు. 2021-22లో రూ.42,472 కోట్లు రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17,923 కోట్లుకు కుదించిన విషయాన్ని ఆర్థిక మంత్రి దృష్టికి సిఎం జగన్ తీసుకుని వెళ్లారు.

ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద రూ.36.625 కోట్ల రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రిసోర్సు గ్యాప్‌ఫండింగ్ నిధులను వెంటనే విడుదలచేయాల్సిందిగా, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నానన్నారు. 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు. వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నానన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల ఎంపికలో హేతుబద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దీని వల్ల పీఎంజీకేఏవై కార్యక్రమం కిందకు రాని, 56 లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తోందన్నారు. దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేన్నారు. నీతి ఆయోగ్ కుడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వినియోగించని ≫2



## మళ్లీ అధికంగా పెరుగుతున్న కరోనా

### ఢిల్లీలో 10% పాజిటివిటీరేటు

### దేశంలో ఒక్కరోజులోనే 3016 కేసులునమోదు

### ముంబయిలో 63% పెరిగిన కొత్తకేసులు

**న్యూఢిల్లీ, మార్చి 30:** దేశంలో పెరుగుతున్న కరోనా కొత్తకేసులు ఆందోళనను పెంచుతున్నాయి. గడచిన వారం రోజులుగా వెయ్యికిపైబడి కొత్తకేసులు నమోదవుతుండటంతో ఆరోగ్యశాఖ మళ్లీ కొవిడ్‌ప్రమాణాలు తూచా తప్పకుండా పాటించాలని మార్గదర్శకాలు జారీచేసింది. దేశరాజధాని ఢిల్లీలోనే పాజిటివిటీరేటు 10శాతానికి పెరిగింది. ఇక కొత్తకేసులపరంగాచూస్తే గడచిన 24 గంటల్లో భారత్‌లో 3016 కొత్తకేసులు నమోదు అయ్యాయి. గడచిన ఆరునెలల్లో ఇవే అత్యధిక కేసులుగా తెలుస్తోంది. ముందురరోజు 2151 కేసులునమోదుకాగా రానురాను కొత్తకేసులు పెరిగిపోతున్నాయి. కేసులు పెరుగుతుండటంతో దేశంలో క్రియాశీలకేసులు కూడా 13,509కి పెరిగినట్లు తేలింది. గత ఏడాది అక్టోబరు రెండోతేదీ 3375 కేసులు నమోదయ్యాయి. తిరిగి మళ్లీ గురువారం మాత్రమే ఆ సంఖ్యలోకేసులు నమోదయ్యాయి. దేశంలో కరోనా మృతులు 14 మందివరకూ ఉన్నారు. ముగ్గురు మహారాష్ట్రలోను, ఇద్దరుఢిల్లీలోను, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకరు చొప్పున చనిపోయారు. మరో ఎనిమిది కేసులు కేరళలో ఉన్నాయి. రోజువారి పాజిటీవిటీరేటు కూడాపెరుగుతోంది. 2.73శాతంగా ఉంది. అదే వారం ప్రాతిపదికన చూస్తే 1.71శాతంగా ఉందని ఆరోగ్య శాఖ బులిటెన్‌లో పొందుపరిచింది. కాగా ప్రస్తుతం దేశం మొత్తంగా కరోనా కేసులు 4.47 కోట్లకుపెరిగాయి. క్రియాశీలకేసులు మొత్తంకేసుల్లో 0.03శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.78శాతంగా ఉంది. కరోనా నుంచి 4,41,68,321 మంది రికవరీ అయ్యారు. కరోనా మరణాల రేటు 1.19శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటివరకూ దేశంలో 220.65 కోట్ల డోసుల కరోనాటీకాలు వేసినట్లు సార్వత్రిక వ్యాక్సిన్ కార్యాచరణలోభాగంగా లక్ష్యాలు అధిగమించినట్లు ఆరోగ్యశాఖ నివేదికలు వెలువరించింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో కరోనా పాజిటివిటీరేటు 10శాతానికిపెరిగింది.

## సిట్టింగ్ సీట్లకు ఎసరు..

# నేతల్లో గుబులు?

### ఏప్రిల్‌లో నెల్లూరు జిల్లాకు చంద్రబాబు

### ఇరుపార్టీలకు కొత్తనీరు.. అయోమయంలో సీనియర్లు

**నెల్లూరు, మార్చి30, ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వివిధ రాజకీయ పక్షాల నేతల్లో కంగారు ఏర్పడింది. మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల అదిష్టానం కొత్తవారిని తెరపైకి తీసుకువస్తున్నారు. దీంతో నిన్నా, మొన్నటిదాకా నియోజకవర్గాల్లో తిరుగులేని అధిక్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్న అధికార, విపక్ష నేతల్లో భారీ మార్పులు చోటు చేసుకొనడంతో వారిలో ఆందోళన నెలకొంది. వైఎస్సార్సీ, టిడిపి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలకు జిల్లాలో మారిన సమీకరణలో భాగంగా పలువురికి సిట్టింగ్ సీట్లకు ఎసరు ఏర్పడింది. దీంతో ఆయా రాజకీయపక్షాల నేతలు తమతమ అదిష్టాన పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నారు. తమ రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకోవడంతో భరోసా కోసం ప్రయత్నిస్తున్నారు.

అధికార వైఎ స్సార్సీలో జిల్లాలో ఏకంగా ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు బహిష్కరణకు గురవ్వడంతో ఆ ప్రభావం ప్రతిపక్షమైన తెలుగుదేశం పైన కూడా పడిందనే భావన నెలకొంది. ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తమ రాజకీయ ప్రయాణం ఎటువైపు మల్లుతుందో పూర్తిగా జిల్లా రాజకీయ స్వరూపే మారబోతోంది. వారు ప్రతిపక్ష పార్టీలోకి వెళ్తే ఇప్పటివరకు స్థానికంగా టిడిపిలో ఉన్న కొందరు నేతలకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమే. ఆయా ప్రాంత నేతల్లో ఈపాటికే అలజడి మొదలైంది. ఇందుకోసం పలువురు నేతలు అధినేత చంద్రబాబు వద్దకు క్యూ కడుతున్నారు. మరికొందరు నేతలు జిల్లా పెద్దలతో సంప్రదించి అధినేతను కలవడం కూడా జరిగింది. మారిన రాజకీయాల వల్ల టిడిపిలో ఉన్న జిల్లా పెద్దలు బీదా రవిచంద్ర, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో చంద్రబాబుతో మాట్లాడటం కూడా జరిగింది. అజీజ్ అయితే హైదరాబాద్‌లో అధినేత చంద్రబాబును కలిసి తన రాజకీయ భవిషత్తుపై ప్రస్తావించడం జరిగింది. దీనిపై చంద్రబాబు అజీజ్‌కు భరోసా కల్పించినట్లు కూడా ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆనం, కోటంరెడ్డి, మేకపాటి చేరికలపై తెలుగుదేశం నేతల్లో ఇంకా క్లారిటీ రాలేదు. అదిష్టానం ఆయా ప్రాంతాల కార్యకర్తల అభిప్రాయాలు, వేగుల ద్వారా సేకరించిన సమాచారం, జిల్లానేతల అభిప్రాయం పూర్తిస్థాయిలో తెలుసుకుని ఒక నిర్ణయానికి రావాలని చంద్రబాబుతో పాటు ఆ పార్టీ పెద్దలు ఆలో ≫2



వక్కళిగ సామాజికవర్గంతో ముఖాముఖిలో మాట్లాడుతున్న లోకేష్

## వక్కళిగలకు దామాషా ప్రకారం

# నిధులు కేటాయిస్తాం

### హామీలిచ్చిన లోకేష్

### కుంచిటిగ, వక్కళిగ సామాజిక వర్గీయులతో నారా లోకేష్ ముఖాముఖి

**పెనుకొండ, మార్చి 30 ప్రభాతవార్త :** గాలికొచ్చిన పార్టీ గాలికి పోతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. గురువారం యువగళం పాదయాత్రలో భాగంగా గుట్టూరు వద్ద వక్కళిగ సామాజిక వర్గంతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్కళిగ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్‌కు వివరించారు. వక్కళిగలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి మాటల్లో.. ఓసిలుగా ఉన్న మమ్మల్ని బిసిల్లోకి మార్చినా ప్రయోజనం లేదన్నారు. మడకశిరలో నిర్మించతలపెట్టిన వక్కళిగ భవనాన్ని ఈ ప్రభుత్వం నిలిపేసిందని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం రూ.5 కోట్లతో మంజూరుచేసిన మార్కెట్ ఈ ప్రభుత్వం రద్దు ≫2

## రేపటినుంచి టోల్‌టాక్స్‌ల

# పెంపు

### జాతీయ రహదారులపై 5%

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చ్ 30:** రేపటి (ఏప్రిల్ 1) నుంచి జాతీయ రహదారులపై టోల్ టాక్స్‌లు(చార్జీలు) పెరుగనున్నాయి. ఈ మేరకు జాతీయ రహదారుల అథారిటీ రంగం సిద్ధం చేసింది. సగటున 5 శాతం వరకు టోల్ టాక్స్‌లు పెరుగనున్నాయి. టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఏ), స్థూల జాతీయ ఉత్పత్తి(జిడిపి) గణాంకాల ఆధారంగా ఏటా ఏప్రిల్ 1న టోల్ చార్జీలను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల



మంత్రిత్వ శాఖ పెంచుతోంది. ఈ మేరకు హైవేలపై ఉన్న టోల్‌గేట్లతో పాటు ఓఆర్‌ఆర్‌పై కూడా ఈ టోల్ చార్జీలు పెరగనున్నాయి. ఇప్పటికే పెట్రోల్, డీజల్ ధరలతో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రస్తుతం జాతీయ రహదారులపై ప్రతి కిలోమీటర్‌కు రూ.2.19గా ఉండగా తాజాగా పెంపుతో అది 3 రూపాయలకు పెరుగుతుంది. తెలంగాణలో జాతీయ రహదారులపై 32 టోల్‌గేట్లు ఉన్నాయి. వాటి ద్వారా రూ.1800 కోట్లకు పైగా టోల్‌ట్యాక్స్ వసూలు అవుతుంది. 9 ఏళ్లలో కేంద్రం టోల్ చార్జీలను 300 శాతం పెంచగా, ఏటా 5 నుంచి 10శాతం వరకు కేంద్రం టోల్ టాక్స్‌లను పెంచుతోంది. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు ఏటేటా పెరుగుతున్నాయి. జాతీయ రహదారులపై తిరిగే అన్ని రకాల వాహనాల (బైక్ మినహా) టారిఫ్ ధరలను రూ.10 నుంచి రూ.60ల వరకు ఎన్‌హెచ్‌ఏఐ పెంచింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ 65 మీదుగా హైదరాబాద్ టు విజయవాడ వెళ్లి రావడానికి వాహనదారులు భారీ మొత్తంలో టోల్ చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ హైవేపై రూ.465 చెల్లిస్తున్నారు. అయితే, ఏప్రిల్ 1వ తేదీ నుంచి రూ.490 చెల్లించాల్సి ఉంటుంది. ≫2

# 'అనంత'లో భారీగా భూ స్కాం!

### ఫేక్ పట్టాలతో కోట్లాది రూపాయలు కాజేసిన వైనం

### 2012లో ఆన్‌లైన్ విధానం వస్తే 14-18 మధ్య ఎందుకు ఆన్‌లైన్ చేశారు?: రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి

**అనంతపురం, మార్చి 30 ప్రభాతవార్త బ్యూరో :** అప్పటి మంత్రి పరిటాల సునీత హయాంలో అనంతపురం చుట్టూ కోట్లాది రూపాయల విలువైన భూములను దోపిడి జరిగింది. ఫేక్ పట్టాలతో భూములను కొట్టేశారు. 2012లో ఆన్‌లైన్ విధానం వస్తే 2014-2018 మధ్య ఎందుకు ఆన్‌లైన్‌లో ఎక్కించారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. దాదాపు 200 కోట్ల విలువైన భూములను నకిలీ డాక్యుమెంట్లతో కొట్టాలు చేశారు. ఈ స్కామ్‌లన్నీ పరిటాల సునీత హయాంలోనే జరిగాయి. అనంతపురం రూరల్ మండలంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు పొందలేని వారు దాదాపు 14వేల మంది ఉన్నారు. వీరిలో పాపంపేట, కక్కలపల్లి కాలనీ, కొడిమి, రాచానపల్లి, అక్కంపల్లి తదితర ప్రాంతాల్లో 2,500 మంది ఉన్నారు. కొడిమి పొలంలో మూడు రోజుల కిందట జరిగిన కబ్జాను రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో అడ్డుకునే ప్రయత్నం చేశారు. డిసి శ్రీనివాసులు అనే వ్యక్తి రైతుకూలీ మూడేళ్లుగా ఈ భూమిని సాగుచేసుకుటున్నాడంటూ 1996లో రికార్డుల్లో ఉంది. దాన్ని హైదరాబాద్ మల్కాజ్‌గిరిలో ఉన్న బిసి శ్రీనివాసు ≫2



గురువారం మీడియాతో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి

## సిద్ధరామయ్యపై యెడియూరప్ప

# తనయుని పోటీ!

### కర్ణాటకలో ఎన్నికల హోరు

**బెంగళూరు, మార్చి 30:** కర్ణాటకలోని వారుణ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిపైనే ఇపుడు సర్వత్రా చర్చ కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి శాసనసభా పక్ష నేత సిద్ధరామయ్య పోటీచేస్తున్నారు. దీనితో బిజెపి ఈసీటు ఎలాగైనా గెలుచుకునేదిశగా పావులు కదుపుతోంది. మైసూరు జిల్లాలోని వారుణ నియోజకవర్గంనుంచి ఈసారి మాజీ సిఎం యెడియూరప్ప కుమారుడు విజేయంద్రను పోటీకి దించేందుకు తండ్రి శతవిధాలా పావులు కదుపుతున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇతర హైకమాండ్ పెద్దలవద్ద ఇప్పటికే ≫2



గురువారం కొత్తపార్లమెంటును పరిశీలిస్తున్న ప్రధాని మోదీ

# రెడీ అవుతున్న కొత్త పార్లమెంటు!

ఢిల్లీ: గతేడాది నవంబర్‌నాటికే పూర్తి చేయాలని భావించినప్పటికీ కోవిడ్ కారణంగా ఆలస్యమైంది. అత్యాధునిక వసతులతోరూపొందుతున్న పార్లమెంట్ నూతనభవనాన్ని త్వరలోనేప్రారంభించే అవకాశముంది. 2020 డిసెంబర్‌లో దీనికి శంకుస్థాపన చేశారు. దాదాపు 13 ఎకరాల విస్తీర్ణంలో భవన నిర్మాణాలు చేపట్టారు. డిజిటల్ హంగులతో కాన్‌స్టిట్యూషన్ హాల్, ఎంపీల లాంజ్, లైబ్రరీ, కమిటీ రూమ్‌లు, డైనింగ్ హాళ్లు నిర్మిస్తున్నారు. విశాలమైన పార్కింగ్‌తో నిర్మాణాలను పూర్తి చేయనున్నారు.

# కూలిన మెట్లబావి పైకప్పు

పటేల్‌నగర్ ప్రాంతంలోని మహదేవ్ జులే లాల్ ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తుండగా ఈ దుర్ఘటన జరి గింది. వేడుకలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తగినంత స్థలం లేకపోవడంతో కొందరు భక్తులు ఆలయ ప్రాంగణంలోని మెట్ల బావి పైనున్న ఫ్లోరింగ్‌పై కూర్చున్నారు. అయితే, బరువు అధికం కావడంతో ఫ్లోరింగ్ కుంగి ఒక్కసారిగా కూలిపోయింది. దాంతో,32 మంది భక్తులు బావిలోకి పడిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బావి లోకి నిచ్చెనవేసి 19మంది భక్తులను బయటకు తీశారు. గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్పిం చారు. ఘటన జరిగిన బావి లోతు 50 అడుగు లపైనే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషాద ఘట నపై ప్రధాని నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఫోన్ చేసి అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు ముమ్మురం చేయాలని కోరారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆ రాష్ట్ర హోంమంత్రి నరోత్తమ్‌మిశ్రా ఆదేశించారు.

# టోల్‌టాక్స్‌ల పెంపు

అంటే, ఈ లెక్కన రూ.25 టోల్ చార్జీని అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ రూట్‌లో పంతంగి,కొర్లపహాడ్,చిల్లకల్లు వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ హైవేపై ఒకవైపు ప్రయాణానికి రూ.310 చెల్లిస్తుండగా, ఇకపై రూ.325లు చెల్లించాలి. మినీ బస్సులు,లైట్ మోటార్ వాణిజ్య,సరకు రవాణా వాహనాలు, భారీ, అతి భారీ వాహనాలపై ప్రస్తుతం వసూలు చేస్తున్న మొత్తానికి అదనంగా 5శాతం కట్టాలి. తెలంగాణలో హైదరాబాద్ నుంచి విజయవాడ, బెంగుళూరు, డిండి,యాదాద్రి,వరంగల్,భూపాలపట్నం,నాగ్‌పూర్ ,పుణె తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు జాతీయ రహదారులు ఉన్నాయి. తెలంగాణ మీదుగా ఇతర రాష్ట్రాలకు పది జాతీయ రహదా రులు ఉన్నాయి. ఆయా రహదారులపై తెలంగాణ పరిధిలో 32 టోల్‌ప్లాజాలుఉన్నాయి. వీటిలో హైదరాబాద్- విజయవాడ, హైదరాబాద్-బెంగుళూరు, హైదరాబద్-వరంగల్ మార్గాల్లో రద్దీ అధికంగా ఉంటుంది.

# రూ. 2,500 కోట్ల ఉపాధి నిధులివ్వండి

కోటను రాష్ట్రాన్ని కేటాయించాల్సిందిగా సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోదీని కోరారు.పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే నిర్ణీత కాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టును తమ ప్రభుత్వం జీవనాడిగా భావిస్తోందన్నారు.ప్రాజెక్టు ఈ ఏడాదంతానికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు.గత ప్రభుత్వం అనుచిత చర్యలు కారణంగా డయాఫ్రం వాల్ కొన్ని ప్రదేశాల్లో దెబ్బతిందన్నారు.సాంకేతిక నిపుణుల నలుగురు,సూచనల అనంతరం వాల్‌దెబ్బతిన్న చోట్ల పునర్నిర్మాణం చేసుకుంటూ పనులు చేపట్టామన్నారు.ఇందుకు నిధులు కేటాయించడంతో పాటు, ప్రాజెక్ట్ అత్యంత వేగవంతంగా నిర్మించడానికి రూ.10వేలకోట్లు నిధులు కేటాయించాలని ఆయన మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి రూ.2600.74 కోట్ల ఖర్చు చేసిందన్నారు.గడచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ఈ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందని అన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు.

మంచి నీటి సరఫరా అంశాన్ని కూడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. ఆలస్యం అవుతున్న కొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నానన్నారు.రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లు కావొస్తుందన్నారు.ఇప్పటి వరకు రాష్ట్రానికి నెరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఏపీ తెలంగాణ రాష్ట్రాల సంబంధం చిన వాలా ద్వైపాక్షిక అంశాలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు.వీటిపై వెంటనే దృష్టి సారించమని కోరుతున్నామన్నారు.గతంలో ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్ర ఆర్థిక కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసారు.ఈ కమిటీ ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపి కొంత పురోగతి సాధించినప్పటికీ.కీలక అంశాలన్ని ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్న విషయాన్ని ప్రధాని దృష్టికి సిఎం జగన్ తీసుకుని వచ్చారు.ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు ఉందనేది అంశంపై పార్లమెంటులో స్పష్టత ఇచ్చినందుకు కేంద్రానికి తమ ధ్వారా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సిఎం జగన్ తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం జగన్ వినతి పత్రం ఇచ్చారు.విద్యా,వైద్యరంగాలకు సంబంధించిన పలుఅంశాలపైన సిఎం జగన్ కేంద్రమంత్రి నిర్మలా సీతా రామన్‌తో చర్చించారు.రాష్ట్రానికి నిధులవిడుదల, ప్రాజెక్టులో కడప స్టీల్స్ గనులు కేటాయింపుకు ఎపిఎండిసికి ఆదేశాలు జారీ చేయాలని,రామయపట్నం పోర్టుకు నిధుల కేటాయింపు,రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలల అనుమతి తదితరంశాలపై సిఎం జగన్ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చించారు.ఆమెకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం సిఎం జగన్ ఢిల్లీ పర్యటన ముగించుకుని ప్రత్యేక విమానంలో విజయవాడ(గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు.అక్కడ నుంచి తాడేపల్లిలోని తన నివాసగృహానికి చేరుకున్నారు. సిఎం జగన్ నిన్న రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత అమిత్‌షాతో బేటీ అనంతరం ఢిల్లీలోని జనపథ్‌లోని నివాసగృహానికి చేరుకుని అక్కడ బసచేసారు. ఈ రోజు ఉదయం ఆయన పలువురు మంత్రులను కలుసుకోవాల్సి ఉంది.పార్లమెంటుకు సెలవు కావడంతో వారు అందుబాటులో ఉండని పరిస్థితి. ఈ లోగా ఆయన నిర్మలా సీతారామన్ అప్పాయింట్‌మెంట్ లభించింది. రాష్ట్రానికి సంబంధించి కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్న పలు అంశాలను పరిష్కరించే దిశలో కేంద్రంతో ముమ్మరంగా సంప్రదింపు జరపాలని సిఎం జగన్ ఆలోచన చేస్తున్నారు.



అయోధ్యలో గురువారం శ్రీరామనవమి సందడి దృశ్యం

# నిధులు కేటాయిస్తాం

చేసిందని వారు వాపోయారు. కర్ణాటక సరిహద్దులో ఉన్న వక్కళిగలకు ఈ ప్రభుత్వం ఫీజు రీయెంబర్స్ మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వక్కలిగలపై కేసులు రౌడీ షీట్ తెరిచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారం చేపట్టిన వెంటనే రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లను నిర్మించాలని వారు లోకేష్‌ను కోరారు. నారా లోకేష్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం వక్కళిగలకు నిదులు కేటాయిస్తామన్నారు. వక్కళిగలను టిడిపి రాజకీయంగా ప్రోత్సహిస్తోందన్నారు. వక్కళిగలను మంత్రి, ఎమ్మెల్యే చేసిన ఘనత టిడిపిదే అన్నారు. పట్టురైతులకు ఈ ప్రభుత్వం పెట్టిన రూ.45 కోట్ల బాకీ మేము చెల్లిస్తామన్నారు.అధికారంలోకిరాగానే వక్క మార్కెట్‌ను మడకశిరలో ఏర్పాటు చేస్తామన్నారు. సీమకు తెచ్చిన నీరు వృథా చేయకుండా డ్రిప్ ద్వారా పంటలకు అందిస్తామని 90శాతం, సబ్సిడితో డ్రిప్ ఇస్తుంటే జగన్‌రెడ్డి రద్దు చేశాడని ఆయన మండి పడ్డారు. మడకశిర పరిధిలో టిడిపి హయాంలో పట్టు రైతులకు 1000 షెడ్లు నిర్మించాం. హంద్రీనీవా 90 శాతం పూర్తి చేశాం. 10 శాతం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం వైఎస్సార్సీ అని ధ్వజమెత్తారు. వక్కళిగలను ఓబిసిలో చేర్చడం బిసి కమిషన్ నిర్ణయం తీసుకోవాలి. దీనిపై పార్టీ అధిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అడ్డగోలుగా బిసిలపై కేసులు పెడుతున్నారని ఆయన విమర్శించారు. బిసిల భద్రతకు ప్రత్యేక చట్టాన్ని అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే తెస్తామన్నారు. కేసులు రివ్యూ చేయడానికి జిల్లా స్థాయిలో కమిటీ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.



## పోప్ ఫ్రాన్సిస్‌కు అస్వస్థత
### ఆస్పత్రిలో చేరిక

రోమ్, మార్చి 30: పోప్ ఫ్రాన్సిస్ అస్వస్థతో బుధవారం ఆస్పత్రిలో చేరారు. 86 యేళ్ల పోప్ శ్వాస సంబంధిత ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లు వాటికన్‌సిటీ వర్గాలు తెలిపాయి. ఆయన్ని రోమ్‌లోని జెమెల్లీ ఆస్పత్రిలో చేర్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొన్నిరోజులపాటు ఆస్పత్రిలోనే ఉంటారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం గురువారం పోప్ నిర్వహించాల్సిన కార్యక్రమాలను రద్దు చేసినట్లు వాటికన్‌వర్గాలు తెలిపాయి. ఆయన శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్నప్పటికీ, కొవిడ్ 19 లక్షణాలు లేవని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు ప్రముఖులు సందేశాలు పంపారని ఆ వర్గాలు తెలిపాయి. పోప్ ఫ్రాన్సిస్ రోమ్‌లోని కేథలిక్ చర్చి బాధ్యతలు చేపట్టి ఇప్పటికి పదేళ్లు పూర్తయ్యాయి.

# తనయుని పోటీ!

ప్రస్తావించినట్లు సమాచారం. ఇటీవల తన నివాసానికి ఆహ్వానించిన అమిత్‌షా వద్దకూడా యెడియూరప్ప ఇదే అంశం ప్రస్తావించినట్లు బిజెపి వర్గాలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర ఈస్థానంనుంచి గత ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఈసారి సిద్ధరామయ్యే ఇక్కడినుంచి బరిలోకి దిగుతారని అంచనా. సిద్ధరామయ్యకు తాను ఓటమి అంచుకువెళుతున్నట్లు తెలుస్తున్నదని వారుణ నుంచి గెలవడం అంత సులువేమీ కాదని మేం కూడా సరైన మంచి అభ్యర్థిని పోటీకి దించేందుకు చర్చలుజరుపుతున్నామని, గట్టిపోటీకూడా ఇస్తామని ఏంజరుగుతుందో చూడాలని యెడియూరప్ప పేర్కొన్నారు.

ప్రస్తుతం బిజెపిరాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఉన్న విజయేంద్రకు టికెట్ వస్తే పోటీచేస్తారా అన్న ప్రశ్నపై యెడియూరప్ప మాట్లాడుతూ హైకమాండ్ ఏంనిర్దేశిస్తే అదే ఆచరించాల్సి ఉంటుందని బదులి చ్చారు. ఇదే విషయమై సిద్ధరామయ్య కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ తనపై ఎవరుపోటచేస్తారనే అంశం ఆలోచించాల్సినన అవసరం లేదని వారుణ స్థానం మాదేనని ఆయన అన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:30/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 554523
2nd Prize Rs.7000/- 64819
3rd Prize Rs.3500/-
13836 17190 24838 29523 38632
51539 53205 67457 75511 79609
4th Prize Rs.200/-
0260 0456 5067 5349 6248 6962 7703
8606 8770 9996
5th Prize Rs.100/-
0719 1701 2209 2791 3041 3474 6360
6774 8306 9433
6th Prize Rs.50/-
0132 1669 3260 4264 5986 7472 8787
0185 1733 3275 4286 6062 7671 9085
0261 1774 3417 4343 6195 7820 9097
0516 1868 3473 4370 6212 7838 9449
0574 2063 3603 4413 6226 7878 9499
0588 2085 3616 4450 6334 7939 9648
0629 2158 3637 4557 6528 8037 9721
0943 2163 3650 4988 6561 8044 9889
1164 2330 3700 5167 6624 8142 9906
1239 2780 3766 5320 6663 8148 9972
1240 2807 3803 5369 6814 8184
1430 2880 3880 5500 6856 8191
1443 2950 4012 5682 7078 8296
1542 3035 4075 5728 7168 8600
1645 3056 4092 5943 7437 8647

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 237174
2nd Prize Rs.7000/- 14715
3rd Prize Rs.3500/-
02974 08394 11586 17463 17859
22074 22151 52295 71226 91108
4th Prize Rs.200/-
2148 2197 3103 3965 5624 6254 7656
8246 8508 9295
5th Prize Rs.100/-
2581 3496 3842 6369 7512 8225 8400
9110 9150 9707
6th Prize Rs.50/-
0130 1903 3109 4393 5542 7493 9191
0222 2018 3111 4489 5596 7563 9454
0380 2204 3168 4596 5856 7712 9480
0486 2245 3244 4641 6021 7719 9524
0608 2254 3353 4690 6059 7838 9618
0697 2370 3376 4723 6067 7856 9677
0829 2416 3555 4730 6103 8017 9713
0843 2489 3565 4843 6739 8054 9894
0936 2542 3644 4920 6937 8105 9954
0971 2665 3752 4994 6957 8206 9963
1014 2760 3926 5079 7051 8396
1049 2818 4173 5119 7079 8445
1403 2869 4234 5356 7244 8488
1744 2985 4336 5384 7403 8795
1779 3080 4349 5408 7421 9032

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:30/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 894957
2nd Prize Rs.7000/- 48046
3rd Prize Rs.3500/-
12645 37934 47641 74627 76060
76598 84644 86046 89034 93780
4th Prize Rs.200/-
1073 4175 4333 5878 6197 6360 7847
7983 9667 9905
5th Prize Rs.100/-
0235 1551 1680 2355 2567 3404 4855
5827 6187 9486
6th Prize Rs.50/-
0076 1727 4213 5230 6482 7922 8958
0090 1831 4252 5251 6627 7941 9315
0561 1920 4254 5374 6707 8002 9328
0644 1956 4306 5587 6942 8148 9397
0706 2008 4396 5632 7063 8276 9409
0713 2394 4438 5659 7107 8281 9490
0821 2461 4592 5852 7161 8341 9572
0837 2558 4622 6035 7211 8431 9573
0989 2840 4673 6083 7229 8590 9589
1067 2897 4697 6127 7313 8696 9723
1134 3071 4714 6135 7314 8699
1169 3213 4765 6248 7380 8761
1259 3512 4802 6282 7573 8834
1313 3557 4859 6335 7577 8842
1357 4209 4958 6458 7908 8931

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 542363
2nd Prize Rs.7000/- 34674
3rd Prize Rs.3500/-
15576 18341 38412 39949 42970
43681 49981 56268 59351 93771
4th Prize Rs.200/-
3321 3959 4020 4155 5722 5747 7070
7633 7987 9705
5th Prize Rs.100/-
0461 1071 3063 4386 4507 6170 6306
6565 8440 8808
6th Prize Rs.50/-
0081 1163 2685 4189 6380 8426 9294
0157 1200 2853 4208 6439 8488 9407
0191 1294 2917 4530 7141 8491 9495
0215 1345 2972 4576 7340 8546 9576
0385 1450 3023 4607 7441 8554 9594
0387 1576 3065 4633 7461 8585 9597
0412 1743 3074 4803 7464 8722 9702
0546 1953 3309 4866 7507 8751 9751
0561 2168 3371 4972 7543 8773 9921
0599 2327 3449 5409 7735 8804 9964
0633 2385 3544 5502 8016 8865
0737 2414 3823 5550 8056 8998
0904 2519 3882 5820 8253 9102
1041 2620 4071 6039 8317 9136
1138 2641 4145 6266 8360 9233

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:30/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 155782
2nd Prize Rs.7000/- 32142
3rd Prize Rs.3500/-
10394 10795 15717 39854 48674
62530 78886 79580 80718 93655
4th Prize Rs.200/-
0824 1575 2113 3604 4312 4328 7079
8845 9175 9220
5th Prize Rs.100/-
2965 3259 4113 4192 4220 6092 7089
7262 7461 9985
6th Prize Rs.50/-
0110 1698 2745 4772 6388 7556 8890
0261 1771 2762 4912 6636 7974 8923
0344 1811 2881 5063 6693 8060 9184
0362 1868 3228 5202 6821 8102 9185
0756 1912 3229 5337 6983 8140 9186
0776 2120 3406 5395 7045 8202 9560
0777 2147 3543 5428 7108 8234 9593
1028 2197 3872 5483 7173 8249 9639
1035 2220 3955 5793 7244 8291 9921
1087 2302 3967 5924 7264 8402 9992
1099 2499 4334 6033 7298 8427
1455 2601 4501 6257 7392 8450
1546 2654 4526 6289 7432 8583
1610 2678 4650 6311 7452 8770
1662 2689 4657 6346 7476 8852

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 712946
2nd Prize Rs.7000/- 66418
3rd Prize Rs.3500/-
02346 03637 12300 38719 43961
49947 83278 92076 98188 98597
4th Prize Rs.200/-
0009 0263 1942 2458 4054 6613 7094
7853 7880 9325
5th Prize Rs.100/-
0698 1047 1801 2157 3361 5297 5942
6218 7298 9969
6th Prize Rs.50/-
0077 1558 3427 4686 6023 7611 9227
0222 1570 3428 4762 6227 7614 9233
0247 1640 3501 4774 6279 7695 9267
0336 1690 3517 4889 6356 7889 9460
0337 1789 3653 5008 6558 8100 9542
0613 1963 3763 5114 6767 8162 9554
0787 2018 3786 5123 6960 8238 9585
1069 2080 3806 5460 7110 8256 9769
1075 2184 3952 5566 7205 8409 9787
1101 2596 4032 5598 7217 8615 9844
1171 2658 4109 5692 7403 8873
1196 2798 4141 5803 7431 8964
1277 2870 4290 5829 7471 9044
1283 3149 4564 5877 7575 9163
1307 3194 4671 5924 7589 9174

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:30/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 854764
2nd Prize Rs.7000/- 11370
3rd Prize Rs.3500/-
06511 31724 35631 50243 55085
58926 59788 78989 80702 98467
4th Prize Rs.200/-
1275 4529 4879 5242 5254 6179 6603
6854 7499 9074
5th Prize Rs.100/-
0628 0765 0806 1215 2758 4634 5319
5482 6539 7970
6th Prize Rs.50/-
0041 1592 3377 5043 6643 7911 9366
0066 1740 3388 5185 6750 7913 9434
0256 1974 3466 5434 6752 7936 9494
0344 2058 3701 5441 6765 7948 9563
0470 2118 3770 5584 6831 8217 9565
0489 2201 4057 5609 6839 8218 9683
0501 2281 4069 5673 6848 8223 9786
0505 2331 4290 5721 6981 8315 9809
0521 2388 4581 5731 6999 8393 9822
0855 2815 4597 5908 7152 8909 9833
1002 2856 4607 5943 7261 9014
1226 2882 4834 6076 7302 9015
1341 3251 4843 6155 7407 9208
1350 3291 4896 6323 7744 9338
1573 3312 5040 6480 7886 9364

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 442434
2nd Prize Rs.7000/- 11158
3rd Prize Rs.3500/-
17792 18814 41340 47497 62140
63412 79192 90786 94026 98687
4th Prize Rs.200/-
0325 0714 1761 3331 3543 4190 5847
7352 8475 9622
5th Prize Rs.100/-
0908 2778 4032 4906 5283 5480 5974
6952 7717 9661
6th Prize Rs.50/-
0037 1632 3411 4974 6211 7132 8920
0153 1935 3446 5028 6254 7344 9283
0159 2376 3492 5131 6319 7582 9322
0317 2390 3717 5170 6347 7588 9379
0425 2394 3783 5194 6390 7632 9468
0461 2607 3792 5220 6437 7831 9566
0622 2639 3818 5337 6517 7862 9576
0666 2660 4156 5390 6619 7978 9644
0889 2691 4393 5394 6676 8097 9719
0913 2748 4447 5419 6756 8318 9814
1068 2854 4567 5543 6768 8424
1069 2985 4765 5918 6975 8470
1396 2996 4814 6051 7015 8489
1553 3156 4860 6093 7091 8772
1566 3306 4873 6153 7116 8905

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:30/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 249628
2nd Prize Rs.7000/- 52349
3rd Prize Rs.3500/-
08560 14789 45939 61151 63426
80585 88671 90785 90979 95943
4th Prize Rs.200/-
1461 1950 5183 5325 6247 6643 8280
8782 9436 9495
5th Prize Rs.100/-
0411 0498 0733 1619 1687 4734 6449
7838 8551 9506
6th Prize Rs.50/-
0006 1381 2727 4246 5563 7877 9483
0046 1389 2812 4287 5605 8058 9488
0060 1424 3084 4304 5965 8227 9629
0063 1428 3314 4358 6043 8334 9694
0296 1431 3412 4387 6393 8453 9695
0415 1433 3436 4413 6488 8537 9727
0470 1476 3736 4573 6715 8545 9845
0653 1621 3850 4612 6772 8718 9866
0777 1913 3924 4780 6848 8829 9892
0818 1921 3932 4813 6955 8838 9930
0925 1965 3945 4829 7327 8973
1049 2025 4005 4884 7548 8989
1130 2187 4013 5370 7692 9004
1228 2440 4068 5439 7792 9353
1327 2516 4139 5528 7865 9370

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 132923
2nd Prize Rs.7000/- 48384
3rd Prize Rs.3500/-
01941 02441 25112 35589 36898
44179 47410 69267 74107 93668
4th Prize Rs.200/-
1589 2683 3285 6128 6446 7583 7937
7999 8665 9973
5th Prize Rs.100/-
2472 2971 3032 3039 3474 4566 6747
6899 7579 8766
6th Prize Rs.50/-
0272 2176 3530 4510 6285 7278 9340
0495 2219 3542 4584 6340 7569 9419
0541 2235 3579 4611 6357 7789 9535
0544 2340 3602 4885 6427 7860 9641
0732 2438 3754 5041 6506 8106 9642
1098 2490 3771 5306 6656 8193 9696
1200 2500 3917 5317 6681 8236 9739
1313 2536 3956 5408 6725 8611 9795
1433 2600 4079 5645 6787 8916 9859
1789 2803 4164 5700 6830 8956 9942
2052 2838 4197 5844 6839 9010
2122 3292 4209 5993 6869 9025
2144 3316 4338 6051 6916 9026
2157 3321 4455 6203 6926 9045
2175 3326 4505 6269 7253 9245

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:30/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 564867
2nd Prize Rs.7000/- 24785
3rd Prize Rs.3500/-
14756 23498 35872 46931 53706
68974 74564 84368 84714 96432
4th Prize Rs.200/-
0476 1732 3031 4378 5401 5518 5922
6440 8341 9222
5th Prize Rs.100/-
0267 0847 1290 2303 3075 3138 3720
6411 7371 8153
6th Prize Rs.50/-
0112 1312 2723 3820 5161 6927 8976
0157 1369 2796 3826 5296 6970 8979
0290 1576 2838 3860 5671 7088 8997
0391 1595 2848 3924 5873 7100 9207
0430 1607 2948 4137 5925 7255 9279
0496 1938 3107 4233 6215 7269 9582
0658 2114 3147 4249 6247 7808 9704
0678 2118 3207 4345 6280 7831 9747
0697 2225 3278 4484 6295 8150 9800
0762 2371 3532 4565 6460 8286 9917
0815 2399 3556 4717 6508 8324
0867 2521 3612 4921 6672 8454
1000 2543 3719 4955 6811 8459
1017 2702 3762 4999 6826 8706
1166 2707 3765 5142 6862 8835

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 396485
2nd Prize Rs.7000/- 94635
3rd Prize Rs.3500/-
13666 18894 22575 27570 34671
47234 57843 62347 78456 96342
4th Prize Rs.200/-
0027 0740 1451 1492 1643 3260 3562
4361 8970 9667
5th Prize Rs.100/-
0073 0572 2374 4468 4470 6882 7977
8168 8263 8871
6th Prize Rs.50/-
0004 0966 2560 4201 5250 6393 8214
0043 1093 2624 4256 5409 6517 8355
0065 1113 2842 4303 5482 6856 8805
0098 1346 2968 4344 5512 7152 8897
0141 1424 3167 4356 5563 7153 8929
0165 1762 3193 4373 5659 7230 9558
0202 2081 3344 4557 5772 7348 9711
0215 2135 3541 4622 5818 7358 9851
0401 2179 3638 4766 5966 7540 9868
0417 2195 3876 4914 5991 7553 9903
0433 2230 3877 4936 6001 7625
0440 2333 3890 4983 6147 7677
0784 2382 3913 5005 6229 8110
0798 2502 4082 5161 6250 8152
0877 2515 4105 5186 6273 8195

# 'అనంత'లో భారీగా భూ స్కాం!

లుగా పేరు మార్చారు. ఆయనకు 1996లో పట్టా ఇచ్చినట్టు డిఫారం తయారు చేసి అసైన్డ్ చేశారు. ఆయన మాజీ సైనికుడు అని ఎక్కడా కనబరచలేదు. సైనిక సంక్షేమ శాఖ నుంచి ఆయనకు భూమి కేటాయించమని లేఖ ఇవ్వలేదు. కలెక్టర్ అనుమతి ఇచ్చింది లేదు. ఈ భూమిని 2014లో మహేంద్రరెడ్డి అనే వ్యక్తిరిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. పూర్తిస్థాయిలో డాక్యుమెంట్లు లేకపోవడంతో పెండింగ్ రిజిస్టర్ చేశారు. పరిటాల సునీత మంత్రిగా ఉన్నప్పుడు కోన శశిధర్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు 22 ఏ నుంచి ఈ భూమిని తొలిగించారు. కలెక్టర్ సొంతనిర్ణయమైనా తీసుకుని ఉండాలి లేదంటే పరిటాల సునీత చెప్పి చేయించి ఉండాలి. కంఠా శ్రీనివాసులు అనేవ్యక్తి భూ కబ్జా దారుడు. ఈ విషయాన్ని ఒక పత్రికా ప్రచురించింది. అతను సాక్షిగా సంతకం చేశారు. ఒక దంగ సాక్షి సంతకం చేస్తే మరో దొంగ రిజిస్టర్ చేస్తే ఇంకో దంగ దాన్ని కొనుగోలు చేశారు. కొడిమి గుట్ట కింద 40 ఎకరాల ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. భూ కబ్జా దారులపై ఆరోపణలు చేస్తూ గతంలోనే నేను ప్రెస్ మీట్‌లు పెట్టి మరీ చెప్పాను. ఆ తర్వాత ఎంతో కొంత స్పందించిన రెవెన్యూ అధికారులు కొన్ని భూములను ఆన్‌లైన్ నుంచి తొలగించారు. కొన్ని భూములను రెడ్ మార్క్‌లో ఉంచారు. కొన్ని భూములను రిజంషన్ చేశారు. అనంతపురం చుట్టూ ఉన్న భూ కబ్జాదారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బందిపై నేను చేస్తున్న ఆరోపణలపై ప్రజలు కూడా స్పందించాలి. మాజీ సైనికుల పేరుతో ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి అమ్ముకుంటున్నారు. 2014-2019 మధ్య ఆన్‌లైన్‌లో ఎక్కించారు. 2004-2009 మధ్యనే ఎంఆర్‌ఓ కార్యాలయంలో రికార్డుల్లో ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ ల్యాండ్ అసైన్డ్ ఫర్ ఎక్స్ మిల్ట్రీ అని ఎంట్రీ చేశారు. 2012 నుంచి ఆన్‌లైన్ విధానం వచ్చినప్పుడు వెబ్ ల్యాండ్‌లో ఈ ఫేక్ మిల్ట్రీ పట్టాల వివరాలు ఎందుకు ఎక్కించ లేదు. 2014 నుంచి 2018 వరకు ఆన్‌లైన్‌లో ఎక్కించారు. పరిటాల సునీత హయాంలో జరిగిన అతిపెద్ద భూ కుంభకోణం అనంతపురం రూరల్ మండల పరిధిలో ఫేక్ మిల్ట్రీ పట్టాలు, చాలా మంది టిడిపి నాయకుల వద్ద సీళ్లు ఉన్నాయి. అన్వర్ హుస్సేన్ లాంటి అధికారుల సంతకాలను చాలా మంది చేస్తారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక నాయకులకు కమీషన్లు ఇచ్చేసి ఫేక్ డాక్యుమెంట్లు తయారు చేశారు. 5 ఎకరాల డాక్యుమెంట్‌కు 25 లక్షల వరకు అమ్మకాలు చేశారు. స్కామ్‌ల ద్వారా భూములు పొందిన వారి వివరాలను సేకరించి వారిని పిలిపించిన అప్పటి మంత్రి పరిటాల సునీత కోట్లాది రూపాయలు దండుకున్నారు. కాబట్టే ఈ విషయంలో ఆమె నోరు విప్పవడం లేదు అని ఎమ్మెల్యే ఆరోపించారు.

# సిట్టింగ్ సీట్లకు ఎసరు.. నేతల్లో గుబులు?

చన చేస్తున్నారు. ఉన్నపలంగా కొత్తవారిని తీసుకుంటే రాబోయే రోజుల్లో ఏర్పడే పరిణామాలు క్షేత్రస్థాయి కార్యకర్తల పరిస్థితిని గుర్తించి వారి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే కొత్తవారిని పార్టీలోకి ఆహ్వానిస్తారని టిడిపి నేతలు చెబుతున్నారు. 10 స్థానాల్లో ఇన్‌చార్జిలు ఉన్నా ఆనం పార్టీలోకి వస్తే ఆయన కోరిన చోట టికెట్టు ఇవ్వాల్సి ఉంటుంది.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరుడు ఈ పాటికే టిడిపిలో చేరిపోయారు. ఇక కోటంరెడ్డి అధికారకంగా తీర్థం పుచ్చుకోవాల్సి ఉంది.ఈ లోగా ఆయా నియోజకవర్గ పరిస్థితులను గమనించి సమాచారం సేకరించాలని రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వానికి సూచించింది.ఇందులో భాగంగా అధినేత చంద్రబాబునాయుడు ఏప్రిల్ మొదటి వారంలో నెల్లూరు రానున్నారు. జోనల్ సమావేశాలు నిర్వహించి రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం పార్టీ బలగాన్ని సిద్ధం చేయనున్నారు. ఆ తదుపరే కొత్తవారికి చోటు కల్పించవచ్చునని పేర్కొన్నారు.పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో అధికార పార్టీకి ధీటైన అభ్యర్థులను నిలబెట్టడానికి ఆనం రామానారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల టిడిపిలో చేరిక కొంత బలాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. అయితే సామాజిక సమీకరణలో భాగంగా ఒక బిసి, ఒక కమ్మ, ఒక మహిళలుచోటు కల్పించడంతో రెడ్డి సామాజక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని అదిష్టానం యోచిస్తోంది. ఇది ఇలా ఉంటే అధికార వైఎస్సార్సీలో ఏర్పడిన ప్రతిష్టంబన ఇంకా కొనసాగుతూ ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అధికార పార్టీ గత ఎన్నికల్లో 10సీట్లు సాధించింది. వీరిలో ముగ్గురిపై బహిష్కరణ వేటు పడినది విధితమే. ఈ అనిశ్చితిని తొలగించేందుకు వైఎస్సార్సీ పెద్దలు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. వెంకటగిరిలో ఆనం స్థానంలో రామ్‌కుమార్‌రెడ్డిని నియమించడం జరిగింది.ఆయనే ఎన్నికల్లో పోటీ చేస్తారని వైఎస్సార్సీ వర్గాలు పేర్కొంటున్నాయి.ఇక నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి స్థానంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పారు. ఆయన పూర్తిస్థాయిలో నియోజక వర్గంలో ఇప్పటివరకు తిరగలేదు.రానున్న రోజుల్లో పూర్తిగా దృష్టి పెట్టి కోటంరెడ్డిపై కాలుదువ్వేందుకు రంగం సిద్ధం చేసినట్లు చెబుతున్నారు.ఉదయగిరిలో మాత్రం ఇంకా అనిశ్చితి ఏర్పడి ఉంది. అక్కడి ఎవ్వరినీ మేకపాటి స్థానంలో నియమించలేదు. ఇద్దరు,ముగ్గురు పేర్లను అదిష్టానం పరిశీలిస్తోంది. అలాగే మేకపాటి రాజమోహన్‌రెడ్డికుటుంబానికి చెందిన మరొకరిని రంగంలోకి దించాలని యోచించారు. ఈలోగా కావలి మాజీ శాసనసభ్యుడు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి కూడా పావులు కదుపుతున్నారు. వీనితో పాటు మరికొందరి పేర్లు పరిశీలనలోకి తీసుకున్నారు.వారం రోజుల్లో ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెపుతారని ప్రచారం సాగుతోంది.నెల్లూరు జిల్లాలో రాజకీయ పర్యవేక్షణ కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మంతనాలు జరుపుతున్నారు. అఘాదాన్ని పూడ్చి రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలనే లక్ష్యంతో దిద్దుబాటు చర్యలు చేపట్టారు .ఏకంగా సజ్జల రామకృష్ణారెడ్డి ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలతోపాటు కొత్తగా నెల్లూరులో విలీనమైన కందుకూరు ఎమ్మెల్యేలతో ఆయన సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. పార్లమెంట్ పరిధిలోని 7స్థానాల్లో 4చోట్ల కొత్తవారిని బరిలో దించాలనే ఆలోచన వైఎస్సార్సీ అధినేత ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటిదాకా ఒకరిద్దరు ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నవారిని గుర్తించి వారిని పిలిపించి మాట్లాడటంతో కొన్ని నియోజకవర్గాల్లో రాజకీయ సమస్య తొలగిపోయినట్లు వైఎస్సార్సీ నేతలు పేర్కొంటున్నారు.రెండు ప్రధాన పార్టీలలో రాబోయే ఎన్నికలు కొత్త ముఖాలు బరిలోదిగనున్నాయనేది జిల్లా నేతలు అడపాదడపా సంభాషించుకోవడం గమనార్హం.

## వారం - వర్జ్యం

31-3-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
దశమి రా.01-45; పుష్యమి రా.01-55
వర్జ్యం ఉ.08-11 ల 09-57
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**వృషభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. మానసిక శ్రమకు లోనవుతారు.

**సింహం:** ఉద్యోగులకు శుభ యోగం. ప్రశాంతంగా గడుస్తుంది.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**తుల:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**ధనుస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** ధన ప్రాప్తి. ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహన యోగం.

**కుంభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది.ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆకస్మిక సంఘటనలు జరిగే ఆస్కారం. వృథా ఖర్చులుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

## విశేష సంఖ్యలో హాజరైన భక్తజనం



సీతారాముల కళ్యాణోత్సవం దృశ్యం

**శ్రీకాళహస్తి,మార్చి 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పట్టాభిరామ మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం 'సీతారాముల కళ్యాణం' అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏర్పాట్లును ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వి.కె.సాగర్‌బాబులు మూడు రోజుల పాటు వ్యక్తిగతంగా పర్యవేక్షించారు.ఆలయానికి అనుబంధంగా నెహ్రూవీధిలో నూతనంగా నిర్మించిన పట్టాభిరామాలయ ఆలయ ఆవరణలో చక్కగా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. విశేషంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి తనయ బియ్యపు పవిత్రరెడ్డి హాజరై సంకల్పం చేసుకున్నారు. ట్రస్టుబోర్డు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు,భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

**ప్రత్యేక వేదిక ఏర్పాటు:**

ఈ ఏడాది సీతారాముల కళ్యాణోత్సవాల్ని కన్నుల విందుగా వీక్షించుటకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి సమీక్షించారు. అయితే పట్టణంలో ఇది ప్రధాన రహదారి కావటంతో పోలీసు అధికారులతో చర్చించారు. బుధవారం రాత్రి నుంచి ట్రాఫిక్‌ను తరలించారు. సిఐ అంజూయాదవ్ ఆదేశాలతో ట్రాఫిక్ ఇన్‌చార్జి రియాజ్‌బాషా చర్యలు తీసుకున్నారు. దాంతో ఆలయం ఎదుట ప్రత్యేక కళ్యాణవేదికను ఏర్పాటు చేసారు. భక్తులు కూర్చొటానికి ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసారు. వేలాది మంది కూర్చొటానికి వేదికను ఏర్పాట్లు చేపట్టారు. జనం మెచ్చేరీతిలో 'సీతారాముల కల్యాణాన్ని' వైభవంగా నిర్వహించారు. దూరంగా కూర్చొన్న జనం వీక్షించుటకు ప్రత్యేక టివిలు ఏర్పాటు చేసారు. నెహ్రూవీధి అంతా మామిడి తోరణాలు, అరటిచెట్లతో కళ్యాణ శోభను కల్పించారు.

**ఎండలైనా లెక్క చేయక**

ఎండలు మండుతుండగా హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చలువ పందిళ్లతో పాటు మంచినీటి సదుపాయం, గాలివీచేలా ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే దారిలో చక్కటి ఏర్పాట్లు చేశారు. కల్యాణ వేదికను చక్కగా అలంకరించారు. సంప్రదాయాల్ని ఉట్టిపడేటట్లు రూపకల్పనచేశారు. వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ప్రత్యేక వ్యాఖ్యాత సీతారాముల కళ్యాణానికి సంబంధించి భక్తులకు వివరిస్తుండగా భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. సంప్రదాయ పద్ధతిలో వివాహాల తంతును నేటి తరం కూడా చూశారు. మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ మద్యాహ్నం 12గంటల సమయంలో అభిజిత్ ముహూర్తంలో స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య నూతన వధూవరులుగా ఉన్న సీతారాములపై ముత్యాల తలంబ్రాలు పోస్తూ వేడుకగా నిర్వహించారు. రెండేళ్లు తరువాత భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కళ్యాణ వేదికపై ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుదంపతులు, ఇఓ వికె సాగర్‌బాబు దంపతులు ఆశీనులు కాగా సంప్రదాయబద్ధంగా జరిగిన వివాహానికి విశేషంగా భక్తులుహాజరయ్యారు. అనంతరం స్వామి అమ్మవార్ల తలంబ్రాలు, తీర్థ ప్రసాదాలు భక్తులకు వితరణ గావించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ అనుబంధ ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కల్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు పసుపుకుంకుమ, పసుపుదారాలను అందించడంతో పాటు తీర్థప్రసాదాలను అందించారు. శ్రీకాళహస్తి అభివీద్ధి చెందుతున్న ప్రాంతం అని ఇక్కడ ఆలయం పరిపాలనతో ముడిపడి ఉందన్నారు. పట్టణం అభివృద్ధి ఓ వైపు కాగా ఆలయం స్పందన ఎంతో ఉండాల్సి ఉందన్నారు. ప్రతిఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యాం, మున్నారాయల్,సుమతి, రమాప్రభ, లక్ష్మీ హాజరయ్యారు. ఏరాట్లను ఇఓ వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో ఏసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, లక్ష్మయ్య, ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసశర్మ పలువురు ఆలయాధికారులు పాల్గొన్నారు.



## హనుమంతవాహనంపై సీతారాములు

**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీరామనవమిపర్వదినాన చేతిలో ధనస్సు,బాణం ధరించి సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి అలంకారంలో ఉత్సవమూర్తులు భక్తులకు దర్శనమిచ్చారు.దశావతారాల్లో శ్రీరామ అవతారం ఒకటి. కలియుగవైకుంఠం ఏడుకొండల్లో కొలువైన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో సీతాలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లు ఉన్నారు. గురువారం శ్రీరామనవమి పురస్కరించుకుని సాయంత్రం నిత్య కైంకర్యాలు ముగించుకుని వాహనమండపంవద్ద హనుమంత వాహనంపై సీతారామచంద్రమూర్తి కొలువుదీరారు.ఇక్కడ ఆలయ అర్చకులు వేద మంత్రాలతో కర్పూరహారతులిచ్చారు. వాహన మండపం వద్దనుంచి గోవిందనామాలు, శ్రీరామ నామస్మరణలతో స్వామివారు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు.తనకు అత్యంత ప్రియుడైన హనుమంతుడు భగవత్‌భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతిస్థానం అద్వితీయం. హనుమంతుడు చిరంజీవి. ఆంజనేయుడు తనను సేవించే భక్తులకు ఆయురారోగ్యాలు, అష్టయిశ్వర్యాలు ప్రసాదిస్తున్నాడు. హనుమంతుని స్మరిస్తే బుద్ధి, బలము, యశస్సు, ధైర్యము, నిర్భయత్వం, ఆరోగ్యం, అజాఢ్యం, వక్తృత్వం లభిస్తాయి.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఓ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు

## నేటి అర్ధరాత్రి దాటాక కాలినడక భక్తులకు

# దివ్యదర్శనం టోకెన్లు

### రోజుకు 15వేలు జారీకి సిద్ధం



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు మూడుసంవత్సరాల తరువాత తిరిగి పునరుద్దరించిన కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ టోకెన్లు జారీని శనివారం ఉదయం నుంచి టిటిడి చేపడుతోంది. ఇందుకు అలిపిరి మెట్లమార్గంలో, శ్రీవారిమెట్లు మార్గంలో ప్రత్యేక కౌంటర్లు సిద్దం చేశారు. ఈ మార్గాల్లో నడచికొండకు చేరుకునే భక్తులకు ఎలాంటి దర్శన టిక్కెట్లు, ఎస్ఎస్‌డి టోకెన్లు లేకుంటేనే దివ్యదర్శనమ్ టోకెన్లు జారీచేస్తారు. ప్రయోగాత్మకంగా శనివారం నుంచి అమలవుతున్న ఈ టోకెన్లు రోజువారీగా 15వేలమంది భక్తులు అందుకునే వెసలుబాటు టిటిడి కల్పించింది. వెంకన్న భక్తులు తమ మొక్కుతీర్చుకునేందుకు తిరుపతి నుంచి అలిపిరి మెట్లమార్గంలోగానీ, చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో కాలినడకన ఏడుకొండలకు చేరుకోవడం జరుగుతుంది. కాలినడకన కొండకు వస్తే త్వరగా, సాఫీగా సంతృప్తికర వెంకన్న దర్శనమ్ కల్పించేందుకు "దివ్యదర్శనం"టోకెన్లు జారీని ఏప్రిల్ 1వతేదీ శనివారం వేకువజాము నుంచి మంజూరుచేయనున్నారు. అలిపిరి మెట్ల మార్గంలో రోజుకు 10వేల దివ్యదర్శనమ్ టోకెన్లు, శ్రీవారిమెట్లమార్గంలో రోజుకు 5వేల టోకెన్లు ఇస్తారు. ఆధార్‌కార్డు ఆధారంగా జారీచేసే టిక్కెట్లు, టోకెన్లును సామాన్యభక్తులు అందుకుని ఇష్టదైవమ్ దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ టోకెన్లుపై భక్తులకు స్వామివారి దర్శనానంతరమ్ ఒక ఉచిత లడ్డూ అందుకునే వెసలుబాటు కలుగుతుంది.

## తండ్రి, ఇద్దరు కుమారులు

# ఆత్మహత్య

### కుటుంబ కలహాలే కారణమంటున్న స్థానికులు, పోలీసులు

**బుక్కరాయసముద్రం మార్చి 30 ప్రభాతవార్త:** చిన్నవయసు అభంశుభం తెలియని చిన్నారు తోటి పిల్లలతో అల్లారు ముద్దుగా ఆడుకొనే వయసు అమ్మ పిలిచినా వెల్తుతారు,తండ్రి పిలిచినా ఎక్కడికి అని ఎదురు ప్రశ్న వేయరు తండ్రితో బయటకు పోతే సినిమాకో,సికార్లకో,ఫంక్షన్లకో,బందువుల ఇండ్లకోని పిల్లలు ముచ్చట పడుతారు.అవి ఏమి జరగలేదు, పిల్లల ఆలానా పాలనా చూసుకోవాల్సిన తల్లిదండ్రులు భార్యభర్తల మద్య కుటుంబ కళహాలు ఏర్పటి పిల్లలను బలిగొన్నారు. వివరాల్లోకెత్తే తండ్రి ఇద్దరు కుమారులు బుక్కరాయసముద్రం చెరువులో దూకి ఆత్మహత్యచేసుకున్న సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి అనంతపురం నగరంలోని రంగస్వామినగర్‌కు చెందిన మహమ్మద్‌రఫీ (35),కుమారులు ఇమ్రాన్ (9), సోహైల్ (6) భార్య బానుతో గొడవపడి 28వతేది ఇంటినుండి బయలకు వెళ్లిపోయారు. అదేరోజు అనంతపురంలోని త్రిటౌవున్ పోలీస్టేషన్‌ల్లో మిసింగ్‌కేసు కింద నమోదుచేసుకొని దర్యాప్తు చేపట్టారు.గురువారం బుక్కరాయసముద్రం చెరువులో 3 మృతదేహాలు పడిఉన్నాయని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీసి పరిశీలించగ త్రిటౌవున్ సిఐ కత్తి శ్రీనివాసలకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మిసింగ్ అయిన వివరాల ప్రకారం పోలీసులకు గుర్తించి బందువులకు సమాచారం అందించి మృతదేహాలను పోస్టుమార్ధర్ నిమిత్తం అనంతపురం జనరల్‌ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

## ఏజెన్సీ బంద్‌కు జెఎసి పిలుపు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** బోయ, వాల్మీకి సామాజికవర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 31వ తేది రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ బంద్‌కు జాయింట్ యాక్షన్ కమిటి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా బుట్టాయగూడెంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన బోయ, వాల్మీకి సామాజికవర్గాలను ఎస్టీ జాబితాలో కలపాలని అసెంబ్లీలో తీర్మానించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. శుక్రవారం జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్టీ ప్రజాప్రజానిధులు, ప్రజలకు పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు దుర్మరణం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** మోటారు సైకిల్‌పై వెళ్తున్న ముగ్గురిని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం - వేగవరం రహదారిలో గురువారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తూర్పుగోదావరి జిల్లా గోపవరం గ్రామానికి చెందిన నక్కా రవి (30), అతని మేనల్లుడు వేల్పూరి బెంజిమెన్ (12) మృతి చెందగా, రవి భార్య ఉషారాణి తీవ్రగాయాలతో ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గోపవరం నుంచి ఖమ్మం జిల్లా సత్తుపల్లికి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. సంఘటనాస్థలాన్ని జంగారెడ్డిగూడెం సీఐ బాలసురేష్, ఎస్సై సాగర్‌బాబు సందర్శించి, దర్యాప్తు చేస్తున్నారు.

# వెంకన్న కొలువులో శ్రీరామనవమి ఆస్థానం

## ఉదయం ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామే త్రేతాయుగంలో శ్రీరామచంద్రమూర్తి అవతారమని పురాణాల్లో పేర్కొనబడినట్లు శ్రీరామనవమి ఆస్థానం గురువారం రాత్రి శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆనందనిలయంలోని బంగారువాకిలిలో రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు శ్రీరామనవమి ఆస్థానం జరిపించారు. సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లను కొలువుదీర్చి ఇక్కడ ఆగమోక్తంగా కైంకర్యాలు, నివేదనలుజరిగాయి. ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకుని గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో సీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు,చందనంతో వేదమంత్రోచ్చరణలతో స్నపన తిరుమంజనం జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం సహస్రదీపాలంకరణసేవ రద్దయ్యింది.

**నేడు శ్రీరామ పట్టాభిషేకం:**

శ్రీరామనవమి ఆస్థానం మరుసటిరోజు పట్టాభిషేకం చేయడం పరిపాటి. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత బంగారువాకిలిలో ఉత్సవమూర్తులను కొలువుదీర్చి రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

# శ్రీరామనవమి వేడుకల్లో అపశ్రుతి

## తారాజువ్వ పడి పందిరి పూర్తిగా దగ్ధం



**తణుకు (దువ్వ), మార్చి 30, ప్రభాతవార్త :** పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వలో శ్రీరామనవమి వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. దువ్వ వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకల సమయంలో తారాజువ్వ ఆలయ పందిరిపై పడింది. దీనితో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పందిరి పూర్తిగా దగ్ధం అయ్యింది. కల్యాణవేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. మంటల ఉధృతిని గ్రహించిన భక్తులు బయటకు పరుగులు తీయడంతో ప్రాణనష్టం సంభవించ లేదు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా దువ్వలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎండవేడిమి తగల కుండా చలవ పందిళ్ల నిర్మించారు. వేడుకలు జరుగుతుండగా ఉత్సవాల నిర్వాహకులు బాణాసంచను కాల్చారు. దీనితో ఒక తారాజువ్వ వచ్చి పందిరిపై పడింది. ఎండతీవ్రత అధికంగా ఉండటంతో వెంటనే పందిరి మంటల బారిన పడింది. ఒక్కసారిగా ఎగిసిపడిన మంటలతో పందిరి పూర్తిగా దగ్ధం అయ్యింది. ప్రమాదం జరిగిన వెంటనే ఆలయంలోని భక్తులు భయంతో బయటకు పరుగులు తీసారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో నిర్వాహకులు ఊపిరి పీల్చు కున్నారు. ప్రతిసంవత్సరం బాణాసంచం కాల్చడం ఇక్కడ అనవాయితీగా వస్తోందని, గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని స్థానికులు, భక్తులు చెబుతున్నారు.

# భక్తి శ్రద్ధలతో ఉపవాసదీక్షలు: ప్రారంభమైన రంజాన్



**శ్రీకాళహస్తి,మార్చి 30 ప్రభాతవార్త:** ముస్లింలు పవిత్రంగా ఆచరించే రంజాన్ మాసం ప్రారంభమైంది. పగలంతా ఉపవాసదీక్షలు పాటించి సాయంత్రం మసీదుల్లో ఉపవాసదీక్షలు విరమించారు. రంజాన్ మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు భక్తి శ్రద్దలతో తరావీహ్‌నమాజులు ఆచరించటం,అలాగే 30రోజులు ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. రెండు సంవత్సరాల పాటు కోవిడ్ నిబంధనలతో మొక్కుబడిగా నిర్వహించిన తరువాత మసీదులు ఈ ఏడాది కళకళ లాడుతున్నాయి. రెండు సంవత్సరాలు 'కరోనా కట్టడితో' మసీదుల్లో ప్రార్ధనలకు పరిమితంగా అనుతించే వారు.దాంతో రంజాన్ మాసంలో కళకళ లాడాల్సిన మసీదులు వెలవెల బోయేవి. శ్రీకాళహస్తిలోని 15 మసీదుల్లో ప్రతి రోజూ రాత్రి తరావీహ్‌నమాజులను ఆచరిస్తున్నారు. భక్తి శ్రద్దలతో ఉపవాస దీక్షలు పాటించి సాయంత్రం మసీదుల్లో ప్రార్ధనలతో విరమిస్తున్నారు. 30రోజుల పాటు ఉపవాస దీక్షలు,తరావీహ్ నమాజులు ఆచరిస్తారు. దివ్యఖురాఆన్‌లోని సూరా 2-183లో ఇలా పేర్కొనబడింది.విశ్వాసం కల్గిన మానవులారా! పూర్వ ప్రవక్తల అనుయాయులకు ఏ విధంగా ఉపవాస దీక్షలు విధిగా విధించబడ్డాయో అలాగే ప్రస్తుతం ఉపవాసాలు విధిగా పాటించాలని నిర్ణయించినట్లు దీని వల్ల భయభక్తులు కల్గుతాయి. ఇంతటి చారిత్రక ప్రాధాన్యత సామాజిక భావం కల్గినటువంటి ఉపవాసాల ముఖ్యోద్దేశ్యాల్ని, లక్ష్యాల్ని అల్లాహ్ స్పష్టంగా విశదీకరించారు.నైతిక మానవీయ విలువల్ని బాధ్యతా భావాన్ని పెంపొందించుటకే వీటిని ఫరజ్‌గా ఆదేశించారు. ఉపవాస దీక్షల్ని పాటించే వారు కొన్ని నియమ నిబంధల్ని ఆచరించాల్సి ఉంటుంది. దినమంతా ఉపవాస దీక్ష ఆచరించే వారు అబద్దమాడరాదు.ఇతరుల్ని దూషించరాదు. ఇతరుల గురించి చెడుగా మాట్లాడరాదు. పరదూషణ చేయరాదు.దేవుని ధ్యానంలో సత్య సంధతతో నడుచుకోవాలి. మానవుడు కామ,క్రోధ,మద,మాశ్చార్యాల్ని అణచుకొని దీక్షను పాటించటం వల్ల ఆరోగ్యపరంగా కూడా ఎంతో మేలు చేకూరుతుందని దివ్యగ్రంధాల్లో పేర్కొన్నారు.

**సహపంక్తి దీక్షల విరమణలు:**

శ్రీకాళహస్తిలోని పలు మసీదుల్లో ఆదివారం నుంచి 'ఆష్' వితరణ గావిస్తున్నారు. సాధారణంగా ఉదయంనుంచి ఉపవాసదీక్షలు పాటించిన యువకులు, మధ్య వయస్సులు, వృద్దులు మసీదుల్లో ఉపవాసదీక్షలను పాటిస్తున్నారు. మహిళలు ఇళ్ల వద్దనే ఉపవాదీక్షలు పాటించారు.రెండేళ్ల తరువాత మసీదుల్లో భారీ సంఖ్యలో ఉపవాసదీక్షల విరమణ కార్యక్రమాలతో కళకళ లాడాయి. పట్టణంలోని జామియా మస్‌జిద్, నూర్‌మస్‌జిద్, మక్కామసీద్, ఖుబా మస్‌జిద్, అక్సా మస్‌జిద్ దర్గా మస్‌జిద్, ప్రాజెక్టు వీది, అలాగే బహాదూరుపేటలోని మస్‌జిద్, రాజీవ్ నగర్‌లోని మసీదుల్లో ఉపవాసదీక్షల విరమణకు భక్తులు భారీ ఎత్తున హాజరౌతున్నారు.

## ఉదయగిరి నా అడ్డా.. కుర్చీ వేసుకుని కూర్చున్న ఎమ్మెల్యే మేకపాటి



**ఉదయగిరి(నెల్లూరు) మార్చి30 ప్రభాతవార్త:** రండి చూసుకుందాం..... నన్ను రానివ్వరా.... ఉదయగిరికి మేకపాటి రానివ్వమని ప్రగల్బాలు పలికిన వారు ఏరి..నేను బస్టాండ్‌లోనే వున్నాను. ఉదయగిరి నా అడ్డా ! అంటూ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బస్టాండ్‌సెంటర్‌లో కుర్చీవేసుకొని కూర్చోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఎమ్మెల్యే కూర్చున్న విధానం సినిమా పక్కిలాగా ఉంది. కొంతమంది చోటా నాయకులు నా దిష్టిబొమ్మ దహనం చేశారు. నాబొమ్మతో శవయాత్రలు నిర్వహించారు. ప్రస్తుతం నేను బస్టాండ్ సెంటర్‌లోనే ఉన్నా ఆ నాయకులు దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ప్రజలంతా ఇది సినిమా లాగా చూశారు. ఉదయగిరి నియోజవకర్గంలోని రాజకీయాలు అతి వేగంగా మారుతున్న తరుణంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తనపై వస్తున్న ఆరోపణ లకు సమాధానంగా ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉదయగిరి నియోజకవర్గంలో నాలుగుసార్లు గెలిపించిన ఎమ్మెల్యే తాను ఒక్కడేనని ప్రభుత్వం చేస్తున్న కొన్ని విధానాలు నచ్చకపోవడంతో వారికి వివరించే ప్రయత్నం చేశానన్నారు. అందుకు తనను వేరో పార్టీ వారితో కలిపి అసత్య ప్రచారాలుచేస్తు తన ను ఉదయగిరి నుండి దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్త పరిచారు.

## టికెట్ లేని ప్రయాణికుల నుంచి రూ.1.16 కోట్లు వసూళ్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 30 ప్రభాతవార్త:** సింహం మనిషి వాసనను ఎలా పసిగడుతుందో.. రైళ్లలో టికెట్ లేకుండా ప్రయాణించే వారిని సైతం అలానే పసిగట్టి, గుర్తించి వారి నుంచి 1.16 కోట్ల రూపాయలను వసూలు చేసి డివిజన్ చరిత్రలో సరికొత్త రికార్డులను నెలకొల్పడంతోపాటు టికెట్‌లేని ప్రయాణికుల పాలిట సింహస్వప్నంగా నిలిచారు సిటిఐ జి.ఉదయ్ రాంసింగ్.


इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD

SAM బ్రాంచి ఢిల్లీ
మొదటి అంతస్తు, 17, పార్లమెంట్ స్ట్రీట్, న్యూ ఢిల్లీ

**ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులపై బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **M/s Bee Pee పవర్ లిమిటెడ్,** ఖాతా నెం.**50041668434** కు చెందిన దిగువ తెలుపబడిన ట్రస్టీలు మరియు ట్రస్టు హామీదారులు (రుణగ్రహీత)లు ఇండియన్ బ్యాంకు, SAM లార్జ్ బ్రాంచి, న్యూఢిల్లీ నుండి వారు తీసుకొన్న రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం వహించి విఫలం చెందినారు. కావున, మేము దిగువ వ్యక్తులను బ్యాంకు / ఆర్‌బిఐ నియమ నిబంధనల ప్రకారంగా పాటించాల్సిన ప్రక్రియ మేరకు **"ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు"**గా ప్రకటించుచున్నాము.

**"ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు"గా ప్రకటింపబడిన వ్యక్తుల వివరములు:**

**M/s Bee Pee పవర్ లిమిటెడ్**
B-402, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, రోడ్ నెం.6, బంజరాహిల్స్, హైదరాబాద్-34 మరియు ఫ్లాట్ నెం.115 & 116, 5వ అంతస్తు, మందిని కాంప్లెక్స్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-38

1. **Mr. మద్దిపోటి వెంకట సత్య రాము (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్)** 4-62, బొమ్మూరు, రాజమండ్రి, తూ.గో.జిల్లా., ఆంధ్రప్రదేశ్-533124
2. **Mr. గుబ్బాల సురేంద్ర నాథ్ (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్),** ఇ.నం.4-58-3, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-17, విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్
3. **Mr. భళ్లముడి రవికిషన్ (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్),** ఇ.నం.56-10, విద్యా నగర్, రాజమండ్రి, తూ.గో.జిల్లా., ఆంధ్రప్రదేశ్-533124
4. **Mr. ఉండవల్లి శేషువర్ధన్ (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్),** ఇ.నం.4-62, బొమ్మూరు, రాజమండ్రి, తూ.గో.జిల్లా., ఆంధ్రప్రదేశ్-533124
5. **Mrs. సరస్వతి గాలి (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్),** B-402, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, రోడ్ నెం.6, బంజారాహిల్స్, హైదరాబాద్-500034
6. **Mr. భానుప్రకాష్ గాలి (సస్పెండ్ చేయబడిన డైరెక్టర్),** B-402, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, రోడ్ నెం.6, బంజారాహిల్స్, హైదరాబాద్-500034
7. **M. సత్యనారాయణ చౌదరి (ప్రధాన లబ్ధిదారుడైన యజమాని),** ఇ.నం.4-62, పంచాయతీ వీధి, బొమ్మూరు, రాజమండ్రి రూరల్, తూ.గో.జిల్లా., ఆంధ్రప్రదేశ్-533124

**రుణ మొత్తం: రూ.5,30,66,371.00**
**30.03.2023 నాటికి మొత్తం మరియు తదుపరి కాలానికి వడ్డీ**

కావున, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా **M/s Bee Pee పవర్ లిమిటెడ్**కు చెందిన పైన తెలుపబడిన రుణగ్రహీతల నుండి మొత్తంలో డబ్బు వసూలు కావాల్సిన దృష్ట్యా పైన పేర్కొనబడిన ట్రస్టీలు మరియు హామీదారులతో ఎవరునూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని హెచ్చరింపబడుచున్నారు.

ప్రదేశము: న్యూ ఢిల్లీ
తేది: 30.03.2023
బ్రాంచి మేనేజరు
ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల స్క్రీనింగ్ కమిటీ తరఫున

వార్త

పుస్తకాల కన్నా ప్రకృతి ఎక్కువ విషయాలు నేర్పుతుంది.

-జార్జి బెర్నార్డ్ షా

# పక్కదారి పడుతున్న పేదల బియ్యం!


దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలోకొంత సహకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతోప్రవేశపెట్టిన ప్రజాపంపిణీవ్యవస్థ రాజకీయ సుడిగుండంలో చిక్కుకొని దశాబ్దాల తరబడి కొట్టుమిట్టాడుతున్నది.మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం,దళారుల ఆధిపత్యంతో పేదలకంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోననిపిస్తున్నది. అర్థాకలితో అల్లాడుతున్న అన్నార్తులకు వేలాదికోట్ల రూపాయలు సబ్సిడీతో అందిస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయి.వ్యవస్థ రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓట్లను ఆకర్షించేందుకు ఉపయోగించుకోవడం రోజురోజుకు పెరుగుతున్నది.అసలు వాస్తవంగా ఎంతమంది పేదలున్నారో అంతుబట్టకుండాపోయింది. ఆపార్టీ, ఈపార్టీ అని తేడాలేదు. అధికారంలో ఉన్నప్పుడు విచక్షణారహితంగా కేవలం రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డుల పంపిణీ చేసి మొత్తం పౌరసరఫరాల వ్యవస్థనే అస్తవ్యస్తం చేశారు.ఒకపక్క పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వారిని దారిద్ర్యరేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషి చేస్తున్నట్లు అంకెలతోసహా వివరిస్తున్నా పెరుగుతున్న తెల్లకార్డులు, పుట్టుకొస్తున్న కుటుంబాల సంఖ్యచూస్తే ఈ నిధులు ఏమైపోతున్నాయోననే ఆందోళన కలగకతప్పదు. ప్రభుత్వ విధానాల్లోనే కాదు అమలులోకూడా లోపాలు ఉండడంతో ఈ పరిస్థితి దాపురిస్తుందనే ఆరోపణలు కొట్టివేయలేం. తెలుగు రాష్ట్రాల్లో పండుతున్న సన్నబియ్యాన్ని నిరుపేదలకు సబ్సిడీ మీద అందించగలిగితే చాలావరకు ఈ పథకం సార్థకమవుతుందని చెప్పొచ్చు. కనీసం సన్నబియ్యం ఇవ్వలేకపోయినా ఈ ప్రాంతాల్లో పండే దొడ్డు బియ్యాన్ని అయినా సరఫరా చేయగలిగితే కొంతలో కొంతవరకు ఉపయోగపడే అవకాశాలున్నాయి. కానీ ఎక్కడో పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పండుతున్న బియ్యాన్ని యేళ్ల కొద్ది నిల్వ చేసి ఇక్కడికి సరఫరా చేయడంతో ఆ బియ్యాన్ని తినేందుకు పేదలు అంతగా ఇష్టపడడం లేదు. ఫలితంగా కిలో ఐదు రూపాయలకు, పదిరూపాయలకు అమ్ముకుంటున్నారు. ఇలా ఎన్నోసార్లు పట్టుబడింది కూడా. తాజాగా బుధవారం తెలంగాణలోని పెద్దపల్లిజిల్లాలో గోదాము నుంచి బయలుదేరి రేషన్ షాపులకు అందించాల్సిన సబ్సిడీ బియ్యం లోడుతో ఉన్న ఐదు లారీలలో మూడు లారీలు మాత్రమే గమ్యస్థానానికి చేరాయి. మరో రెండు లారీలను దారిమళ్లించి నల్లబజారు లోకి చేర్చినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కనుగొన్నారు. ఇప్పుడే కాదు ప్రతినెలా వేలాది క్వింటాళ్ల సబ్సిడీ బియ్యం పక్కదారి పడుతున్నాయి. అయితే వీటిని రీసైకిలింగ్ చేసి మళ్లీ ప్రభుత్వానికి చేరుస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉన్న పౌరసరఫరాలశాఖ రాజకీయ సుడిగుండంలోపడి కొట్టుమిట్టాడుతున్నది. మన పెద్దలు ఎంతోముందుచూపుతో ఏర్పాటు చేసిన ఈ పౌరసరఫరాల విభాగం 1946 నుంచి 1952 వరకు అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌గా పనిచేస్తుండేది. 1952లో పౌరసరఫరాలశాఖ ఏర్పాటు అయినా 1958జులై ఒకటిన ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖగా ఆవిర్భవించింది. ఈ శాఖ రెవెన్యూబోర్డు విభాగంలోఉండేది. 1977లో రెవెన్యూ బోర్డు రద్దుకావడంతో పౌరసరఫరాలశాఖకు ప్రత్యేక గుర్తింపు లభించింది.ప్రారంభదశలో ఈ శాఖ కేవలం రెగ్యులేటరీ శాఖగా ఉన్నాక్రమేపీ విస్తరించి కనీసమద్దతు ధరకింద ఆహారధాన్యాల సేకరణ,సబ్సిడీ బియ్యంపథకాల పంపిణీ, ధరల పర్యవేక్షణ,వినియోగదారుల వ్యవహారాలు, తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ఈశాఖ ప్రాముఖ్యతపెరిగింది. 1983లో రెండురూపాయలకు కిలోబియ్యం పథకంప్రవేశపెట్టిన తర్వాత ఈశాఖకు ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకున్నది. కానీ కార్డుపంపిణీ, డీలర్ల నియామకం, పంపిణీలో రాజకీయజోక్యం పెరిగిపోవడంతో అవకతవకలకు, దుర్వినియోగానికి అంతులేకుండాపోతున్నది.ఇన్నేళ్లు జరిగినా కార్డుల వ్యవహారం ఇప్పటికీ గందరగోళంగానే ఉన్నది.లక్షలాది బోగస్ కార్డులున్నాయని,అప్పుడప్పుడు ఈబోగస్ కార్డులఏరివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా రాజకీయ కారణాలతో ముందుకు అడుగువేయలేకపోతున్నారు. కళ్లముందు జరుగుతున్న దోపిడీకి నిస్సహాయ సాక్షులుగా నేతలుంటున్నారు.అంతేకాదు కొందరు రాజకీయ నాయకులు,వారి అనుచరులు ఇందులో భాగస్వాములు కావడం కూడా మరొక కారణం కూడా చెప్పొచ్చు. ఇప్పటికైనా నేతలు మనస్సుపెట్టి ఆలోచించాలి. రాజకీయ అవసరాలకోసం ఎంతో పవిత్ర ఆశయంతో పేదలకు ఇంత అన్నం పెట్టే పథకాన్ని, ఈవ్యవస్థను అస్తవ్యస్తం చేయడం సమంజసంకాదు. ఇష్టాను సారంగా కార్డులు పంపిణీ చేయడంవల్ల ప్రజాభిమానం ఓట్లరూపంలో మారుతుందనుకోవడం కూడా పొరపాటే. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంతోపాటు అనేకజనాకర్షణ పథకాలుఅమలు చేస్తున్న తరుణంలోనే ఆనాటి ముఖ్య మంత్రి తెలుగుదేశం అధ్యక్షుడు ఎన్టీరామారావు పరాజయం పాలయ్యారు. నిజమైన అర్హులను నిర్ణయించిపేదలకు తెల్లకార్డులు ఇవ్వాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. కానీ నిరుపేదల పేర్లతో పెద్దలు,అనర్హులు,దళారులు భోంచేయడాన్ని ఏ పరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. ఒకపక్క కోట్లాది రూపాయలు అప్పుతెచ్చుకొని దానికి వేలాది కోట్ల రూపాయల వడ్డీచెల్లించుకుంటూ మరొకపక్క ఇంతపెద్దఎత్తున దుర్వినియోగానికి అనుమతించడం ఎంతవరకు సమంజసమో పాలకులు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

"పేదరికం, అసమానతల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువకాలం మనజాలదు."




నెహ్రూ

"ప్రభుత్వ విధానంలో ఒక ప్రయోగం ప్రజాస్వామ్యం.అది ఓట్లను లెక్కించగలదే కానీ దాని బరువును చూడలేకపోవడం దాని దౌర్బల్యం."



విలియం రాల్ఫ్ ఇంగే

## ప్రజావాక్కు



### న్యాయానికి బలమిచ్చిన ప్రజా ఉద్యమం

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దిగివచ్చి తన ప్రభుత్వం తలపెట్టిన న్యాయసంస్కరణల్ని తాత్కాలికంగానిలుపుదల చేయడం అక్కడిప్రజాఉద్యమ విజయం.న్యాయ సంస్కరణల పేరుతో ఆయన న్యాయ పాలికను గుప్పెట్లో పెట్టుకునే ప్రయత్నం చేశారు.న్యాయమూర్తుల నియామకం, కార్యనిర్వాహక వ్యవస్థ పైచేయిగా ఉండేలా మార్పులు, ప్రధాని అవినీతి కేసుల్లో విచారించే అవకాశం లేకుండా చేయడం లాంటి నిర్ణయాలతో కాసాన్ని అమలు చేయాలని భావించాయి. వీటిపై సొంత కేబినెట్‌లోనే విమర్శలు రాగా, ఒక మంత్రిని ఉద్వాసన పలికారు. అయితే వేలాదిమంది పౌరులు ఉద్యమాన్ని వీధుల్లోకి తీసుకు వచ్చి, ఉద్యమం చేశారు. కార్మిక సంఘాలు, పౌరులు ఈ ప్రతిపాదనల్నిప్రభుత్వం విరమించుకోవాలని ఉద్యమ తీవ్రత పెంచనున్నట్లుప్రకటించారు. ప్రధాని వెనుకడుగువేసి తాత్కాలికంగా సంస్కరణల ప్రయత్నాలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### దగాపడిన దళితులు!

రాష్ట్రంలో గతనాలుగు సంవత్సరాలుగా దళితులపై హత్యలు,అఘాయిత్యాలు,దౌర్జన్యాలుపెరిగిపోతున్నాయి. సంవత్సరాల తరబడి కాపాడుకుంటున్న కొద్దిపాటి భూములను సైతంవారికి హక్కులు లేవని లాగేసుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలు భర్తీ చేయకపోవడం వలన ఎక్కువగా నష్టపోయింది దళితులే. వాస్తవానికి గత ప్రభుత్వంలోవారికి ఎటువంటి అన్యాయం జరగకపోయినా అత్యాశకుపోయి, ప్రలోభాలకు లొంగిపోవటం బాధాకరంగా మద్దతు పలికారు. చివరికి వారి మీదే ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారంటే ఇంకా వారికి రక్షణ ఎక్కడిది. ఒక దళిత ఎమ్మెల్యే ప్రాణహాని ఉంది, రాష్ట్రానికి రావడానికి భయపడుతున్నానంటుంటే రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

-జి.ఆర్.కృష్ణ, కృష్ణాజిల్లా

### గురుకుల నోటిఫికేషన్లపై నిర్లక్ష్యం!

ఎన్నికైతే ఉద్యోగాలను భర్తీచేస్తామని గత సంవత్సరం మార్చి 9న అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడించి వాటిలో గురుకుల ఉపాధ్యాయుల 12వేల టీఆర్టీద్వారా 12వేల భర్తీ చేస్తామని వెల్లడించారు.కానీవీటన్నిటి బదులు,ప్రమోషన్ల పేరిట కాలయాపన చేస్తూ టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి వల్ల నాలుగు లక్షలమంది ఉద్యోగుల తీవ్ర నిరాశలో ఉన్నారు.ఇప్పటికైనా టీఆర్టీ ప్రకటనలు విడుదల చేయాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### ఏది తప్పు? ఏది ఒప్పు?

రాష్ట్ర శాసనమండలికి జరిగినఎన్నికల్లో ఘోరపరాజయం తర్వాత వైకాపానేతలు ఎవరికి తోచిన ప్రకటనలు వాళ్లు చేస్తున్నారు. తాజాగా శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తాము తప్పులుచేశామని,ప్రజాభిప్రాయంకల్పోయామని, తప్పులు సరిదిద్దుకుంటామని సెలవిచ్చారు. సరిదిద్దుకోవడానికి ఏది తప్పు, ఏదితప్పు కాదో వీరభద్రస్వామి ఎలా నిర్ధారించగలరు? ఉదాహరణకు శాసనమండలి రద్దు, ఆ తర్వాత రద్దు ఉపసంహరణజరిగిందా? రాజధాని అమరావతిని ఎన్నికల సందర్భంలో చెప్పారు. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులన్నారు. శాసనసభలో తీర్మానించేశారు.మరల ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు. ఆపైన ఆదేశంగా కోర్టుల మెట్లు తిరుగుతున్నారు. న్యాయసభల నుంచి గ్రామాల్లో నిరక్షరాస్యుల వరకు రాష్ట్రపాలనను గమనిస్తున్న వ్యక్తులు చెబుతున్నారు. దురహంకార పాలకులు తప్పులుదిద్దుకోరని,మరిన్ని తప్పులు చేస్తున్నారు. ఇక రోజులు లెక్కపెట్టుకోవడం తప్ప వేరే మార్గం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మినీ ట్యాంక్‌బండ్‌లు

తెలంగాణ రాష్ట్రంలో కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిన చెరువులు నేడు మిషన్ కాకతీయ పథకం ద్వారా అభివృద్ధి పరచడం జరిగింది. చెరువు కట్టలను వెడల్పు చేసి రవాణాపరంగా అభివృద్ధిపరచడం జరిగింది.పెద్దపెద్ద చెరువులను మినీ ట్యాంక్ బండ్ల తరహాలో అభివృద్ధిపరచవలసిన అవసరం ఉంది. చెరువు నీటివ్యాపార వ్యవసాయరంగంలో పంటపొలాలకు సాగునీరు అందించడం జరుగుతుంది. వేసవి పెంపకం చేపట్టడం జరుగుతుంది.ఇంకాకొన్నిఅభివృద్ధికార్యక్రమాలుమార్గంగా ఉంటాయి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### బిజెపి ఎత్తుగడలు

రాష్ట్రశాసనసభకు ఎన్నికలు జరిగేలోపే ముందుకువెళ్తే ఇదని ప్రయోగించి నోటీసులు పంపారు. ఢిల్లీ పిలిపించి విచారణ కూడా జరిపారు. ఈపరిణామంతో కవిత, కెసిఆర్, కెటిఆర్‌తో పాటు బిఆర్‌ఎస్ నాయకులందరూ ఉక్కిరిబిక్కిరి అవుతారని, వారిపై ప్రజలకు దురాభిప్రాయం ఏర్పడుతుందని ప్రచారం జరుగుతుంది.బిఆర్, కెటిఆర్‌లపై మానసికంగా బలహీనపడి ప్రచారంలో వెనుకబడిపోతారని తద్వారా ఎన్నికలలో లబ్ధిపొందవచ్చునని దుష్టపన్నాగానికి వ్యూహం రచన చేసింది. బిజెపి. బిజెపి ఎత్తుగడలను తిప్పికొట్టాలి. సంక్షోభాలను ధైర్యంగా అడుగులు వేయాలి.

-ఎం.శ్రీనివాస్,హైదరాబాద్


# బిసి రిజర్వేషన్ల అమలులో లొసుగులు!

ఒక నాయకుడికి పదవి వస్తే ఆ నాయకుడి కులం మొత్తం ఉన్నతస్థాయికి వచ్చినట్లు లెక్కలు వేయడం పరిపాటి అయింది. ప్రగతి అనేది ప్రతిఇంట్లో జరగాలి. బిసిహక్కుల కోసం పోరాడుతున్నాం అని చెప్పుకునేవారు పదవులకోసం ఉద్యమాలను నీరుగార్చవద్దు.హక్కులను పరిరక్షించుకుంటూ మరిన్నిహక్కుల సాధనకై శ్రమించాలి. ప్రభుత్వాలు ఇస్తున్న ప్రయోజనాలు వినియోగించుకుని యువత ఉన్నత విద్యను అభ్యసించాలి. రాబోవుతరాలు మరింత ఉన్నతంగా ఉండేలా ప్రణాళికలు రచించుకోవాలి. అధికారపార్టీలు రాజకీయ ప్రయోజ నాలు పక్కనపెట్టి బిసిల దీర్ఘకాలిక డిమాండ్లను నెరవేర్చాలి.

జి.వి.సాయికుమార్ గుంత

ఇటీవల పార్లమెంట్‌లో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సంబంధితశాఖ ఇచ్చిన సమాధానం చూశాక ఐఎఎస్, ఐపిఎస్ లాంటి ఆల్ ఇండియా సర్వీసెస్‌లో ఓబిసి, ఎస్సీ, ఎస్టీ వారి ప్రాతినిధ్యం ఎంత కింది స్థాయిలో ఉందో ఆ గణాంకాలు అద్దంపట్టాయి. గత ఐదేళ్లలో జరిగిన ఆల్ ఇండియా సర్వీసెస్ నియామకాల్లో ఓబిసి వారు కేవలం 15.92 శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మనదేశంలో ఓబిసిల సంఖ్య దాదాపు సగం ఉన్నప్పటికీ రాజకీయాల్లో, ప్రభుత్వ కొలువుల్లో వారి ప్రాతినిధ్యం నామమాత్రమే. జనాభాపరంగా ప్రజాస్వామ్య దేశంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న బిసిలు పదవుల అలంకరణలో మాత్రం నామమాత్రంగానే మిగిలిపోయారు. పదవులు దక్కాలి అంటే అగ్రవర్ణకులస్తుల వెనుక నిలబడి, వారి భజనచేస్తూ వారి ప్రాపకం పొందితేగాని సగటు బిసి నాయకుడికి పదవులు దక్కే పరిస్థితి లేదు. అదృష్టం కలిసొచ్చి మంత్రి పదవులు దక్కినప్పటికీ ప్రాధాన్యం లేని శాఖలను మోయాల్సిందే. ఇక ప్రభుత్వంలోని పరిపాలన విభాగంలో కూడా ఇదే తంతు. కీలక పదవులైన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, డిజిపి మొదలుగు స్థానాలు దాదాపు అందని ద్రాక్షనే. తోటి ఎస్సీ,ఎస్టీ వారు స్వాతంత్ర భారత తొలినాళ్లలోనే రిజర్వేషన్లు పొందినప్పటికీ ఓబిసిలు అవి పొందడానికి చాలా యేళ్లు ఎదురుచూడాల్సి వచ్చింది. మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఓబిసిల రిజర్వేషన్ కల సాకారం చేసింది. దీనికొరకు అటు క్షేత్రస్థాయిలోను, ఇటు న్యాయపరంగాను పోరాడాల్సి వచ్చింది. 1990ల్లో మండల్ వ్యతిరేక ఉద్యమం, 2006లో రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం మొదలగునవి ఓబిసిల రిజర్వేషన్‌కి వ్యతిరేకంగా పుట్టుకొచ్చిన ఉద్యమాలు. ఈ రిజర్వేషన్ల వలన మెరిట్ దెబ్బతింటుంది అంటూ ఆరోపణలు చేశారు. కానీ నాడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన వారే ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ డబ్ల్యుయస్ రిజర్వేషన్ వచ్చాక వాటిపై ఎటువంటి ఆందోళనలు, వ్యతిరేకత వ్యక్తం చేయకపోవడం గమనార్హం. ఇప్పటికీ ఇందిరాసహాని తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు అనే నిబంధన బిసిలు కోరుతున్న రిజర్వేషన్ శాతం పెంపునకు గుదిబండలాగా మారింది. జనాభాకి తగినట్లుగా రిజర్వేషన్ శాతం లేకపోవడం వలన ఈ రిజర్వేషన్ల ఉద్దేశం నెరవేరట్లేదు. సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన తరగతులు అయినప్పటికీ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు వివిధ కొలువుల భర్తీ కొరకు నిర్వహించే పరీక్షల రుసుములు మాత్రం జనరల్ కేటగిరి వారితో సమానంగా ఉంటున్నాయి. బ్యాంక్ తదితర పరీక్షలు రాయాలి అంటే పరీక్ష రుసుములు వందల్లో చెల్లించాల్సిందే.

మరోవైపు కటాఫ్ మార్కులు పరిశీలిస్తే ఒబిసి వారికి, జనరల్ వారికి పెద్ద తేడా ఏముండదు. ఇంతకుముందు వరకు జనరల్ కేటగిరిలో భాగంగా ఉన్న ఈడబ్ల్యుయస్ వారి కటాఫ్ మార్కులు ఒబిసి వారికంటే తక్కువ ఉండటం ఒబిసిలకు జరుగుతున్న అన్యాయానికి అద్దంపడుతుంది. ఇటీవల యస్.యస్.సి (స్టాఫ్ ఎలక్షన్ కమిషన్) నిర్వహించిన కీలకమైన సి.జి.యల్ పరీక్షలో కట్ ఆఫ్ సరళి పరిశీలిస్తే జనరల్ వారితో సమానంగా ఉన్నాయి. దీంతో కార్యాలయాల చుట్టూ తిరిగి ఓబిసి సర్టిఫికేట్ తీసుకుని పరీక్ష రాస్తే లాభం ఏమిటని అభ్యర్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.




బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం బిసిల కులగణనతోనే మొదలు అవుతుంది. దీనిపై ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా చర్చ జరగడం శుభపరిణామం. 1931 తర్వాత బిసిల జనాభా గణాంకాలు అధికారికంగా సేకరించింది లేదు. మండల్ కమిషన్ ప్రకారం దాదాపు 52 శాతం ఉన్నారు. తొమ్మిది దశాబ్దాల క్రితం సేకరించిన బిసి జనాభా లెక్కలతో బిసిల ప్రాధికారత, సంక్షేమం రూపొందించే ప్రభుత్వ విధానాలు, పథకాలు పేపర్ల మీద అద్భుతంగా అనిపించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం విఫలమవుతున్నాయి. సరైన పథకాలు, విధానాలు రూపకల్పన జరగాలి అంటే వాస్తవ గణాంకాలు అత్యవసరం. అంతటి కీలక సమాచారాన్ని సేకరించడానికి కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం గర్హనీయం. రాజకీయ ప్రయోజనాల కోసం బిసిల ప్రయోజనాలు తాకట్టు పెట్టకుండా తక్షణమే ఈ విషయమై చర్యలు చేపట్టాలి. మండల్ కమిషన్ ద్వారా బిసిలకు రిజర్వేషన్లు దక్కినప్పటికీ అవి విద్య, ఉపాధికే పరిమితం. రాజకీయాల్లో వీరు ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత వర్గాలవారితో పోటీపడాల్సిందే. దీంతో రాజకీయంగా నిలదొక్కుకున్న బిసినేతలను వేళ్లపై లెక్కించవచ్చు. స్థానిక సంస్థలు ఎన్నికల రూపంలో ఈ కోరిక పాక్షికంగా నెరవేరినప్పటికీ రాష్ట్ర, జాతీయ స్థాయి చట్టసభల్లో ప్రవేశానికి మాత్రం బిఫామ్ పొందటం నుంచి ఎన్నికల్లో గెలిచేవరకు చెమటోడ్చాల్సిందే. దేశ జనాభాలో సగం ఉన్నప్పటికీ పార్లమెంట్‌లో వీరి ప్రాతినిధ్యం ఇరవై శాతానికి మించట్లేదు. ఈ పరిస్థితి మారాలి. అంటే రాజకీయాల్లో కూడా బిసిలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే సామాజిక న్యాయం వికసిస్తుంది. కేంద్ర బిసి జాబితాలో దాదాపు 2,500 కులాలు ఉన్నాయి. కాని కేవలం 13 కులాలు మాత్రమే ఈ ఓబిసి రిజర్వేషన్ల ఫలాలు అందుకుంటున్నాయి. ఈ పరిస్థితి మారాలి అంటే బిసి ఉపకులాల వర్గీకరణకు ఉద్దేశించిన జస్టిస్ రోహిణి కమిషన్ త్వరితగతిన నివేదిక ఇచ్చి, దాన్ని ప్రభుత్వం జాప్యం లేకుండా అమలు చేయాలి. బిసిలలో మేము ఎక్కువ, మీరు తక్కువ అనే భావనను తొలగిపోవాలి. బిసి కులాల మధ్య ఐక్యత లోపించడం వారి ప్రయోజనాల సాధనలో అడ్డంకిగా మారింది. అందరూ సోదరాభావంతో ఒకే గొడుగు కిందకి వచ్చి బిసిల హక్కులకై పోరాడాలి. ఇటీవల నారా లోకేష్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం వలె బిసిలకు సైతం వేధింపుల నుంచి సంరక్షణ కొరకు ఒక బిసి అట్రాసిటీ చట్టం తెస్తామని హామీ ఇవ్వడం ఆహ్వానించదగింది. తాజా గణాంకాల ప్రకారం బిసిల సంపద కలిగి ఉండటంలో కూడా వెనుకబడే ఉన్నారు.వారి చేతుల్లోఉన్న సంపద కేవలం 20శాతం లోపే. స్వతహాగా కుల వృత్తులను జీవనాధారంగా కలిగి ఉండటంతో సంపాదన కేవలం ఇల్లు గడవడానికే సరిపోతుంది. ఇక పెద్ద చదువులు చదివించడానికి ఆర్థిక కారణాలు అడ్డుకాగా, చదువుకుంటే ఉన్నతస్థితికి చేరుకోవచ్చు అని చాటిచెప్పిన వారు తమ ఇళ్లల్లో లేకపోవడం కూడా మరొక కారణమే. ఈ కారణం చేతనే బిసిలు పారిశ్రామికంగాను పెద్దగా ఎదగలేకపోయారు. 1991 ఆర్థిక సంస్కరణలు కూడా చేతివృత్తులను, కులవృత్తులను కోలుకోలేని దెబ్బతీశాయి. చౌక విదేశీ ఉత్పత్తులు ఇస్తున్న పోటీకి నిల్వలేకపోయాయి. దరిమిలా బిసిల పరిస్థితి పెనంనుంచి పొయ్యిలో పడ్డట్టు అయింది. ఒక నాయకుడికి పదవి వస్తే ఆ నాయకుడి కులం మొత్తం ఉన్నత స్థాయికి వచ్చినట్లు లెక్కలు వేయడం పరిపాటి అయింది. ప్రగతి అనేది ప్రతి ఇంట్లో జరగాలి. బిసి హక్కుల కోసం పోరాడుతున్నాం అని చెప్పుకునే వారు పదవుల కోసం ఉద్యమాలను నీరుగార్చవద్దు. హక్కులను పరిరక్షించుకుంటూ మరిన్ని హక్కుల సాధనకై శ్రమించాలి. ప్రభుత్వాలు ఇస్తున్న ప్రయోజనాలు వినియోగించుకుని యువత ఉన్నత విద్యను అభ్యసించాలి. రాబోవు తరాలు మరింత ఉన్నతంగా ఉండేలా ప్రణాళికలు రచించుకోవాలి. అధికార పార్టీలు రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి బిసిల దీర్ఘకాలిక డిమాండ్లను నెరవేర్చాలి. ●

# చుక్కల్ని అంటుతున్న మందుల ధరలు

ఎం. సురేష్‌బాబు

ఆకలేస్తే ఏం తినేటట్టు లేదు. అవసరం వస్తే ఏం కొనేటట్టు లేదు. చివరకు రోగమొస్తే మింగేందుకు ఏది దొరికేటట్టు కూడా లేదు. ఇది కేంద్రంలోని ప్రభుత్వపాలన తీరు. గడిచిన తొమ్మిదేళ్లలో దేన్నీ వదలకుండా ధరల్ని పెంచుతూపోయిన కేంద్రం ఇప్పుడు ఔషధాల ధరలకూ రెక్కల్ని తొడుగుతున్నది. నిత్యావసర మందుల ధరలు ఒక్కసారిగా 12.12 శాతం పెరగనున్నాయి. ఏప్రిల్ ఒకటి నుంచే ఈ పెంపు అమలులోకి రానుంది. ధరలు పెరిగే వాటిలో జ్వరం, ఇన్ఫెక్షన్లు, గుండెజబ్బులు, బిపి, చర్మ వ్యాధులు, అనీమియా, తదితర చికిత్సల్లో వినియోగించే మందులతోపాటు పెయిన్ కిల్లర్లు, యాంటిబయాటిక్స్, యాంటీఇన్ఫెక్టివ్స్ కూడా ఉన్నాయి. తాజా పెంపు ప్రభావం జాతీయ నిత్యావసర మందుల జాబితాలోని 800కుపైగా మందులపై పడనుంది. 27 చికిత్సలకు సంబంధించి సుమారు 900 మిశ్రమాలలో వినియోగించే 384 పదార్థాల ధరలు 12 శాతం పెరిగినట్టు జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి (ఎన్‌పిపిఎ) వెల్లడించింది. కాగా విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడిపదార్థాల ప్రభావంగా ఈ ధరల పెంపునకు కారణమని బిలాయ్‌కి చెందిన కెమిస్ట్ పేర్కొన్నారు. ఔషధాల్లో వినియోగించే ముడిపదార్థాలు,ఏపిఐ(యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్) ధరలు బాగా పెరిగాయని, దీంతోపాటు సరుకు రవాణా, ప్యాకింగ్ ధరలు కూడా పెరిగాయని చెప్పారు. ఫలితంగా మందుల గరిష్ట అమ్మకం ధర (ఎంఆర్‌పి) 12 శాతం పెరగనున్నట్టు తెలిపారు. వచ్చే నెల మొదలు పెయిన్‌కిల్లర్ దగ్గర్నుంచి షుగర్, బిపి, గుండె ఇలా అత్యంత ప్రధానమైన ఆరోగ్యసమస్యలకు ప్రతి ఒక్కరిలో సర్వసాధారణంగా కనిపించే రుగ్మతలకు వాడే ప్రతిమందు గోళీ రేటు మండిపోతున్నది మరి. అసలే కరోనా దెబ్బకు కుదేలైన సగటు మనిషి బతుకుకు భరోసా లేకుండా ఏకంగా ఔషధాల ధరలను ఏప్రిల్ ఒకటి నుంచి 12 శాతానికిపైగా పెంచుతున్నది. డ్రగ్స్(ప్రైస్ కంట్రోల్) ఆర్డర్ 2013 ప్రకారం హోల్‌సేల్ ప్రైస్



ఇండెక్స్ సరళిని బట్టి ఈ ధరలు నిర్ణయించినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మందుల ధరలు దాదాపు 60శాతం వరకు పెరిగాయి.హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్, ఇతరత్రా కారణాలచేత కేంద్రం మందులధరలను యథేచ్ఛగాపెంచుకుంటూ పోతోంది.కరోనా సంక్షోభంలో మందులకు డిమాండ్ పెరిగింది, ఉచిత వ్యాక్సినేషన్ కోసం ప్రభుత్వ నిధుల ఖర్చయ్యాయన్న సాకుచెప్పి కిందటేడాది మందుల ధరలను 10.76శాతం పెంచిన కేంద్రం ఈసారి ఏకంగా 12.12 శాతం పెంచనుండటం గమనించాలి. జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి చరిత్రలో ఔషధ ధరలపై ఈ స్థాయిలో పెంపుదల ఇదే మొదటిసారి.జ్వరం మందులు, యాంటిబయోటిక్స్,అంటువ్యాధులు,గుండె సంబంధితవ్యాధులు, రక్తపోటు, డయాబెటిస్, చర్మవ్యాధులు, అనీమియా, రక్తహీనత, రక్తప్రసరణ సంబంధిత జబ్బులు, క్షయ, వివిధ రకాల కేన్సర్లు, మినరల్, విటమిన్ తదితర గోళీలు మరో 800రకాలఅత్యవసర ఔషధాలు,మెడికల్ డివైజ్‌లున్నాయి. దేశ జనాభా 140కోట్లలో ఏదోవిధంగా మందులు వాడుతున్నవారు 126కోట్లు కుటుంబానికి ఐదుగురు చొప్పున లెక్కేసుకుంటే మొత్తం ఫ్యామిలీలు 25 కోట్లు.ఒక్కోకుటుంబం సగటున నెలకు మందులకోసంచేస్తున్న మొత్తం 4000. దేశంలోని మొత్తం కుటుంబాలు మందుల కోసం నెలకు సగటు చేస్తున్న ఖర్చు రూ.లక్షకోట్లు. మందుల ధర12.12శాతం పెరిగితే కుటుంబాలపై అదనంగాపడనున్న భారం12,120 కోట్లు.కార్పొరేట్ రుణాలనుఎడాపెడారద్దుచేస్తారు. ప్రజల సొమ్మును దోచుకునే వారికి అండగా ఉంటారు. సామాన్యుడి జీవితాన్ని ప్రభావితం చేసే దైనందిన అవసరాలైన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసరాలు,మందుల ధరలను ఎడాపెడాపెంచుతారు.అసలు సామాన్యుడు బతుకు ఈ దేశంలో దుర్భరంగా తయారయింది.మెడికల్ షాప్ నిర్వాహకులు పెను భారాన్ని. ఆన్‌లైన్ లో మెడిసిన్ లభ్యమవుతుండటంతో ఇప్పటికే మెడికల్ షాపులగిరాకీ దెబ్బతిన్నది.ఆన్‌లైన్‌లోని మర్చంట్స్‌షాప్ కిరాయి, సిబ్బంది ఖర్చు ఉండదు.అందువల్ల వాళ్లు డిస్కౌంట్లు ఇస్తారు. షాపులకు అలా కుదరదు. అయినప్పటికీ కస్టమర్లను ఆకట్టుకోవడంకోసంకొంత మొత్తంలో డిస్కౌంట్ ఇస్తుంటారు. ఇప్పుడు ప్రభుత్వం మందులధరలను ఎడాపెడా పెంచితే కస్టమర్లతో పాటు మెడికల్ షాపులకూ కూడా ఇబ్బందే. ఎందుకంటేవాళ్లు ఎక్కువ మొత్తంలో డిస్కౌంట్ అడిగే అవకాశమున్నది. ●

# నీటి సంరక్షణతోనే మానవజాతి మనుగడ

డాక్టర్ పి.ఎస్.చారి

మానవ మనుగడకు ఆర్థికాభివృద్ధికి, పర్యావరణానికి నీరు కీలకం. నీరు ఎండిపోయినప్పుడు, ప్రజలు తాగడానికి, కడగడానికి, లేదా వంటలకు ఆహారం ఇవ్వడానికి తగినంతగా పొందలేరు. ఆర్థిక క్షీణత సంభవించవచ్చు, సంక్షోభం కాని నీరు ప్రాణాంతకం కావచ్చు. ముఖ్యంగా పేదలకు తగినంత నీరు ప్రాథి శుద్ధం సరఫరా చేయడంలో తగినంత పురోగతి లేదు. రెండు బిలియన్లకుపైగా ప్రజలు నీటిఒత్తిడి ఉన్నదేశాలలో నివసిస్తున్నారు. ఇది వాతావరణ మార్పు, జనాభా పెరుగుదల ఫలితంగా కొన్ని ప్రాంతాలలో తీవ్రతరం అవుతుందని భావిస్తున్నారు. 2050 నాటికి ఐదు బిలియన్ల ప్రజలు లేదా ప్రపంచ జనాభాలో మూడింట రెండువంతుల మంది కనీసం ఒకనెల నీటి కొరతను ఎదుర్కొంటారు. సముద్రాలు, సరస్సులు, నదులు, ప్రవాహాలు, రిజర్వాయర్లు, హిమానీనదాలు, పోలార్‌ఐస్‌క్యాప్స్, భూగర్భజలాలు వంటివి అన్నిరకాల నీటి వనరులు కలిసి ఉంటాయి. మహాసముద్రాలు భూమి మొత్తం ఉపరితలంలో దాదాపు 70.8 శాతాన్ని ఆక్రమించాయని, హైడ్రోస్ఫియర్‌లో 97 శాతం ఉంటుందని అంచనా వేయబడింది. సముద్రపు నీటిలో లవణీయత ఉంది. కాబట్టి ఇది మానవ వినియోగానికి చాలా తక్కువ. దాదాపు రెండు శాతం నీటి వనరులు పోలార్ ఐస్ క్యాప్స్, హిమానీనదాల రూపంలో మిగిలి ఉన్నాయి. అందువల్ల మానవులు తమ అవసరాలకు ఒక శాతం మాత్రమే మానవ వినియోగానికి, ఇతర అవసరాలకు మంచినీరుగా అందుబాటులో ఉంది. భౌతిక రూపంలో ఇది నీటి ద్రవ (సాధారణ నీరు), నీరు ఘన (మంచు) నీటి వాయువు(నీటి ఆవిరి) అనే మూడు వేర్వేరు రూపాల్లో ఉంటుంది. మూడు భౌతిక స్థితులు ఇంటర్ కన్వర్టిబుల్, ఉష్ణోగ్రతలపై ఆధారపడి ఉంటాయి. భారతదేశం ప్రపంచ జనాభాలో 18 శాతం మందిని కలిగి ఉంది.కానీ నీటి వనరులలో కేవలం నాలుగుశాతం మాత్రమే ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత నీటి ఒత్తిడికి లోనవుతోంది.1947లో స్వాతంత్య్రం సిద్ధించే నాటికి కేవలం 34 కోట్లుగా ఉన్న దేశ జనాభా నేడు 140 కోట్లకు చేరుకొని ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా మారింది. దేశ జనాభా పెరుగుదలతో నీటి వినియోగం కూడా అసాధ్యంగా పెరిగింది. ఒకవైపు అధిక జనాభా, మారుతున్న జీవనశైలి, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి, పట్టణీకరణ, పారిశ్రామికాభివృద్ధి వలన భారీ పరిమాణంలో నీటి వినియోగం అవుతుండగా, యధేచ్ఛగా అడవుల నరికివేత, అంతరిస్తున్న జీవ వైవిధ్యం, పర్యావరణ అసమతుల్యం, వాహన కాలుష్యం, మరోవైపు నదీ ఎడారీ కారణమవుతున్నాయి. 2020 నాటికి 700 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా 2050 నాటికి 900 కోట్లకు పెరుగుతుందన్న అంచనాల నేపథ్యంలో ప్రపంచం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. భారతదేశం వ్యవసాయ ధారిత అయినందున దేశ నీటి నిల్వలో అత్యధికంగా వినియోగిస్తు



న్నది. ఒక అంచనా ప్రకారం గృహ అవసరాలకు 4.9, పరిశ్రమలకు ఐదు శాతం, నీటిపారుదలకు 78 శాతం, విద్యుత్ ఉత్పత్తికి 4.1 శాతం ఇతరాలకు 8 శాతం నీటి వినియోగం కలదు. ప్రపంచ వర్షపాతంలో భారతదేశం దాదాపు నాలుగు శాతాన్ని అందుకుంటుంది. ప్రతి వ్యక్తికి సంవత్సరానికి నీటి లభ్యతపరంగా ప్రపంచంలో 133వస్థానంలో ఉంది. భారతదేశ మొత్తం పునరుత్పాదక నీటి వనరులు సంవత్సరానికి 1,897 చ.కి.మీటర్లుగా అంచనా వేయబడ్డాయి. 1961లో వ్యక్తి తలసరి మంచినీటి లభ్యత 5,177 క్యూబిక్ మీటర్లు. ఇది 2001లో 1,869 క్యూబిక్ మీటర్లకు తగ్గింది. ఇది 2025లో 1,341 క్యూబిక్ మీటర్లకు మరింత పడిపోయే అవకాశం ఉంది. అది 1,140 క్యూబిక్ మీటర్లు. తలసరి స్థాయి వెయ్యి క్యూబిక్ మీటర్లకు మరింత పడిపోయే అవకాశం ఉంది. అది మొత్తం దేశ ఆరోగ్యం, ఆర్థిక కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది. ఈ స్థాయిలో భారతదేశం 25 శాతం భౌగోళిక ప్రాంతంలో నీటి కొరతను కలిగిస్తుంది. ఇది మొత్తం జనాభాలో 21 శాతం మందిని ప్రభావితం చేస్తుంది. ఇప్పటికే దేశ భౌగోళిక ప్రాంతంలో 5.5 శాతం, జనాభాలో 7.6శాతం మంది నీటి నిల్వలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. లభ్యత 500 క్యూబిక్ మీటర్ల కంటే తక్కువ ఉంది. భారతదేశంలో వ్యవసాయంపై జాతీయ కమిషన్ ప్రకారం సగటు వర్షపాతం 400మిలియన్ హెక్టార్ మీటర్లు. అందులో 70 శాతం ఆవిరైపోతుంది. గృహ, పారిశ్రామిక అవసరాలకు నీటిపారుదల, నీటిని సద్వినియోగం చేసుకోవాలంటే ప్రాజెక్టుల నిర్మించాలి. 1951 నుండి 65 ప్రాజెక్టులు మాత్రమే పూర్తయ్యాయి. 181 ప్రాజెక్టుల నిర్మాణాలు నెమ్మదిగా జరుగుతున్నాయి. ఇదికాకుండా నీటి వనరుల జలాల లభ్యత కోసం భారతదేశంలో ప్రాజెక్టుల ఆధునికరణ కూడా అవసరం. నీటి పట్టాన్ని సక్రమంగా అమలు చేయడం, నీటి కాలుష్యాన్ని నియంత్రించడానికి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి. చెట్ల పెంపకం నీటి వనరులను నిల్వ చేయడానికి ఉపయోగపడుతుంది. వాటర్‌షెడ్ నిర్వహణ కార్యక్రమాన్ని క్రమపద్ధతిలో నిర్వహించాలి. నీటి వినియోగంపై రైతుల్లో చైతన్యం తీసుకురావడం ప్రభుత్వ కర్తవ్యం. నీటి వనరులను శుద్ధి చేసే వినియోగం కోసం తిరిగి వినియోగించాలి. పర్యావరణ సమస్యలను సృష్టించకుండా ఆనకట్టల నిర్మాణం, తగిన నీటి విధానాన్ని అమలు చేయాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా అనువైన మార్పులు చేయాలి. నీటి వనరులను కాపాడేందుకు నదుల అనుసంధానం అవసరం. నీటి వనరుల కార్యక్రమం అమలకు సర్వశక్తి సంస్థల ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్రాలు, దేశాల మధ్య నీటి వనరుల వివాదాలు నీటి వనరుల సమాన సక్రమ వినియోగానికి కోసం సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్ తరాలకు నీటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి భారీ ప్రకటనలు ఇవ్వాలి. ఈ భూమిపై నీరు అనివార్యమైన సహజ వనరు. కాబట్టి నీటి వనరులను నిలబెట్టుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. జనాభా పెరుగుదల కారణంగా నీటి వనరుల వినియోగం కూడా పెరుగుతుంది. నీటి డిమాండ్‌ను తీర్చడానికి అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను క్రమపద్ధతిలో ఉపయోగించుకోవాలి. పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వాలు సరైన చట్టాలను రూపొందించాలి. తగిన నీటి విధానాన్ని అనుసరించడం ద్వారా సుస్థిర నీరు సాధ్యమవుతుంది. ●

## జిల్లా ఎస్పీ దంపతులచే వైభవంగా సీతారాముల
# కళ్యాణం

కాకినాడ సిటీ,మార్చి 30,(ప్రభాతవార్త) : శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కాకినాడ సాయుధ రిజర్వ్ పోలీస్ లైన్ రామాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ ఎం రవీంద్రనాథ్ బాబు దంపతులు నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కాకినాడ నగరంలో భానుగుడి జంక్షన్ సాయుధ

⏭ తరువాయి 2లో..






తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## నేడు అమలాపురం
# వెంకన్న కళ్యాణం

### రేపు రథోత్సవం

అమలాపురం,మార్చి30, ప్రభాతవార్త :
పెళ్లిళ్ల వెంకన్నగా ఖ్యాతికెక్కిన అమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణానికి సన్నద్ధమయ్యారు.ఈనెల 28నుండి ప్రారంభమైన కళ్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళ్యాణానికి ఏర్పాట్లు చేశారు. నెల 28వ తేదీన స్వామివారిని పెళ్లి కుమారుడిని చేయడంతో మొదలయ్యైన కల్యాణ మహొత్సవాలు ఏప్రిల్ 7వతేది వరకూ అంటే 12 రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

- మిగతా 6లో..

## కోదండరాముని
# కళ్యాణం కమనీయం..



- కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం..
- సీతా రాముల కళ్యాణం చూసి తరించిన భక్తులు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే, కలెక్టర్ దంపతులు



బిక్కవోలు, మార్చి 30, ప్రభాత వార్త :

పంచభూతాల సాక్షిగా వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయిధ్యాల నడుమ సీతారాముల కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. రాష్ట్రంలోనే రెండవ భద్రాద్రిగా పేరొందిన, సీమాంధ్ర ప్రజల ఏకైక భద్రాద్రిగా కొలుచుకునే కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడలో గురువారం కోదండరాముని కళ్యాణం కనులపండువగా జరిగింది. తెల్లవారు జామున తీర్థపు బిందెతో స్వామి ఆలయప్రవేశం చేసిన తర్వాత మేలుకొలుపు సేవతో మొదలై సప్తనదీజలాభిషేకము, పంచామృతాభిషేకము, నిత్యార్చన, మంగళశాసనము (హరతి), అనంతరం భక్తులకు ధర్శనం. గ్రామంలోని పవిత్ర కోనేరులో స్నానం ఆచరించి భక్తులు ముడుపులు, మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు.

ఉదయం 8గంటలకు ద్వజారోహణం, విశేషహెరీమంలు, ఐశ్వర్యసిద్ధికి, మోక్షసిద్ధికి, సకల కార్య సిద్ధికి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా దంపతులు, అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మీ దంపతులు స్వామివారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. వీరికి ఆలయమర్యాదలతో వేదపండితులు స్వాగతం పలికారు. ఉదయం 11 గంటలకు స్వామి వారిని కళ్యాణవేదిక వద్దకు తీసుకువచ్చారు. ఆలయ ధర్మకర్తల ఇంటి నుండి మంచి ముత్యాల తలంబ్రాలు, తొమ్మిది రకాల పండ్లు, పుష్పాలు ఊరేగింపుగా కళ్యాణ మండపంవద్దకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు సంకల్పం ప్రారంభమైనది. అనంతరం 1.45కు జీలకర్ర బెల్లం శిరస్సున ధరింపజేశారు. మధ్యాహ్నం 2 గంటలకు

- మిగతా 6 లో..



## అంటువ్యాధులు ప్రబలకుండా
# చూడండి మహాప్రభో..

కొత్తపేట( ప్రభాత వార్త) మార్చి30 :

కొత్తపేట పంచాయితీ పరిధిలోనీ కమ్మిరెడ్డిపాలెం తాళ్ళమ్మ చెట్టువద్ద నుండి పనసల దొడ్డి వెళ్ళే దారిలో నివసిస్తున్న ప్రజలు గత కొంత కాలంగా అనేక అవస్థలు.ఇబ్బందులు పడుతున్నారు..స్థానికు ల వివరముల ప్రకారం... ఇదే రోడ్ లో వీశాలి కాన్వెంట్..తో పాటు ప్రజలు నివసించేఆనందనగర్ ఉండే వి..ఎందు వల్ల నో తెలియదు గానీ విశాలి కాన్వెంట్ మూసివేయటంతో రోడ్ వేయటం మానేశారని.ఈ మార్గం ద్వారా పనస ల దొడ్డి కి దగ్గర మార్గం కావటం తో పాదచారులు ఎక్కువగా పయనిస్తువుంటారు..కమ్మిరెడ్డి పాలెం తాల్లమ్మ గుడి సెంటర్ నుండి అనందనగర్ మీదుగా మురికి నీటి డ్రైన్ ప్రవహిస్తూ స్వర్గీయ దెందులూరు వీరభద్రం గారి పొలం మీదుగా కౌశిక లో కి కలిసేదని.

- మిగతా 6లో..

## అంగరంగ వైభవంగా
### దశావతార వెంకటేశ్వర స్వామి
# విగ్రహ ప్రతిష్ట

- ⏭ ఎమ్మెల్యే కన్నబాబు దంపతులు ప్రత్యేక పూజలు
- ⏭ గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం





కాకినాడ రూరల్,మార్చి 30(ప్రభాతవార్త) : రూరల్ మండలం చీడిగ గ్రామం లో కలియుగ దైవం దశావతార శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట శ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ చిన జీయర్ స్వామి వారి చేతుల మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, శ్రీవిద్య దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి సుమారు వందమంది గోవిందా మాల దీక్ష పరులు తో విశిష్ట పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఉత్సవ మూర్తులను ప్రతిష్ట చేశారు. అనంతరం ధ్వజ స్తంభం,ఆలయ శిఖరానికి ఎమ్మెల్యే కన్నబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు

- తరువాయి 6లో..



## అన్నవరంలో రాములోరి
# కల్యాణ వైభోగమే..

అన్నవరం మార్చి 30 (ప్రభాత వార్త) : అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధి శ్రీరామ నవమి వేడుకలతో పరవశించింది. ఆలయ ప్రాంగణంలో వున్న రామాలయం లో అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం జరిగింది. స్వామివారి వార్షిక కళ్యాణ మండపంపై కడు రమనీయంగా జరిగిన సీతారాముల కల్యాణాన్ని కనులారా తిలకించిన భక్తులు ఎంతగానో మురిసి పోయారు. కళ్యాణానికి పెళ్లి పెద్దలుగా శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారు అనంతలక్ష్మీ అమ్మవారు వ్యవహరించారు.. ఈ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు కోట శ్రీనివాస్ శర్మ, గంగాధర్ భట్ల శ్రీనివాస్, వేదపండితులు, వ్రతపురోహితులు, వేద మంత్రచరణ మధ్య రాములువారి కల్యాణం వైభవంగా జరిగింది. కళ్యాణం లో పాల్గొన్న ఆలయ చైర్మన్ రోహిత్, ఈఓ చంద్రశేఖర్ అజాద్ స్వామి అమ్మవార్లు కు పట్టు వస్త్రాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి కల్యాణం వీక్షించే భక్తులు అందరికి తీర్థ ప్రసాదాలు ,పానకం పంపిణీ చేశారు.

## కోదండరాముని కళ్యాణం

# కమనీయం..

మంగళవాయిధ్యాల నడుమ శ్రీ కోదండరామచంద్ర మూర్తి వారి ధివ్య కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ కళ్యాణ కార్యక్రమానికి వ్యాక్యాతగా తాడి శ్రీ వ్యవహరించగా ఆలయ అర్చకులు రేజేటి వెంకట కూర్మ రంగనాధాచార్యులు,వెంకట నరశింహాచార్యులు,రామకుమార్, మంజునాధాచార్యులు పౌరోహిత్యం నిర్వహించారు. కళ్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదాలను భోజన, వసతి సౌకర్యలను ఏర్పాటు చేసారు. గ్రామంలోని చింతాదొరబాబు యూత్ సభ్యులు, సాయి సేవక్ సభ్యులు భక్తులకు మంచి నీరు, మజ్జిగ, బెల్లం పానకం పంపిణీ చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కాకినాడ డిఎస్పీ పి. మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సిఐ శ్రీనివాస్ , పెదపూడి ఎస్ఐ పి వాసు, సుమారు 80 మంది సిఐలు, ఎస్ఐలు పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ లంకా మున్నీ, మాజీ జడ్పిటిసి సత్తి భగవాన్ రెడ్డి, ద్వారంపూడి ప్రభాకరరెడ్డి(హంస), ఎంపీపీ కేతా తులసి శ్రీనివాస్,వైస్ ఎంపిపి ద్వారంపూడి పద్మావెంకటరెడ్డి, ఉపసర్పంచ్ మేడపాటి తాతారెడ్డి,ద్వారంపూడి వెంకటరెడ్డి స్వామిని దర్శించుకున్నారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దశావతార వెంకటేశ్వర స్వామి

# విగ్రహా ప్రతిష్ట

మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన దశావతార శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని భక్తుల సహాయ సహకారాలు తీసుకొని సుమారు 2.5 కొట్ల రూపాయలు వ్యయంతో పునర్నిర్మాణానికి అహర్నిశలు కృషిచేసిన స్థానిక వైసీపీ నాయకులు కొప్పిశెట్టి గణేష్, ఆలయ చైర్మన్ గుడాల నాని బాబును ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ ప్రాంగణం అంతా గోవిందా నామ స్మరణతో మారుమ్రోగింది. ఈ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## జిల్లా ఎస్పీ దంపతులచే వైభవంగా సీతారాముల

# కళ్యాణం

రిజర్వ్ పోలీస్ లైన్ రామాలయంలో గురువారం జిల్లా ఎస్పీ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలకగా రవీంద్రనాధ్ బాబు దంపతులిరువురు సాంప్రదాయ పద్ధతిలో స్వామి వార్లకు పట్టువస్త్రాలను సమర్పించి, అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహమూర్తులకు వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ దంపతులు అందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ ఏఆర్ బి సత్యనారాయణ , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి ఎం అంబికా ప్రసాద్, కాకినాడ డి.ఎస్.పి పి మురళీకృష్ణా రెడ్డి, ట్రాఫిక్ డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు,జిల్లా పోలీస్ కార్యాలయ వివిధ విభాగాల ఇన్స్పెక్టర్లు, సిబ్బంది ఆర్మెడ్ రిజర్వ్ అధికారులు, సిబ్బంది, పోలీస్ రామాలయం కమిటీ సభ్యులు, జిల్లా పోలీస్ అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 1న వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి

# భారీ ఏర్పాట్లు

**రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏప్రిల్ ఒకటవ తేదీన జరిగే వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నేతలు సంయుక్తంగా భారీ ఏర్పాట్లను చేస్తున్నారు, 750 స్వయం సహాయక సంఘాల్లో గల 7062 మంది లబ్ధిదారులకు రూ. 2 కోట్ల 61 లక్షల 59 వేల 524లు మూడో విడత రుణమాఫీ చెక్కులను రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతుల మీదుగా మహిళలకు అందించనున్నారు. ఈ సభకు వచ్చే వారికి త్రాగునీరు, టెంట్లు, అల్పాహారంతో పాటు కుర్చీల ఏర్పాటులో అధికారులు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కోసు బాపన్నదొర, వెలుగు ఏపిఎం ఆదినారాయణ, మండల వైసీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేష్ రాజు, సప్పా ప్రసాద్, చింతలపూడి వెంకటరమణలు పాల్గొన్నారు..



## వైభవంగా శ్రీరామ నవమి కళ్యాణ

# మహోత్సవాలు

**యు.కొత్తపల్లి, మార్చి 30 (ప్రభాతవార్త) :** శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవాలు పురస్కరించుకొని మండలంలో సీతారాముల కళ్యాణాన్ని గురువారం ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లతో ఘనంగా నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోని రామాలయాల్లోనూ శాస్త్రోక్తంగా భాజా భజంత్రీలు నడుమ కళ్యాణ వైభవం నిర్వహించారు. పిఠాపురం నియోజకవర్గంలో కొత్తపల్లి మండలంలోని గోర్స గ్రామంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధిగాంచిన శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఆలయ అర్చకులు అనంతాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఇక్కడ విశిష్టతగా భద్రాచలంలో రామచంద్ర ప్రభు ఉన్నట్లుగానే ఇక్కడ విగ్రహాలు ఉంటాయి. భద్రాచలంలో సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించిన తరహాలోనే గోర్స లోను నిర్వహించడం ఆనవాయితీ. కళ్యాణ సమయంలో స్వామి అమ్మవార్లకు భక్తులు పట్టుబట్టలు సమర్పిస్తుంటారు. కళ్యాణాన్ని తిలకించేందుకు హాజరైన భక్తులకు కమిటీ సభ్యులు



పానకం, చలివిడి వడపప్పును ప్రసాదంగా అందజేశారు. కొత్తపల్లి ఊర చెరువు సమీపంలో సీతా రాముల కల్యాణాన్ని పురస్కరించుకొని భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాక తిప్పలోని శాలివాస రామాలయంలో సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించిన భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## చెరువు నిండా నీళ్లు ... గుక్కెడు నీళ్లు

# తాగేందుకు లేదు వీలు..

**యు.కొత్తపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త) :** చెరువు నిండా నీరు.. కానీ పశువులు గుక్కెడు నీళ్లు తాగి దాహం తీర్చుకునేందుకు లేదు వీలు.. దీంతో యజమాలను ఆవేదన చెందుతున్నారు. మండలంలోని ఎండపల్లిలో జట్లమ్మ గుడి వద్ద ఉన్న చెరువు నిండా నీరు ఉంది. అయితే పశువులు గుక్కెడు నీళ్లు తాగడానికి వీలు లేకుండా పోయింది. చెరువునిండా నాచు గడ్డి విపరీతంగా పెరిగిపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. ఎండలు మండిపోతున్న తరుణంలో దాహంతో ఉన్న తమ పశువులు నీరు తాగేందుకు అవకాశం లేకపోవడంతో పశువులు యజమానులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే కలుగజేసుకుని చెరువులో ఉన్న నాచు గడ్డిని తొలగింపజేసీ తమ పశువులు నీరు తాగేందుకు వీలు కల్పించాలని మత్స



సూర్యనారాయణ, స్వామి రెడ్డి రాయుడు, మత్స జయబాబు, కర్రెడ్ల కృష్ణ, మొగిలి దొరబాబు తో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## రాజానగరం లో ఘనంగా

# 41వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**రాజానగరం మార్చి 29 (ప్రభాత వార్త) :** రాజానగరం, సూర్యాపేటలో తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం టిడిపి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో దిగజారుస్తున్న తరుణంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగువారికి యుగ పురుషుడు ఎన్టీఆర్ కూడు గుడ్డ నీడ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారికి సంక్షేమం అంటే ఏమిటో రుచి చూపించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన తరువాత వారి ఆశయాలను నిలబెట్టిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని 41 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో తెలుగుదేశం పార్టీ అధికారపక్షంగా,



ప్రతిపక్షంగా ప్రజల కోసం అనేక పోరాటాలు చేసిందని మళ్లీ రేపు రాబోయే 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గెలవడం తథ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిప్రోలుపద్దరాజు,నూనె వెంకన్న,దొండపాటి లాజరు,తోటకూర నాగేశ్వరరావు,సంగీత రాంబాబు,మునసా అప్పారావుతదితరులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో ఎమ్మెల్సీ

# ఇజ్రాయిల్‌కు ఘన స్వాగతం

**రావులపాలెం, మార్చి 29 (ప్రభాతవార్త) :** ఎమ్మెల్యే కోటాలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించి జిల్లాకు విచ్చేసిన ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ కు కోనసీమ ముఖద్వారం వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించారని అందులో భాగంగా తనకు అత్యంత ఎమ్మెల్సీ పదవిని ఇచ్చి ఎంతో గౌరవాన్ని ఏర్పాటు చేశారని ఆనందం వ్యక్తం చేశారు. జీవితకాలం సిఎం జగన్ కు రుణపడి ఉంటానన్నారు. రాజకీయంగా తనకు అండగా నిలుస్తున్న బాపట్ల ఎంపీ నందిగం సురేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధితో పాటుగా జాతి, బడుగు బహీనవర్గాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన విజయానికి సహకరించిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, డి.సి.యమ్.యస్.చైర్మన్ సాకా మణి కుమారి,



యమ్.పి.టి.సి.దొండపాటి వీర్రాజు, కొల్లి శాంసన్, నేకూరి రాజేష్ కుమార్, వంగలపూడి బాబురావు, వైసీపీ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

-వైసీపీ తీర్థం పుచ్చుకున్న తెలుగుదేశం కార్యకర్త చిర్రా నాగరాజు.ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో రావులపాలెం కు చెందిన టిడిపి కార్యకర్త చిర్రా నాగరాజు, తదితరులు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా

# చూడండి మహాప్రభో..

అయితే ఈమధ్యనే బడా బాబులు ఈస్తలాన్ని లే ఓవుట్ గా మార్చి వేసి. మురికి నీరు ప్రవహించే డ్రయిన్ మూసివేయటం తో ఈ ప్రాంతంలో నీరు పారే మార్గం లేక పల్లపు ప్రాంతమైన రోడ్ మీద నిలిచి పోతుంది... ఈ విశయం మీద ఎన్ని సార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా బడా నాయకులు ఆదేశాలు తో అధికారులు పట్టించు కోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు...నిత్యం మురికినీరు రోడ్ మీద నిలిచి పోవటం తో దోమలు .ఈగలు. తోభాధలు పడుతున్నామని. విష జ్వరం లు ప్రభలే ప్రమాదం ఉందని ఇప్పటి కైనా పట్టించు కొక పోతే ఏదైనా ప్రమాదం జరిగి తే పంచాయితీ .మరియు సంబంధిత అధికారులు భాధ్యత. అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఫైబర్ బోట్లపై ఓఎన్జీసీ యంత్రసామాగ్రి రవాణా

### పట్టించుకోని మెరైన్ పోలీసులు.?



**అల్లవరం, మార్చి 30, ప్రభాతవార్త :** ఓడలరేవు ఆఫ్‌షోర్‌లో ఓఎన్జీసీ పెద్దఎత్తున తమ కార్యకలాపాలు సాగిస్తోంది.. సముద్రంలో జరిగే రిగ్‌లపై జరిగే పనుల నిర్వాహణ కోసం యంత్రసామాగ్రి, ఇతర పనిముట్లను చేపలబోట్లపై తరలించడం స్థానికంగా వివాదం రేగుతోంది. ఓడలరేవు సముద్రతీరం నుంచి ఓఎన్జీసీ రిగ్‌లు ఉన్న చోటుకు చేరుకోవాలంటే నడిసముద్రంలోకి దాదాపు 20 కిలోమీటర్లు దూరంపైబడి ప్రయాణించాల్సి ఉంటుంది.. ఈక్రమంలో అక్కడకు కావాల్సిన యంత్రసామాగ్రిని, ఇతర పనిముట్లను చేపలవేట సాగించే ఫైబర్ బోట్ల ద్వారా అనధికారికంగా ఓడలరేవు వైనతేయ తీరం లోని జెట్టీ నుంచి తరలిస్తున్నారు. పెద్ద స్థాయి రవాణా బోట్లు ద్వారా ఈ యంత్రసామాగ్రిని తరలించాల్సి ఉండగా దొడ్డిదారిన ఇలా అనధికారికంగా పరికరాలు, యంత్రసామాగ్రి తరలించడంపై స్థానిక మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా చేపల వేట సాగించే బోట్లుతో సామాగ్రిని రవాణా చేస్తుంటే ఏద్కైన ప్రమాదం జరిగితే ఎవ్వరు బాద్యత వహిస్తారని స్థానికులు మండిపడుతున్నారు. స్థానికంగా మెరైన్ పోలీస్ స్టేషన్ ఉన్నా అధికారులు కానీ, సిబ్బంది కానీ ఈ తంతుపై పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు.

## నేడు 6 పంచాయతీలో విద్యుత్ అంతరాయం

### : డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాసరావు.

**రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి మండలం లో 6 పంచాయతీల్లో 31వ తేదీ శుక్రవారం ఉదయం 8 గం.ల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ 11 కె.వి విద్యుత్ లైన్ల పై జంగిల్ క్లియరెన్స్ పనుల వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని డి.ఇ. ఇ.శ్రీనివాసరావు తెలిపారు. అమీనాబాద్, వాతంగి, లోదొడ్డి, చికిలింత, వంచంగి, మారేడుబాక, పంచాయతీలో గల గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని జూనియర్ ఇంజనీర్ సురేష్ కుమార్ కోరుచున్నారు.

**31న బంద్ కు అల్లూరి యువజన సంఘం మద్దతు :** బోయి వాల్మీకి, బెంతు ఒరియాలను, ఎస్టీ జాబితాలో చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 31వ తేదీన ఆదివాసి జేఏసీ తలపెట్టిన రాష్ట్ర మన్యం బంద్ కు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివాసీలకు ఆమోద యోగ్యం కానీ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు.

## వేమవరంలో వైభవంగా శ్రీ సీతా రాముల కళ్యాణం

**అమలాపురం రూరల్, మార్చి 30 ప్రభాతవార్త :** అమలాపురం రూరల్ మండలం ఏ. వేమవరం గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా సాక్షాత్ శ్రీమన్నారయణ స్వరూపులు, మహా లక్ష్మీ దేవిల అంశమైన, సూర్య వంశస్తుడైన శ్రీ రాముని, సీతా అమ్మ వార్ల కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి మణీంద్ర ప్రసాద్, మానస దంపతులు, రాకుర్తి శివ కృష్ణ,సిరి దంపతులు మరియు రాకుర్తి రాంబాబు, విజయ దంపతులు శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొని వేద పండితుల సమక్షంలో శుభ కళ్యాణ క్రియల్ని నిర్వర్తించారు. భారీ ఎత్తున జరిగిన అన్నసమారాధనలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాకుర్తి సత్యనారాయణ, సర్పంచ్ రావూరి వెంకట లక్ష్మీ, రాకుర్తి ప్రసాద్, రాకుర్తి బుజ్జి, గ్రామ పెద్దలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేషనల్ కిక్ బాక్సింగ్ విజేత గాయత్రికు ఘన సత్కారం



**అల్లవరం, మార్చి 30, ప్రభాతవార్త** : జాతీయ స్థాయిలో కిక్ బాక్సింగ్, కర్ర సాములో ప్రతిభ కనపరిచి మూడు బంగారు పతకాలు సాధించిన విద్యార్థిని పినపోతు గాయత్రి ను ఆగ్రామస్తులు గురువారం ఘన సత్కారం చేశారు. ఢిల్లీలో జరిగిన కిక్ బాక్సింగ్, కర్రసాము పోటీల్లో గాయత్రి పాల్గొని విశేష ప్రతిభ కనపరిచి మూడు బంగారు పతకాలు సాధించింది. ఢిల్లీ నుంచి తొలిసారిగా స్వగ్రామమైన అల్లవరం మండలం ఓడలరేవు విచ్చేసిన సందర్భంగా ఆగ్రామస్తులు ఈసత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు యాళ్ల దొరబాబు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే అరుదైన ఘనత సాధించి గ్రామానికి మంచి పేరును తీసుకొచ్చిన చిన్నారి గాయత్రి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు అందుకో లని ఆకాంక్షించారు. అనంతరం గాయత్రిని దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. గాయత్రి తల్లితండ్రులు పినపోతు శ్రీను, సుగుణ దంపతులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో అమలాపురం తాలూకా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెమ్మాడి సాయిబాబు, ఎంపీటీసీ సభ్యుడు పాల వర్మ, తారాడి శివ, కొపనాతి శ్రీను, గోగన్నమఠం సర్పంచ్ లంకే శ్రీను, నాగిడి వారి రామాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**ముమ్మిడివరం మార్చి 30 ప్రభాతవార్త** : శ్రీరామనవమి వేడుకలను వాడవాడలా గురువారం ఘనంగా నిర్వహించారు మండలంలోని పలు రామాలయాల వద్ద తాటాకు పందేళ్లు వేసి సీతారాముల కళ్యాణ ఉత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణ నయనానంద బరితంగా నిర్వహించారు ఉదయం స్వామివారిని అమ్మవార్లను భాజా భజంత్రీలతో గ్రామోత్సవం నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి సీతారాముల కళ్యాణం తిలకించారు ఈ సందర్భంగా ఆలయాల వద్ద బెల్లం పానకాలు పంపిణీ చేశారు అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**ముమ్మిడివరం మార్చి 30 ప్రభాతవార్త** : ముమ్మిడివరం యాపిల్ స్కూల్ నందు ఏడవ వార్షికోత్సవం బుధవారంరాత్రి ఘనంగా నిర్వహించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ జి. లోవరాజు, శరణ్య హాస్పిటల్ డాక్టర్ లక్ష్మీ తనూజ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ గోదశి పుండరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక సేవలో కూడా భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కుంగ్ ఫూ ట్రైనర్ మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన విన్యాసాలు విద్యార్థులు నిర్వహించిన సినీ నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో గణేశుల బ్రహ్మానందం,రెడ్డి శివన్నారాయణ, కడలి నాగు, దేశంశెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు తొలగింపు పై ఫిర్యాదు



**ముమ్మిడివరం మార్చి 30 ప్రభాతవార్త** : ముమ్మిడివరం నగర పంచాయతీ పోలమ్మ చెరువు గట్టున రోడ్డు పక్కన ఉన్న రెండు భారీ వృక్షాలను బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కొట్టి తొలగించుకుపోయారు ముమ్మిడివరం పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న జై బుద్ధ పార్క్ లో ఉన్న ఈ వృక్షాల క్రింద బాటసారులు సేదతీరే వారు ఈ వృక్షాల వద్ద పళ్ళ వ్యాపారాలు సాగించేవారు పచ్చదనం కోసం పెంచిన ఈ వృక్షాలను తొలగించి పట్టుకోవడం పట్ల కొందరు వ్యక్తులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు

## ఏడు రోజులపాటు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరలు ప్రారంభం

**యానం మార్చ్ 30, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరాన్ని స్థానిక ఎస్ఆర్కే ఆర్ట్స్ కళాశాలలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్ ఏ ఓ మునిస్వామి పాల్గొని ప్రారంభించారు.ఎన్ఎస్ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ను ఒకటి,రెండు గా విభజించి ఏడు రోజులపాటు యానాం నియోజకవర్గంలో తమ వాలంటీర్లతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.రెండు యూనిట్లకు సంబంధించి ఇద్దరు ప్రోగ్రామ్ ఆఫీసర్లు చెల్లి నరేష్, సిదిరెడ్డి శ్రీనివాస్ లు ఉంటారన్నారు.అనంతరం మహిళలపై గృహహింస కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**అయినవిల్లి, మార్చి 30 ప్రభాత వార్త** : అయినవిల్లి మండలంలోని గ్రామాలు రామనామ జపంతో ప్రతిధ్వనించాయి. శోభాయాత్రలు.. సీతారాముల కళ్యాణ ఉత్సవాలతో రామాలయాలు కొత్త అందాలు సంతరించుకున్నాయి. శ్రీ సీతారాముల కల్యాణ వైభోగాన్ని భక్తులు భక్తితో వీక్షించి.. గ్రామాలు రామనామ జపంతో ప్రతిధ్వనించాయి. శోభాయాత్రలు.. సీతారాముల కళ్యాణ ఉత్సవాలతో రామాలయాలు కొత్త అందాలు సంతరించుకున్నాయి. శ్రీ సీతారాముల కల్యాణ వైభోగాన్ని భక్తులు భక్తితో వీక్షించి తరించారు. తొత్తరమూడి పాలెంలో రాములోరి కళ్యాణం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. కల్యాణోత్సవం అనంతరం శోభాయాత్ర ప్రారంభమైంది. అలాగే వీరవల్లిపాలెం గ్రామం అడపా వారి వీధిలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాములోరి విగ్రహాలతో బాణాసంచా కాల్పులతో,మేళ తాళాలలతో,గారీడులు శేడీ చేతలు, నృత్యాలతో గురువారం రాత్రి శోభయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాలను అందంగా విద్యుద్దీపాలు, పూలతో అలంకరించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.దుష్టశిక్షణ, శిష్టరక్షణార్థమై చైత్రశుద్ధ నవమి నాడు ఐదుగ్రహాలు ఉచ్ఛస్థితిలో ఉన్నకాలమందు పునర్వసు నక్షత్రంతో కూడిన కర్కాటక లగ్నంలో పగటి సమయాన సాక్షాత్తు ఆ శ్రీహరియే కౌసల్యాపుత్రుడై ఈ భూమిపైన జన్మించిన పర్వదినాన్ని 'శ్రీరామనవమి'గా భక్తులు విశేషంగా జరుపుకున్నారు.శ్రీరామనవమి సందర్భంగా ప్రతి గ్రామంలోను బెల్లం పానకం ... పెసర వడపప్పును తీర్థ ప్రసాదాలుగాను, భారీ అన్న సమారాధన జరిపారు.

## సీతారాముల కళ్యాణం కమనీయం

**రాజవొమ్మంగి,మార్చి 30, ప్రభాత వార్త** : రాజవొమ్మంగి మండలం లో అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగింది. రామాలయాలన్నీ రామనామ స్మరణతో మారుమోగాయి. రాజవొమ్మంగి, జెడ్డంగి, లాగరాయి, గింజర్తి, వాతంగి, లబ్బర్తి, అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి పూజలకు భక్తులు పోటెత్తారు. దూసరపాము రామాలయంలో సర్పంచ్ చీడి శివ దంపతులతో పండితులు పుల్లాభట్ల రమణమూర్తి పూజలను చేయించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధన పూజ, సుముహూర్తము,, మంగళసూత్రధారణ, పానకము, ప్రసాద వితరణ, అన్నదానం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, కనిగిరి రాంబాబు, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. చికిలింత పంచాయతీ మద్ది బంధల రామాలయంలో కాకర రాజులబాబు, సత్యవేణి దంపతులతో గిరిజన అర్చకులు కాకర అర్జునరావు పూజలను చేయించారు. సీతారాముల విగ్రహాలను గ్రామమంతా ఊరేగింపును నిర్వహించారు. ఇంటిలో పెళ్లి తరహాలో అన్ని పూజలు శాస్త్రోక్తంగా గ్రామస్తుల ఐక్యంగా చేశారు. ఈ కార్యక్రమంలో కాకర చంద్రుడు, జర్తా గోవిందు, జనుమూరి రాజబాబు, జనుమూరి బాలరాజు ఆవూరి పండుబాబు, చిన్నబ్బాయి, గ్రామస్తులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో శ్రీరామనవమి పూజలు కోలాట కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.



## జర్నలిస్ట్ వెంకటేశ్వర రావు మృతి



**అమలాపురం, మార్చి 30,ప్రభాతవార్త** : హైదరాబాదులోని నవ తెలంగాణ దినపత్రిక న్యూస్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న అమలాపురం పట్టణానికి చెందిన రవణం వెంకటేశ్వరరావు గురువారం మధ్యాహ్నం మృతి చెందారు.ఆ మృతదేహాన్ని శుక్రవారం రాజోలు లోని ఆయన సోదరుడు రవణం సత్యనారాయణ స్వగృహానికి తీసుకురానున్నారు. గతంలో వెంకటేశ్వరరావు ఆంధ్ర ప్రభలో ఆపరేటర్ గాను, వార్త, సాక్షి, ఆంధ్ర భూమి లో జర్నలిస్టుగా పని చేశారు.సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర రావు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేసారు. పి సి సి అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు మాట్లాడుతూ వెంకటేశ్వర రావుతో వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.వెంకటేశ్వర రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.అలాగే వెంకటేశ్వరరావు మృతి పట్ల సీనియర్ పాత్రికేయులు ఎంఎన్వీ ప్రసాద్, ఆచంట వెంకట్ ,పరసా సుబ్బారావు, సుంకర ప్రసాద్, కొర్లపాటి ప్రదీప్ కుమార్, నిమ్మకాయల సతీష్, అరిగెల రుద్ర శ్రీనివాస్ తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆకుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అవుట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలివ్వాలి ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం మార్చ్ 30, ప్రభాతవార్త** : యానాం విద్యాశాఖ పరిధిలో అవుట్సోర్సింగ్ సిబ్బందిగా సేవలు అందిస్తున్నవారికి 2011 సంవత్సరం నుంచి జీతాలు చెల్లించడంలేదని ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ కోరారు. గురువారం పుదుచ్చేరి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హెూమమంత్రి నమశ్శివాయం సమాధానం. చెబుతూ అప్పట్లో ఎటువంటి ప్రభుత్వ ఆర్డర్లు లేకుండా ఆయా సిబ్బంది జాయిన్ అయ్యారని ఆ తర్వాత పుదుచ్చేరి ప్రభుత్వం అటువంటి వారిని విధులనుంచి తొలగించాలని ఉత్తర్వులు జారీచేసినప్పటికి ఇంకా వారిని ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ఇదే సమస్యపై విద్యాశాఖాధికారిని వివరణ అడుగానని మాజీ మంత్రి వారిని తొలగించవద్దని పుదుచ్చేరి అధికారులతో మాట్లాడతానని బదులిచ్చారని సభ దృష్టికి తీసుకువచ్చారు. 11 ఏళ్లనుంచి వారు సేవలు అందిస్తున్నారని వారికి న్యాయం చేయాలన్నారు.



2023-24 ఆర్థికబడ్జెట్ ఆమోదం కు కృతజ్ఞతలు...2023-24 పుదుచ్చేరి పూర్తిస్థాయి బడ్జెట్ ఆమోదించడం పట్ల గవర్నర్ తమిళిసై కు స్పీకర్ సెల్వం, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. రాజ్ నివాస్కు వెళ్లి గవర్నర్ ను కలిసి ఆమెను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా గతంలో ఎన్నడూలేనివిధంగా పూర్తిస్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టడంపై మంత్రులు స్పీకర్ సెల్వంను ఆయన కార్యాలయంలో సత్కరించారు.



## బోడసకుర్రులో అగ్నిప్రమాదం

**అల్లవరం, మార్చి 30, ప్రభాతవార్త** : అల్లవరం మండలం బోడసకుర్రు అయిలవారి వీధిలో పొయ్యిలో నిప్పురవ్వల వల్ల తాటాకు ఇళ్లు దగ్ధమయై రెండు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. సిద్దిన నాగేశ్వరరావు, సిద్దిన నాగవేణిలకు చెందిన తాటాకు ఇల్లు ఈ ప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యింది. అగ్నికీలలకు ఇంట్లో ఉన్న విలువైన సామాగ్రి అంతా కాలి బూడిదయ్యింది. బీరువాలు, గ్రైండర్లు, ఇతర గృహోపకరణాలు అగ్నికి దగ్ధమయ్యాయి. అమలాపురం అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపుచేశారు. ఈప్రమాదంలో సుమారు రూ.5లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు తెలిపారు.



## కనుల పండుగగా ర్యాలి జగన్ మోహనుడి కళ్యాణం

**ఆత్రేయపురం, మార్చి 30( ప్రభాతవార్త )** : ఆత్రేయపురం మండలం ర్యాలి లో కొలువున్న శ్రీ జగన్ మోహినీ కేశవ స్వామి వారి కళ్యాణం శ్రీనివాస రామకృష్ణాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణ చైతన్య పర్యవేక్షణలో జెడ్ పి టి సి సభ్యులు బోనం సాయి బాబు దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా కేశవ మాలధారుల మద్య గరుడ వాహనం పై స్వామి వారు వూరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. కార్య క్రమం లో అర్చక స్వాములు శ్రీనివాసా చార్యుల, శేషా చార్యుల, సాయి, వేద పండితులు ఫణికుమర్ అవధాని వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద ప్రత్యేక చలివేంద్రం నిర్వహించి భక్తుల దాహార్తిని శ్యామ్ జాదూ గర్ మ్యాజిక్ ఫ్యామిలీ తీర్చింది. స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

**ఉప్పలగుప్తం, మార్చి 30, ప్రభాతవార్త:** పుదుచ్చేరి యానం నుంచి మద్యం సీసాలు అక్రమంగా తెచ్చి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎస్ఈబీ అధికారులు అరెస్ట్ చేశారు. అమలాపురం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ వి. శివరామరాజు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 29 న ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి గ్రామంలో దాడులు నిర్వహించగా సుంకర సూర్యభాస్కర రావు అలియాస్ నాయుడు నుండి 13 యానాం మద్యం సీసాలు స్వాధీనం పరచుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇతనికి మద్యం సీసాలు సరఫరా చేసిన గోలకోటి భీమామహేశ్వరరావు అలియాస్ శివ ను కూడా అరెస్ట్ చేసి ఇరువురిని కోర్టులో హాజరుపరచగా కోర్టు 14.రోజులు రిమాండ్ విధించి నట్లు శివరామరాజు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఈబీ ఎస్.ఐ సీహెచ్.స్వామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం ఉత్సవాలు.

**ఆత్రేయపురం, మార్చి 30( ప్రభాతవార్త )** : ఆత్రేయపురం మండలంలో ప్రధాన రామాలయాలలో గురువారం సీతారామల కల్యాణోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పురస్కరించుకుని తెలుగు సంవత్సరాది ఉగాది నుంచి 9వ రోజున ప్రధాన రామాలయాలలో గురువారం మధ్యాహ్నం సీతారాముల కళ్యాణం ఉత్సవాలను వేదమంత్రాల నడుమ కోలాహలంగా నిర్వహించారు. ఆత్రేయపురం పెద్ద రామాలయంలో చైర్మన్ చిలువూరి లక్ష్మీపతి రాజు ఆధ్వర్యంలో పాతపాటి రామాంజనేయ రాజు, ముదునూరి మురళీకృష్ణ రాజు దంపతులు చేత సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆత్రేయపురం ప్రధాన వీధుల గుండా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి రామాలయం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. అలాగే లొల్ల లో పారిశ్రామికవేత్తలు నడింపల్లి కృష్ణంరాజు కుటుంబ సభ్యులు నిర్మించిన రామాలయంలో రెండో కుమారులు శ్రీనివాస్ వర్మ దంపతులు సీతారాముల కల్యాణోత్సవం లో పాల్గొన్నారు. ర్యాలి, పేరవరం తదితర రామాలయాలలో కళ్యాణోత్సవాలను వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులకు బెల్లం పానకం తీర్థ ప్రసాదాలు పంపిణీ, భారీ అన్న సమారాధనలు నిర్వహించారు. ఆత్రేయపురం రామాలయంలో వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజును గ్రామంలో ప్రముఖులు ప్రజలు అందరూ సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రముఖులు చిలువూ రి రామకృష్ణంరాజు, పి ఎస్ రాజు, చిలువూరి బాబిరాజు, ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ ) తదితరులు పాల్గొన్నారు.





## మండలంలో అంగరంగ వైభవంగా
# శ్రీరామకల్యాణమహోత్సవాలు

**కోరుకొండ మార్చి 30 (ప్రభాతవార్త)** కోరుకొండ మండలంలోవాడవాడల శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొనిఏవీదికి ఆవీదివారు పందిళ్లను నిర్మించి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. దానిలో భాగంగానే శ్రీరంగపట్నం గ్రామంలో మాజీ సర్పంచ్ రాపేటి సత్యానందం ఆర్థిక సహాయంతో పాత వీధి రామాలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను భాజా భజంత్రీలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి సత్యానందం దంపతులుపూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానంతరం చలివిడి,వడపప్పు, పానకం,భక్తులకు వితరణ చేశారు. అలాగేచెరువుగట్టు పైరామాలయం లో ఎంపీటీసీ సభ్యులు తనకాల నూకరాజు వీరలక్ష్మి దంపతులు పీటలపై కూర్చొని స్వామివారి కళ్యాణం జరిపించారు. అలాగే గ్రామంలో పిల్లలు పెద్దలు సమైక్యంగా కలిసి వీధికో పందిరి వేసి కల్యాణ మహోత్సవాలను ఆనవాయితీగా చేస్తున్నారు.

## ఘనంగా రాములోరి కళ్యాణం

**సీతానగరం మార్చి 30 ప్రభాతవార్త** : ఊరూరా, వాడవాడలా, వీధి వీధిలో, ప్రతీ ఆలయంలో రాములోరి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలవ్యాపంగా వివిధ ఆలయాల వద్ద



గ్రామస్థులు, కమిటీలు, రాములోరి కల్యాణానికి ఏర్పాట్లు చేయగా శ్రీరామనగరం రామాలయం వద్ద ఏపుగంటి సత్తిబాబు దంపతులు కల్యాణం నిర్వహించారు. రఘుదేవపురం రామాలయంలో పెందుర్తి సృష్టికర్త దంపతులు కల్యాణం నిర్వహించారు. రాపాక చిట్టిబాబా ఆశ్రమంలో ఘనంగా కల్యాణం జరిగింది. సీతానగరం శివాలయం, విష్ణాలయంలో కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలం నుంచీ ప్రముఖ పుణ్యక్షేత్రం రామదుర్గ కొండకు పెద్ద ఎత్తున భక్తులు ట్రాక్టర్లపై ఇతర వాహనాలపై రామదుర్గ కొండకు తరలివెళ్లారు. ఉత్సవ విగ్రహాల పల్లకీ ఊరేగింపులు చిన్నారుల కోలాహలం పండితులు వేద మంత్రాలు , మేళ తాళాలు, వడపప్పు, చలిమిడి, మిరియాలు కలిపిన పానకం ఏర్పాట్లతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోగా గ్రామాల్లో సీతారాముల కల్యాణం అత్యంత శోభాయమానంగా జరిగింది.

## కన్నుల పండుగగా
# సీతారాముల కళ్యాణం

### వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ వేడుక

**శంకవరం మార్చి 30 ప్రభాతవార్త** : సీతారాముల కళ్యాణ వేడుకలను వాడవాడలా కన్నులపండువగా నిర్వహించారు పలు గ్రామాల్లో అన్నదానం కూడా నిర్వహించారు మండలం లోని కత్తిపూడి నంది సెంటర్లో గల రామాలయం నందు సీతారాముల



కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. వివిధ రకాల సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు పురోహితులు దివేదుల కృష్ణ కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా విగ్నేశ్వర పూజ పుణ్యా వచనం దీక్షాధారణ కన్యాదానం సుముహూర్తం మాంగల్య ధారణ తలంబ్రాలు కట్నకానుకలు వంటికార్యక్రమాలను వేదపండితులు గౌతు వాసు దంపతుల చేతుల మీదుగాఘనంగా నిర్వహించారు. లోక శాంతి నిమిత్తము స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు మంత్రాల అర్థం పరమార్థం భక్తులు తెలియజేశారు భక్తులు భారీ సంఖ్యలో తెచ్చిన స్వామివారికి ప్రీతికరమైన పానకాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం.. కమనీయం

### వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**తుని, మార్చి 30, ప్రభాతవార్త** : తుని మండలం ఎస్.అన్నవరం కొత్తసూరవరం గ్రామంలో గల రామాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీసీతారా ముల కళ్యాణం కడువైభవంగా కమనీయంగా



నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం రామాలయ ఆవరణలో వేద పండితులు చంద్రశేఖర్ శర్మ, నందబాబుల మంత్రోచ్చారణల నడుమ సీతారాముల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధి చోడిశెట్టి ప్రసాద్, నాగలక్ష్మి దంపతులు మండపంలో కూర్చుని స్వామి అమ్మవారి కళ్యాణోత్సవంలో పూజాధికాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు . సాయంత్రం స్వామి అమ్మవార్లకు అర్చక స్వాములు పుష్పాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

# నేడు అమలాపురం వెంకన్న కళ్యాణం

### రేపు రథోత్సవం



**అమలాపురం,మార్చి30, ప్రభాతవార్త** : పెళ్లిళ్ల వెంకన్నగా ఖ్యాతికెక్కిన అమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణానికి సన్నద్ధమయ్యారు.ఈనెల 28నుండి ప్రారంభమైన కళ్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళ్యాణానికి ఏర్పాట్లు చేశారు. నెల 28వ తేదీన స్వామివారిని పెళ్లి కుమారుడిని చేయడంతో మొదలయైన కల్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 7వతేది వరకూ అంటే 12 రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.స్వామి వారి కళ్యాణంని అంగరంగ వైభవంగా కల్యాణం నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని పరిసర ప్రాంతాల నుంచి వేలాది గా భక్తులు తరలి రానున్నారు.కల్యాణ మహోత్సవాన్ని ఆలయంలో నూతనంగా నిర్మించిన కల్యాణమండపంలో జరపనున్నామని నిర్వహకులు పేర్కొన్నారు. ఆలయంకి రంగుల వేయడంతో పాటు ఆలయ ప్రాంగణాన్ని విద్యుదీపాలతో ముస్తాబు చేశారు.చలువ పందిళ్లు ఏర్పాట్లు చేశారు. కొత్త పాలకవర్గం ఈ ఉత్సవాలను అత్యంత ప్రతీస్టాత్మకంగా తీసుకుని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ చైర్మన్ దూడల వీరీతదేవిఫణి తెలిపారు. ఈనెల 31తేదీ శుక్రవారం ఉదయం10 గ.లకు స్వామివారి కల్యాణం ని భక్తుల సమక్షంలో జరిగే ఈ కల్యాణానికి ప్రముఖులు అతిధులు గా హాజరవుతున్నారు. అనంతరం కల్యాణ మండపంలో దాతల సహకారంతో



వేలాది మంది భక్తులకు భారీఅన్న సమరాధన నిర్వహించ నున్నామన్నారు.మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలు,రాత్రి మురళి కోలాటం నిర్వహించ నున్నారు.ఏప్రిల్ 1 తేదీ శనివారం ఉదయం జరిగే తీర్థము మరియు రథోత్సవం లో కేరళ వాయిద్యాలు, గారడి,తీన్మార్ తో భారీ బాణసంచా వంటివి ఏర్పాటు చేశారు.ఈ రథోత్సవం మధ్యాహ్నం3 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటుంది.రాత్రి ఆలయంలో కోలాటం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ బడతాయి.3వ తేదీ తెప్పోత్సవం అనంతరం అదేరోజు రాత్రి అశ్వగంధర్వ వాహన గ్రామోత్సవం జరుగుతుంది. రాత్రికి ఆలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు.5 తేదీ ఆంజనేయ స్వామివారి గ్రామోత్సవం,6తేదీ పూర్ణాహుతి, చక్రస్నానం,ఉయ్యాలసేవా కార్యక్రమంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

ఘనంగా ఎదురు సన్నాహ కార్యక్రమం స్వామి వారి.కల్యాణోత్సవాలలో భాగంగా పెండ్లి పెద్దలు ఇరువురు ఎదురు సన్నాహం కన్నుల పండుగగా నిర్వహించారు.స్వామి తరపున అబ్బిరెడ్డి నరేష్ దంపతులు మేళాతాళంలతో కళ్యాణ వేదిక వద్దకు చేరుకోగా అమ్మవారి తరుపున బండిగుప్తాపు పాండురంగ దంపతులు స్వాగతం పలికారు. అనంతరం ఇరుపెద్దలు ఎదురు సన్నాహక కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సుదర్శన మురళీకృష్ణ ఆచార్యులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ దూడల వీరితాదేవిఫణి ట్రస్ట్ బోర్డు సభ్యులు,అబ్బిరెడ్డి సురేష్,ఈ ఓ డి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం... రమణీయం...
# సీతారాముల కళ్యాణం



**రాజానగరం మార్చి 30 (ప్రభాత వార్త)** : శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.పాలచర్ల,కానవరం గ్రామలలో శ్రీరామాలయ ఆవరణలలో సీతారాముల కళ్యాణంను వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు.రాములోరి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాలచర్ల గ్రామంలో ఆర్యవైశ్య సంఘ పొలిటికల్ కమిటీ చైర్మన్ నాళం రోశయ్య సతీమణి కృష్ణ వీర సుబ్బలక్ష్మి దంపతులు,కానవరం గ్రామము సీతారామ లయంలో పంత్రవహి భాస్కరరావు అధ్వర్యంలో తాడిమల రాజ కిషోర్ ఉమాదేవి దంపతులు, వాడ్రేవు సోమరాజు దంపతులు,వారి కుమారుల దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భాస్కర రావు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీరామ నవమి పర్వదినం పుష్కరించుకుని గ్రామస్తులతో కలిసి ఎంతో వైభవంగా సీతారాముల కల్యాణం నిర్వహించడం జరుతుందన్నారు.శ్రీ రాముడు నడియాడిన భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఏదయితే విగ్రహాలు ఉన్నాయో అదే మాదిరి విగ్రహాలను ఈ ఆలయం లో ప్రతిష్టించడం జరిగిందని అదే ఈ ఆలయ ప్రత్యేకతన్నారు శ్రీరామనవమి వేడుకలకు ఈ ఆలయం పెట్టింది పేరని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఎందరో భక్తులు ఇక్కడికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురోగ్యా లతో ఉండాలని మనసారా కోరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్. లక్ష్మణారావు,గంగిశెట్టి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర కూటంలో
# భారీ అన్నదానం

### ఘనంగా సీతారాముల కళ్యాణం

**శంకవరం మార్చి 30 ప్రభాతవార్త** : శ్రీరామనవని పురస్కరించుకుని మండలంలోని వజ్ర కోటం గ్రామంలో భారీ అన్నదానం నిర్వహించారు. సీతరాముల కల్యాణ వేడుకను వేద పండితులు మంత్రోచ్చారణలు మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామంలో గల రామాలయం లో సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల నుంచి కీర్తి రాము వరలక్ష్మి దంపతులచే కల్యాణ వేడుక నిర్వహించారు శ్రీ భద్రాచలం సీతారాముల కళ్యాణాన్ని అనుసరిస్తూ వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.



కల్యాణం కమనీయం రమణీయం గా అత్యంత వైభవంగా సాగింది. ముందుగా మేళ తాళాల మధ్య స్వామివారి ఊరేగింపు కళ్యాణం వేడుక గా నిర్వహించారు. అనంతరం భక్తులకు రక రకాల ప్రసాదాలతో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు, జిల్లా టిడిపి నాయకులు పర్వత సురేష్ రాష్ట్ర టి ఎన్ ట యు సి ఉపాధ్యక్షులు వెన్న శివ జలగంపల ప్రభాకర్ ఏళ్ల జగదీష్ కొమ్ముల కన్నబాబు మాజీ సర్పంచ్ కీర్తి సుభాష్ తో పాటు పలువురు ప్రముఖులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కన్నుల పండువగా
# సీతారాముల కళ్యాణం

**అంబాజీపేట, మార్చి 30, ప్రభాతవార్త** : అన్ని యుగాలకు ఆదర్శ ప్రాయుడిగా శ్రీరామచంద్రుడ్ని కొలుస్తామని, అందుకు ఆయన గుణశీలాలే కారణమని పలువురు వేద పండితులు పేర్కొన్నారు. మండలంలో శ్రీ సీతారామకళ్యాణ మహోత్సవ వేడుక గురువారం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణ మహోత్సవాలు ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులకు పానక ప్రసాదాలు, అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. అంబాజీపేట,మాచవరం, పక్షులరావిచెట్టు, కుమ్మరిపాలెం, గంగలకుర్రు మలుపులోని మట్టపర్తివారిపాలెం, కొర్లపాటివారిపాలెం, కె. పెదపూడి, పుల్లేటికుర్రు, ఇరుసుమండ, ముక్కామల, వక్కలంక, కముజువారిలంక, పసుపల్లి, మొసలపల్లి, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం,ఇసుకపూడి, చిరతపూడి, నందంపూడి, తొండవరం, వాకలగరువు గ్రామాల్లో



సీతారామాంజనేయస్వామి విగ్రహాలను నూతన రంగులతోను, పూలమాలలతోనూ, పట్టువస్త్రాలతో అలంకరించి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపారు.



## భక్తి శ్రద్ధలతో శ్రీ సీతారాముల
# కళ్యాణ మహోత్సవం

**రావులపాలెం, మార్చి 30 (ప్రభాతవార్త)** : శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వాడ వాడలా సీతారామ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రావులపాలెం మందలపరిధిలో గల ఈతకోట, రావులపాలెం, రావులపాడు, గోపాలపురం, ఊబలంక, దేవరపల్లి, పొడగట్లపల్లితో పాటుగా ఏడు గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. సీత రామచంద్ర మూర్తి కళ్యాణం జరిపిస్తున్న వేద పండితులు మాట్లాడుతూ శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారు అని శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు. లోకకళ్యాణం కోసం భగవంతుడు శ్రీరాముని రూపంలో మానవ జన్మ పొందారని, యావత్తు మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయమనికొనియాడారు, శ్రీరామచంద్రుని ఆశీస్సులు యావత్తు మానవాళికి ఎల్లవేళలా తోడుండాలని అన్నారు. అలాగే పప్పు బెల్లాలతో పాటు ప్రతి ఆలయం వద్ద బెల్లంతో తయారుచేసిన పానకాన్ని భక్తులకు అందజేశారు. స్వామి వారిని దర్శించుకునేందుకు ఆలయాల వద్ద తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తారు. ఆలయాల వద్ద భారీ స్థాయిలో అన్నసంతర్పణ నిర్వహించారు.

## ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు



**కొత్తపేట(ప్రభాత వార్త) మార్చి 30** : శ్రీరామనవమి సందర్భంగా కొత్తపేట శ్రీరామ నగర్ కోదండ రామలయం వద్ద ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. మామిడి శెట్టి సోమరాజు, మామిడి శెట్టి రామకృష్ణ, మామిడి శెట్టి గోవిందు సోదరుల ఆధ్వర్యంలో శ్రీరాముల కళ్యాణం వైభవంగా జరిపించారు. మామిడి శెట్టి బ్రదర్స్ అధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. సుమారు 5000 మంది భక్తులు అన్న సమారాధన ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాలలో కోలాటం నృత్యం భక్తులను విశేషంగా ఆకర్షించాయి. వేదపండితులు మంత్రోచ్చరణలో రాములు వారి దివ్య కల్యాణ మహోత్సవం కల్యాణమహోత్సవం జరిగింది.

**బండారు దంపతులు**..వాడపాలెం గ్రామం శ్రీరామనవమిని పురష్కరించుకుని పాత రామాలయంలో ఆదర్శ దంపతుల ఆ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కమలారాణి దంపతులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**యానాం మార్చి 30,ప్రభాత వార్త**: యానం లో గురువారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకాలపేట గ్రామంలో కొలువైన శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో 76 శ్రీరామనవమి ఉత్సవాల్లో



భాగంగా స్వామివారి కల్యాణమహోత్సవం వైభవంగా నిర్వహించారు. దంగుడుబియ్యం నాగేశ్వరరావు. అనసూయాదేవి దంపతులు కుమారుడు గణేష్. విరాజపుణ్య దంపతులచే ఆలయ అర్చకులు ఖండవిల్లి జనార్ధానాచార్యులు ఆద్వర్యంలో రాకుదుటి శ్రీనివాసా చార్యుల వేదమంత్రోచ్చరణలతో ఆగమశాస్త్ర ప్రకారం శ్రీకోదండరామస్వామివారి కల్యాణం జరిగింది. అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం జరిగింది. అదేవిధంగా స్థానిక పిల్లారాయ వీధిలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీరామాలయంలో అన్నసమారాధనకు బారీగా భక్తులు తరలివచ్చారు. చింతావారివీధిలోని కోదండరామాలయంలోను, అగ్రహారంలోని అతిపెద్ద రామాయంలోను. అంబేడ్కర్ నగర్, దోబీవీధి. కామిశెట్టివారివీధి, దరియాలతిప్ప, మెట్టకూరు తదితర ప్రాంతాల్లో శ్రీరామనవమివేడుకలు ఘనంగా నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

**అడ్డతీగల, మార్చి30, ప్రభాత వార్త** : అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది.గురువారం ఏలేశ్వరం నుండి వై.రామవరం వేళ్ళే బస్ తిమ్మాపురం బస్ కాంప్లెక్స్ వద్ద ప్రయాణికులను



దింపేందుకు ఆగినట్లు సమాచారం. మృతురాలు రాఘవమ్మ రోడ్డు వైపు నుంచి అవతల వైపుకు దాటుతుండుగా బస్సు ఆమెపైకి దూసుకెల్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందింది. అడ్డతీగల ఎస్సై అప్పలరాజు సంఘటన స్థలం చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. శవ పంచనామా నిమిత్తం అడ్డతీగల పి హెచ్ కి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులు అందజేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అప్పలరాజు తెలిపారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# సహజంగానే సౌందర్యం !

చర్మసౌందర్యాన్ని కేశ సంపదను కాపాడుకోవడానికి మార్కెట్లో దొరికే పలు రకాల ఉత్పత్తులను వాడటానికి నేటి యువత అధిక ప్రాధాన్యమిస్తోంది. కానీ వీటివల్ల ఒక్కోసారి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. కాబట్టి ఇలా కాకుండా మన పూర్వీకులు ఉపయోగించిన కొన్ని సహజసిద్ధమైన సౌందర్య ఉత్పత్తులను వినియోగిస్తే అపురూప సౌందర్య రాశిగా మెరిసిపోవచ్చు. అలాంటి కొన్ని పదార్థాలు, అవి కలిగించే ప్రయోజనాలు.. మొదలైన అంశాల గురించి తెలుసుకుందాం..



**పసుపు....** పసుపు మేనిఛాయను పెంచడంతో పాటు అవాంఛిత రోమాలను సైతం తగ్గిస్తుంది. ఇది చర్మంపై ముడతలను నివారిస్తుంది. దీనికోసం కొద్దిగా బియ్యప్పిండిలో పచ్చిపాలు, టొమాటో రసం కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. దీనికి కొద్దిగా పసుపుని కూడా జత చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పూర్తిగా అరిన తర్వాత శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

**తులసి....** అటు ఆధ్యాత్మిక పరంగా.. ఇటు ఆరోగ్యపరంగా భారతీయులు తులసికిచ్చే ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. ఇది అందం విషయంలోనూ ఎంతో మేలు చేస్తుంది. దీనిలోని ఔషధ గుణాలు మొటిమలను నివారించి చర్మాన్ని మృదువుగా, సున్నితంగా మారేలా చేస్తాయి. కొన్ని తులసి ఆకులను తీసుకొని మెత్తగా చేసుకోవాలి. దీనికి కొద్దిగా పాలు కలిపి ముఖానికి అప్లై చేసుకొని ఆరిన తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇది మెటిమలను నివారించి చర్మ సంరక్షణకు తోడ్పడుతుంది.



**ఉసిరి....** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే ఉసిరి చర్మంపై చేరిన బ్యాక్టీరియాను నశింపచేస్తుంది. ప్రత్యేకించి కేశసంరక్షణ విషయంలో దాని ప్రాధాన్యం ఎనలేనిది. ఇది కుదుళ్లను దృఢంగా చేసి పొడవుగా అయ్యేలా చేస్తుంది. అంతేకాకుండా తెల్ల జుట్టు రాకుండా నివారిస్తుంది. రెండు చెంచాల ఉసిరి రసాన్ని తీసుకొని అంతే మోతాదులో నిమ్మరసానికి జతచేయాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు అప్లై చేసి పూర్తిగా అరనివ్వాలి. ఆ తర్వాత వేడినీళ్లతో తలస్నానం చేస్తే సరిపోతుంది.



**కుంకుమ పువ్వు ...** ప్రాచీన కాలం నుంచి భారతీయులు పాటించే సౌందర్య చిట్కాల్లో కుంకుమ పువ్వుకి విశిష్టమైన స్థానం ఉంది.



- రాత్రిపూట పాలల్లో కుంకుమ పువ్వును నానబెట్టి మరుసటి రోజు మెత్తగా చేసి ట్యాన్ ఉన్నచోట రాసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.
- పాలల్లో కొద్దిగా కుంకుమ పువ్వు వేసి ముప్పై నిమిషాల పాటు నాననిచ్చి దానిలో రెండు చెంచాల గంధం పొటిని కలపాలి. దాన్ని ముఖానికి అప్లై చేసుకొని ఇరవై నిమిషాల తర్వాత కడిగేస్తే మెరిసే చర్మం సొంతమవుతుంది. అయితే ఇవన్నీ సహజసిద్ధమైన పదార్థాలే అయినప్పటికీ ఒక్కోసారి కొంతమందికి పడకపోవచ్చు. ఈ క్రమంలో వీటిని ఉపయోగించే ముందు చర్మతత్వాన్ని బట్టి అవసరమైతే వ్యక్తిగత సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# మెదడు పనితీరు మెరుగ్గా ..

**తానెంతగానో ప్రేమించే తండ్రి చివరి రోజుల్లో కుటుంబంలో ఎవరినీ గుర్తుపట్టకుండా మరణించడం ఆమెను కదిలించింది. ఈ పరిస్థితికి కారణం అల్జీమర్స్. తన తండ్రిలా మరెవరూ కాకూడదనుకొంది. ఈ పరిస్థితికి కారణం అల్జీమర్స్ తన తండ్రిలా మరెవరూ కాకూడదనుకొంది. అందరిలో ఈ వ్యాధిపట్ల అవగాహనతోపాటు మెదడు పనితీరును మెరుగ్గా ఉంచుకొనే విధానాలను నేర్పుతున్నారు జ్యోతి గాంధీ.**



డిమెన్షియా, అల్జీమర్స్ వంటి వ్యాధులు మెదడు పనితీరును క్షీణింపచేస్తాయి. ఈ సమస్యలున్న వారికి తమ ఎదుట ఏం జరుగుతోందనేది అవగాహన ఉండదు. జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అత్యంత సన్నిహితులనూ మర్చిపోతుంటారు. ఏళ్ల తరబడి ఉన్న జ్ఞాపకాలు దూరమవుతాయి. ప్రస్తుతం 44 లక్షలమంది ఈ సమస్యకు గురైనవారిలో ఉండగా, మరో 28 సంవత్సరాలకు ఈ సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది. ఈ అంశాలే జ్యోతిని కలవరపరిచాయి.

**బ్రెయిన్ జిమ్..** మానసికారోగ్యంపై చాలామందికి అవగాహన లేకపోవడంతో ఈ తరహా అనారోగ్యాలు మరింత వేగంగా పెరుగుతున్నాయంటారు జ్యోతి. మెదడుకు నిత్యం ఉత్తేజ పరిచే వ్యాయామాలివ్వాలి. లేదంటే దాని పనితీరు క్రమేపీ కుంటుపడుతుంది. దీన్నొక సాధనగా అందరూ పాటించాలి. ఈ రకమైన అనారోగ్యాలపై అందరిలో అవగాహన కల్పించాలి. మెదడుకు వ్యాయామాలు నేర్పించాలి. ఈ రెండు అంశాలే నా లక్ష్యాలు. నాన్న అల్జీమర్‌కు గురై, మా అందరినీ మర్చిపోయారు. ఆయన మెదడు నుంచి తుడిచిపెట్టినట్లు అన్నీ పోయాయి. ఆ తర్వాత తను మాకు శాశ్వతంగా దూరమయ్యారు. తట్టుకోలేకపోయా. ఈ తరహా సమస్యను ముందుగానే గుర్తించలేకపోతున్నారు. అసలెందుకిలా జరుగుతోంది. ఎలా జరుగుతోందనేదానికి కారణాలు. తెలుసుకోవాలనిపించింది. అల్జీమర్స్‌పై పరిశోధన ప్రారంభించా. దీనికి సంబంధించిన కొన్ని కోర్సులను పూర్తి చేసిన తర్వాత ఈ వ్యాధి గురించి అవగాహన వచ్చింది. నేను తెలుసుకున్న వివరాలను అందరికీ చెప్పాలనుకున్నా. అలా 2019లో 'బ్రెయిన్ జిమ్' ప్రారంభించా. వెబినార్స్, కన్సల్టేషన్ల ద్వారా అందరికీ అల్జీమర్ గురించి వివరిస్తున్నా. ఇప్పటివరకు దాదాపు 45వేలమందికి దీని గురించి పాఠాలు చెప్పగలిగా. కొన్నిచోట్ల నేను మాట్లాడే అంశానికి ప్రాముఖ్యతనిచ్చేవారు కాదు. దీని గురించి మాట్లాడటానికి ఆసక్తి చూపేవారు కాదు. మరికొందరైతే తమకెటువంటి చెడు అలవాట్లు లేవు. మెరుగైన జీవనశైలి అనుసరిస్తున్నాం. కాబట్టీ అల్జీమర్స్ వంటివి తమకు రావనే అపోహాలో ఉండేవారు. శారీరకారోగ్యానికి సంబంధించిది కాదు. మానసికారోగ్యానికి సంబధించింది. ఆందోళన, ఒత్తిడి ఎక్కువైనప్పుడు ఎప్పుడైనా ఈ వ్యాధి వచ్చే అవకాశాలెక్కువగా ఉంటాయి' అంటారామె.

**సవాళ్లు.....** కార్పొరేట్ కార్యాలయాలకు, పాఠశాలలకెళ్లి అల్జీమర్స్‌పై అవగాహన కలిగించి, మెదడుకు సంబంధించిన వ్యాయామాలను వివరించేవారీమె. మానిసికంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పేవారు. అయితే కొవిడ్ తర్వాత అన్నీ మూతబడటంతో ఈ అవగాహనా కార్యక్రమాల నిర్వహణ వీలుకాలేదు. అంతేకాదు. కొవిడ్ చాలామందిలో మానసికాందోళన పెంచింది. దాంతో గూగుల్ మీట్‌ను వేదికగా చేసుకొని ఆన్‌లైన్‌లో అవగాహన కల్పించారు. ప్రస్తుతం పాఠశాలలు, కార్యాలయాల్లో బ్రెయిన్ జిమ్ తరగతులు నిర్వహిస్తూనే, మరోవైపు 'టీచ్ ది ట్రైనర్స్' పేరుతో కోర్సు ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా దీనిద్వారా ఒక అతిపెద్ద బృందాన్ని తయారుచేస్తున్నారీమె మానసికారోగ్యం ప్రాముఖ్యతపై ఈ బృందసభ్యులంతా బ్లాగర్స్, యూట్యూబర్స్‌గా అందరిలోనూ అవగాహన కలిగించడానికి కృషి చేస్తున్నారు. ❑

# మ్యాగీ వడ..

**మ్యాటీ అంటే ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. రెగ్యులర్‌గా న్యూడుల్స్ కాకుండా మ్యాగీతో వడ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం..**

**కావాల్సినవి :** మ్యాగీ-3 (రెండున్నర స్లైస్‌లను ముందుగానే ఉడికించి, నీళ్లు వడకట్టి పక్కన పెట్టుకోవాలి. మిగిలింది చిన్న చిన్న ముక్కల్లా చేసుకుని పక్కన పెట్టుకోవాలి) క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము-పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తురుము, ఉల్లిపాయ ముక్కలు-కొన్ని చొప్పున. కారం, పసుపు, గరం మసాలా-1 టీస్పూచొప్పున, పెరుగు - ఒక టేబుల్ స్పూన్, మొక్కజొన్న పిండి-2 టేబుల్ స్పూన్లు, మైదాపిండి- 4 లేదా 5 టేబుల్ స్పూన్లు (నీళ్లపోసి.. తోపులా చేసుకోవాలి'), నూనె- డీప్ ఫ్రైకి సరిపడా.



**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకోవాలి. అందులో ఉడికిన మ్యాగీ (చల్లారిన తర్వాత), క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, పచ్చిమిర్చి ముక్కలు, మొక్కజొన్న పిండి, కొత్తిమీర తురుము, ఉల్లిపాయ, ముక్కలు కారం, పసుపు, గరం మసాలా, పెరుగు అన్నీ జోడించి బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. మైదా తోపులో ముంచి, మ్యాగీ ముక్కల్లో దొర్లించి నూనెలో దోరగా వేయించుకోవాలి. ❑

# కార్పొరేట్ నైపుణ్యాలు పెంచుకోవాలి..

విద్యార్థి దశ నుంచి ఒక్కసారే కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెట్టడమంటే కొంత బడుదొడుకులెదురవుతాయి. కార్పొరేట్ సంస్థలో బాధ్యతలు చేపట్టాలంటే కొన్నిరకాల నైపుణ్యాలు తెలుసి ఉండాలి. వీటినే కార్పొరేట్ సర్వైవల్ స్కిల్స్ అంటున్నారు నిపుణులు. కెరియర్‌లోకి అడుగుపెట్టేటప్పుడు తెలియనివారు. గతంలో పరిచయం లేరంటూ ఎదుటపడిన వ్యక్తిలను దాటి ముందుకెళ్లకూడదు. గతంలో ముఖపరిచయం లేని వ్యక్తులతో కూడా మాట కలపడం నేర్చుకోవాలి. ఓ పలకరింపు అవతలివారి గురించి తెలుసుకోవడానికి మార్గం అవుతుంది. తెలియనివారితోనూ సునాయసంగా మాటకలపడం కొత్త సామర్థ్యమే. ప్రాజెక్ట్‌కు సంబంధించి తెలియని వ్యక్తులతో ఏర్పాటు చేసే సమావేశాల్లో ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. కార్పొరేట్ కార్యాలయంలో విధులు నిర్వహించాలంటే చేపట్టాల్సిన బాధ్యతలపై అవగాహన ఉంటే సరిపోదు. సహోద్యోగులతో మెలగడం, ఉన్నతాధికారితో మాట్లాడే విధానంలో మెలకువలు తెలిసుండాలి.



**అనుసంధానం...** ఆఫీస్‌లో సహబృందంతో పరస్పర అనుబంధం. ప్రాజెక్ట్ వివరించడం లాంటివి తేలిక చేస్తుంది. ఒకరినొకరికి పరిచయం చేయడానికి ముందుగా బృందంలో ప్రతి ఒక్కరూ తెలుసుండాలి. ఇలా జరగాలంటే వారితో విడివిడిగా మాట్లాడటానికి ప్రయత్నించాలి. దీంతో ముందుగానే అందరి గురించి వివరాలు తెలుస్తాయి. ఆ తర్వాత బృంద నేతృత్వంలో అందరి మధ్య అనుబంధాన్ని ఏర్పరిచి విజయవంతంగా ప్రాజెక్ట్ పూర్తి చేయించొచ్చు.

**వినాలి..** ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడానికి ప్రయత్నించాలి. అవసరమైతే చర్చించడానికి ఆసక్తి చూపించాలి. స్థాయి ఏదైనా.. విజయం చిన్నదైనా.. పెద్దదైనా.. దానికి కారణమైనవారిని గుర్తించి ప్రశంసించాలి. అవతలివారు అపజయంతో నిరుత్సాహంగా ఉన్నప్పుడు.. మరోసారి ప్రయత్నించమంటూ ప్రోత్సహించాలి. అవసరమైతే సలహా ఇవ్వాలి. అంతేకాదు, ప్రాజెక్ట్ సొంతదైనా.. అనుకున్న సమయానికి పూర్తి చేయలేకపోయినా, దానిపై సరైన అవగాహన లేకపోయినా సహాయం అడగడానికి వెనకాడొద్దు. ❑

# పిల్లలకు ఇవి చెబుతున్నారా ?

**నచ్చినవి చేసి పెట్టడం, అడగకుండానే అన్నీ సమకూర్చడం అంతెందుకు తప్పు చేసినప్పుడు వేసే దెబ్బ.. ప్రతిదీ మనం పిల్లలపై చూపే ప్రేమే! కానీ ఈ తరం చిన్నారులకు ఈ తరహా ప్రేమ అర్థమవుతుందా? అందుకే చూపడం కాదు.. మాటల్లో చెప్పమంటున్నారు నిపుణులు.**



- బోసినవ్వుల నుంచి వాళ్లు చెప్పే కబుర్ల వరకు ప్రతీదీ అపురూపంమే ! అది మన మనసులో అనుకుంటే సరిపోదు. ' నా జీవితంలో సంతోషం నింపావు. నా బంగారు కొండవి' అంటూ చెప్పేయండి వాళ్ల సంబరం మీకే అర్థమవుతుంది. అర్థం చేసుకునే వయసు లేకపోయినా 'అమ్మ ఆనందుగా' ఉన్నదైనా తెలుస్తుంది.
- మనం కోపంగా ఉన్నప్పుడు చుట్టేసుకోవడం. పనిలో సాయం చేయడం.. ఇవీ వాళ్ల ప్రేమను మీకు చేపే మార్గాలే. చెప్పిన మాట విన్నా.. బుద్ధిగా నడుచుకున్నా మెచ్చుకోండి. భవిష్యత్తులో మెప్పు కోసమైనా కొనసాగిస్తారు. స్నేహతులొచ్చినప్పుడు వాళ్ల పిల్లలను పొగడటం.. మనవాళ్ల తప్పులు ఎంచడం చేస్తుంటాం కదా! అలా చేయకుండా వాళ్ల నైపుణ్యాలు, అర్థం చేసుకునే తీరు వంటివి చెప్పండి. ఇవీ వాళ్లను మంచి మార్గంలో నడిచేలా చేసేవే.
- . మౌనంగా చేసుకుంటూ వెళ్లడం కాదు. 'చూడు.. నీకిది ఇష్టమని గుర్తుంచుకొని మరీ తెచ్చా. నువ్వుంటే నాకు చాలా ఇష్టం. అందుకే నీతోనే ఉండాలని ఆడుతోంటే చూడటానికి వచ్చా' అంటూ ప్రేమని మాటల్లో చెప్పండి. భద్రతే కాదు. అన్నీ మనసు విప్పి పంచుకోవడమూ అలవాటు చేసిన వారవుతారు.
- చిన్నగా ఉన్నప్పుడు బుగ్గలు గిల్లి ముద్దు చేయడం, ఆడటం లాంటివి చేస్తాం. పెద్దయ్యాక ప్రేమగా దగ్గర కూర్చోబెట్టుకొని మాట్లాడటమే మనేస్తాం. పెద్దవాడివయ్యావ్, ఇంకా చిన్నపిల్లవా అని మనం అన్నా.. చిన్నగా ఉన్నప్పుడే ప్రేమ, పెద్దయ్యాక అమ్మానాన్నలకు నచ్చం అనే అభిప్రాయానికి వస్తారట. రూపురేకలపైనా అసంతృప్తి ఏర్పడుతుందట అప్పుడప్పుడైనా మెచ్చుకుంటూ ఉండటం మరవొద్దు. ❑

## చెలి చిట్కా

బొద్దింకలు, పురుగులు తిరిగే చోట లవంగాలను ఉంచితే.. అవి దూరమవుతాయి.



# క్యాన్సర్లకు అవీ కారణమే !

క్యాన్సర్ రోగుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం అల్ట్రా ప్రాసెస్ట్ ఫుడ్స్‌ను ఎక్కువగా తీసుకోవడమే అని ఇంపీరియల్ కాలేజ్ ఆప్ లండన్‌కు చెందిన పరిశోధకులు చెబుతున్నారు. ఇందుకోసం వీళ్ల లండన్‌లో రెండు లక్షల మందిని పరిశీలించినప్పుడు-వాళ్ల తీసుకునే ప్రాసెస్డ్ పదార్థాలకీ క్యాన్సర్‌కీ సంబంధం ఉన్నట్లు గుర్తించారు. ప్యాకింగ్ పదార్థాల్లో వాడే ప్రిజర్వేటివ్‌లూ రంగులూ ఫ్లేవర్లూ అన్నీ కలిసి క్యాన్సర్‌కి కారణమవుతున్నాయట. ముఖ్యంగా వీటిల్లో ఉప్పు, పంచదార, కొవ్వులు వంటివి ఎక్కువ ఉంటున్నాయట. అంతేకాదు, ప్యాకేజింగ్‌లోని మైక్రోప్లాస్టిక్ క్యాన్సర్ల సంఖ్య పెరుగుతున్నట్లు గుర్తించారు. అంతేకాదు. అధిక ఉష్ణోగ్రత వద్ద ఉడికించిన ఆహారపదార్థాల వల్ల కూడా అండాశయ, ఎండోమెట్రియల్ క్యాన్సర్లు వస్తున్నట్లు తేలింది. దీనికితోడు ఇవి ఎక్కువగా తినేవాళ్లు ఆరోగ్య కరమైన గింజలూ పండ్లూ పప్పు ధాన్యాలూ తక్కువగా తింటున్నారు. మొత్తంగా ప్రాసెస్డ్‌ఫుడ్స్ ఎంత ఎక్కువ తింటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం అంతగా పెరుగుతుంది అంటున్నారు సదరు పరిశోధకులు. ❑





# సోదరుల అనుబంధం..



మనమంతా అపురూపంగా భావించే రామాయణంలో మూడు తెగల సోదరులు కనిపిస్తారు. శ్రీరామ సోదరులది ఆదర్శ అనుబంధం. తండ్రి ఆనతి మేరకు రాముడు ఆడవులకెళ్లాడు. తోడుగా లక్ష్మణుడు వస్తానంటే తల్లిదండ్రుల సేవచేస్తూ భరతుడికి రాజ్యపాలనలో సహకరించమన్నాడు. కానీ తానూ వెంట వెళ్లి అన్నావదినలను తల్లిదండ్రుల కంటే మిన్నగా ఆరాధించాడు సౌమిత్రి. అడవిలో సీతాపహరణం జరిగింది. ఆమె వదిలేసిన ఆభరణాలను హనుమంతుడు చూపించబోతే రాముడు వాటిని చూడలేక తమ్ముణ్ణి చూడమన్నాడు. లక్ష్మణుడు కాలి అందెలను మాత్రమే గుర్తించాడు. నిత్యం సీతమ్మకు పాదాభివందనం చేస్తాడు కనుక అవి మాత్రమే సుపరిచతం. రామ, భరతుల అనుబంధమూ స్ఫూర్తిదాయకమే. ఒకసారి భరతుడి విషయంలో లక్ష్మణుడు ఆవేశపడగా భరతుడి మంచితనాన్ని గుర్తుచేసి నచ్చజెప్పాడు. అది అపార సోదరప్రేమ. రామరావణ యుద్ధం ముగిసిన తర్వాత హనుమను ఆలింగనం చేసుకుని 'హనుమా! నా హృదయంలో భరతుడికి ఏ స్థానం ఉందో నీకూ అదే స్థానం ఉంది' అన్నాడు రాముడు. దీన్ని బట్టి రాముడు లక్ష్మణుడి కంటే భరతుణ్ణే ఎక్కువగా ప్రేమించాడని అర్థమౌతుంది. రామపాదుకలకు పట్టాభిషేకం చేసి వాటినే రాజుగా భావించి పాలన సాగించాడు భరతుడు. కలలో కూడా తాను రాజునని భావించలేదు. వాళ్లది ఆదర్శ భ్రాతృప్రేమ. వాలి సుగ్రీవులు దీనికి భిన్నమైన సోదరులు. సుగ్రీవుడి భార్యను అపహరించాడు వాలి. ఒకరినొకరు చంపుకోవాలన్నంత సోదరద్వేషం వీరిది. రావణ, విభీషణ, కుంభకర్ణులది శ్రేయాదాయక ప్రేమ. విభీషణుడు రావణుడి శ్రేయస్సు కోరి సీతను రాముడికి అప్పజెప్పమన్నాడు. అది రుచించక రాజ్యబహిష్కరణ చేశాడు. ధర్మరక్షణకై రావణుడి మరణ రహస్యం రాముడికి వెల్లడించాడు విభీషణుడు. రావణ సంహారం జరిగింది. ఇలా మూడు తెగల అన్నదమ్ముల అనుబంధాలను రామాయణంలో చూడవచ్చు. ❑



ఆధ్యాత్మికం

# మొక్కలనూ ప్రేమగా..

పిల్లలనే కాదు. మొక్కలనూ ప్రేమగా పెంచాలంటున్నారు నిపుణులు. ఆరోగ్యంతోపాటు మనసుకు సాంత్వన కలిగించే ఇండోర్ మొక్కలను పెంచడానికి ఇప్పుడు హ్యాంగింగ్ ప్లాంటర్స్ వస్తున్నాయి. అవేంటో చూద్దాం. మొక్కల పెంపకం మనసుకు హత్తుకొనే అభిరుచిలాంటిది. అందుకే గుండెలకు దగ్గరగా ఉండేలా తొట్టెల తయారీ ఈ ప్లాంటర్స్‌లో కనిపిస్తుంది. స్నేహానికి ప్రతీకగా ఉండే టెడ్డీబేర్ చేతుల్లో తొట్టె కలిసి ఉంటుంది. ఇందులో మట్టి నింపి ఇండోర్‌ప్లాంట్ పెంచాలి. చూడముచ్చటగా ఉండే ఈ తొట్టెను ఇంట్లో ఏ గదిలోనైనా టేబుల్‌పై ఉంచితే చాలు. ఆ గదంతా ప్రేమతో నిండినట్లు అనిపిస్తుంది. ఒకరికొకరుగా.. తల్లిదండ్రుల ప్రేమను ఆస్వాదిస్తూ పెరిగే పిల్లల్లా ఇరువురి చేతుల మధ్య గాజుతొట్టె అమర్చడం చూడటానికి ప్రత్యేకంగా ఉంటుంది. ఇందులో నీటిని నింపి మనీప్లాంట్ వంటి మొక్కను పెంచాలి. రీడింగ్ టేబుల్ లేదా పడకగదిలో కిటికీకెదురుగా ఎండపడేలా టీపాయిపై ఉంచితే చాలు. ఇరువురి చేతుల్లో ఈ మొక్క ప్రేమతో పెరిగే చిన్నారిలా అనిపించి మనసుకు ఆహ్లాదాన్ని అందిస్తుంది. సంతోషంతో.. లాఫింగ్‌బుద్ధను పోలి ఉండే ఈ బొమ్మ చేతుల్లో తొట్టె అపురూపంగా కనిపిస్తుంది. ఏదైనా ఇండోర్‌ప్లాంట్‌ను ఇందులో పెట్టి గది మధ్యలో టీపాయిపై ఉంచి చూడండి. ఇల్లంతా సంతోషంతోపాటు సానుకూలత నిండినట్లు ఉంటుంది. ❑



# వంటింట్లో జాగ్రత్తలు

- వంటింటి తలుపు, కిటికీలు వీలైనంత ఎక్కువసేపు తెరిచి ఉంచి గాలీ వెలుతురూ లోనికి ప్రసరించేట్లు చూడండి. లేదంటే బొద్దింకల్లాంటి జీవాలను అవాసమవుతుంది. చెద పురుగు చేరే అవకాశమూ ఉంది.
- వంట నూనెల వల్ల ఏర్పడే జిడ్డు కారణంగా వంటింట్లో దుమ్ము పేరుకుపోతుంది. ఎప్పటికప్పుడు శుభ్రపరచకుంటే ఆనక ఆ మురికి వదిలించడం కష్టమే.
- సామను పెట్టే కప్‌బోర్డ్స్‌లో, వంట గట్టు కింది భాగంలో,సింక్ మూలల్లో తడి చేరకుండా, దుమ్మూ బూజూ పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయండి. లేదంటే క్రిమి కీటకాలూ చేరతాయి.
- సింక్ మూలల్లో, అరల్లో నీటి చెమ్మ ఉందేమో గమనించుకోండి. మూలల్లో సిలికా జెల్ ప్యాకెట్లు ఉంచండి. బొగ్గు ముక్కలను చిన్న మూటలా కట్టి ఉంచినా ఫలితం ఉంటుంది.
- ఖాళీ అయిన పాత్రలను సింక్‌లో నిలవ ఉంచితే అపరిశుభ్రంగా కనిపించడమే కాదు, బొద్దింకలూ వస్తాయి. ఎప్పటికప్పుడు శుభ్రపరిచి తడి లేకుండా ఆరబెట్టేయండి. ఈ మాత్రం సూత్రాలు పాటిస్తే ఇక వంటిల్లు హాయిగా ఉండటం తథ్యం. ❑



# చంద్రబోస్‌పై 'మెగా' ఆసక్తికర పోస్ట్

ఆస్కార్ అవార్డు గ్రహీత సినీ గేయరచయిత చంద్రబోస్‌పై మెగాస్టార్ చిరంజీవి ఆసక్తికర పోస్ట్ ఇపుడు వైరల్‌గా మారింది.. ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో రాసిన నాటు నాటు పాటకు గాను చంద్రబోస్ ఆస్కార్ అవార్డు అందుకున్న సంగతి విదితమే.. 95 ఏళ్లలో ఆస్కార్ అవార్డు వేదికపై తెలుగు పదాలతో మీరు అందించిన అద్భుతమైన అనుభూతి.. మీ ద్వారా ఆ క్షణాలను పొందటం ఆనందంగా ఉంది.. ఆస్కార్‌కు 95కి విజయవంతమైన మార్చ్ తర్వాత ఇంటికి స్వాగతం పలుకుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.






## నేటి నుంచి ఫైట్ సీక్వెన్స్!

స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో యంగ్‌టైగర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ ఎన్టీఆర్ 30.. ఈచిత్రానికి ఇంకా టైటిల్‌ను ఖరారు చేయాల్సి ఉంది.. ఇటీవల పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. హీరో ఎన్టీఆర్, డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో జనతా గ్యారేజ్ తర్వాత వస్తున్న చిత్రమిది.. దీంతో భారీ అంచనాలు నెలకొన్నా యి..ఈచిత్రంలో స్టంట్స్, మరియు విజువల్ ఎఫెక్ట్స్ నిర్వహించటానికి హాలీవుడ్ నుంచి కొంత మంది ప్రముఖ సాంకేతిక నిపుణులను టీం తీసుకుంది.. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఫైట్ సీక్వెన్స్‌తో శుక్రవారం షూటింగ్ ప్రారంభం కానుందని తెలిసింది.. బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాపలై హరికృష్ణ, మిక్కిలినేని సుధాకర్ నిర్మిస్తున్నారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

## మణిరత్నం 'పొన్నియిన్ సెల్వన్2'

ఇండియన్ ఏస్ డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం నిర్మిస్తున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్2.. గతంలో వచ్చిన పొన్నియిన్ సెల్వన్1కి ఇది కొనసాగింపు.. చోళుల గురించి తెలియజేసే సినిమా ఇది.. అత్యద్భుతమైన విజువల్స్‌తో రూపొందింది.. భారీ తారాగణం నటిస్తోంది.. ఏప్రిల్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. తెలుగు, తమిళ,



హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈచిత్రంపై ఉన్న అంచనాలను పెంచేలా తాజాగా ట్రైలర్‌ను శుక్రవారం గురువారం విడుదల చేశారు.. ఇందులో ఐశ్వర్యరాయ్ బచ్చన్, విక్రమ్, జయం రవి, కార్తి, త్రిష, ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్నారు. ఈచిత్రంలో శరత్‌కుమార్, ప్రభు, లాల్, కిశోర్, అశ్విన్ కాకమాను,. ఐశ్వర్యలక్ష్మి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.. చెన్నైలో ట్రైలర్‌తోపాటు ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నటీనటులు సహా యూనిట్ మొత్తం పాల్గొన్నారు.. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది..

## 'నారాయణ అండ్ కో' టీజర్



యంగ్ హీరో సుధాకర్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారాయణ అండ్ కో.. ఇటీవలే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.. చిన్న పాపిశెట్టి దర్శకత్వం వహి స్తున్నారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్ తో కలిసి సుధాకర్ కూడా ఈచిత్రా న్ని నిర్మిస్తున్నారు. తాజాగా టీజర్‌ను ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల విడుదల చేశారు. టీజర్ నారాయణ, అతని తిక్కల్ ఫ్యామిలీని పరిచయం చేస్తుంది.. నారాయణ ఒక సాధారణ మధ్య తరగతి వ్యక్తి.. అతని భార్య ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతుంది.. అతని పెద్దకొడుకు బెట్టింగ్‌పై ఆసక్తి చూపుతుండగా, అతని చిన్న కొడుకు ఫొటోగ్రాఫర్ కావాలను కుంటున్నాడు.. ఒక యువకుడు ఒక స్థానిక డాన్, రాజకీయ నాయకుడు కావాలని అనుకుంటారు. కొందరు బక్రాల కోసం వెదుకు తుండగా నారాయణ కుటుంబాన్ని ట్రాప్ చేస్తారు. ఇది కామెడీ ఆఫ్ ఎంట్రీని జనరేట్ చేస్తుంది.. సుధాకర్ కోమాకుల మాట్లాడుతూ, ఈచిత్రంలో ఒక నిర్మాతగా ఉన్నానని అన్నారు.. దర్శకుడు చాలా మంచి కథతో వచ్చారన్నారు. దేవీ ప్రసాద్, ఆమనిగార్లు అద్భుతంగా నటించారన్నారు. కార్యక్రమంలో ఆమని, సురేష్ బొబ్బిలి, చిన్నా పాపిశెట్టి మాట్లాడారు

## 'ఏజెంట్ నరసింహా 117'



నవ్యసాయి ఫిల్మ్స్ బ్యానర్‌పై బి.నరసింహారెడ్డి నిర్మించిన చిత్రం ఏజెంట్ నరసింహా 117, తాజాగా తెలుగు ఫిల్మ్‌ఛాంబర్‌లో ప్రీరిలీజ్ ట్రైలర్‌ను తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసి రెడ్డి లాంచ్ చేశారు. అనంతరం సినిమా గురించి మాట్లాడారు.. నరసింహారెడ్డి వ్యయ ప్రయా సలకోర్చి చాలా అద్భుతంగా నిర్మించారని అన్నారు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరు కుంటున్నానని అన్నారు. ఆ తర్వాత టి. ప్రసన్నకుమార్‌రెడ్డి, హీరో కీర్తి కృష్ణ, హిరిహిన్ నిఖిత, మధుబాల మాట్లాడారు. ఈనెల 31న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు..

## 'మధురం' ఫస్ట్‌లుక్ రిలీజ్



శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఉదయ్, వైష్ణవి హీరోహీరోయిన్లుగా ప్రొడ్యూసర్ బంగార్రాజు అలాగే రాజేష్ చికిలే డైరెక్టు చేసిన చిత్రం మధురం.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు విశ్వక్‌సేన్ విడుదల చేశారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. పోస్టర్ చూడటానికి చాలా ప్రామిసింగ్‌గా ఉందన్నారు. ఈచిత్రాన్ని చూడాలని ఆశగా ఎదురుచూస్తున్నానని అన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటు న్నానని అన్నారు. దర్శకుడురాజేష్ మాట్లాడుతూ, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. నిర్మాత బంగార్రాజు మాట్లాడుతూ, మా చిన్న ప్రయత్నాన్ని చాలా పెద్దమనసుతో అడగ్గా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన విశ్వక్‌సేన్‌కు ధన్యవాదాలు అని అన్నారు.

**నాచురల్‌స్టార్ నాని మాసియస్ట్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి.. నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది...శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మించారు. ఈనెల 30 ఈచిత్రం విడుదలైంది.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మాట్లాడారు.**

## నిజాయితీగా తీసిన సినిమా



**దసరా కథ ఆలోచన ఎపుడు వచ్చింది?**

దసరా నేను చిన్నప్పటి నుంచి విన్న కథ.. నిజజీవితంలో జరిగిన ఒక సంఘటనని ఆధారంగా చేసుకుని ఈ కథను రాసుకున్నా. తర్వాత నాని అన్న వచ్చారు. దసరాలో కన్పించే వీర్లపల్లి మా నానమ్మ గారి ఊరు.. నాబాల్యం అక్కడే గడిచింది.. సెలవుల్లో అక్కడే గడిపేవాడిని, ఆ ఊరి ప్రభావం నాపై చాలా ఉంది.. అక్కడ జరిగిన ఓ సంఘటన ఆధారంగా అల్లుకున్న కథ ఇది.. నేను సుధాకర్‌గారికి చెప్పా. అయితే నాని అన్నకు చెప్పమ న్నారు. అలా దసరా కాంబినేషన్ కుదిరింది.

**ఈచిత్రం తెలంగాణ నేపథ్యం. కీర్తి సురేష్‌తో ఆ యాస చెప్పించటం కష్టంగా అన్పించలేదా?**

లేదు.. కీర్తి సురేష్ గారిది సూపర్ బ్రెయిన్ పవర్.. ఏదైనా చెబితే ఐదు నిముషాల్లో పట్టేస్తుంది.. పెద్ద ఒత్తిడి కూడ తీసుకోదు.. ఇంత త్వరగా నేర్చుకుంటుంటే నేనే షాక్ అయ్యా. డబ్బింగ్ కూడ అద్భుతంగా చెప్పింది.

**నాని గెటప్‌కి అల్లు అర్జున్ పుష్ప పాత్ర స్ఫూర్తి ఏమైనా ఉందా?**

లేదండి..2018 దసరా రోజు నాని అన్నకు ఈ కథ చెప్పాను.. అపుడే ఈసినిమా టైటిల్ దసరా అని చెప్పాను.. అప్పటికీ పుష్ప ఫస్ట్‌లుక్ బయటికి రాలేదు.. సుకుమార్‌గారు ఏం చేస్తున్నారో నాకు తెలీదు..లాంగ్ హెయిర్, గెడ్డం పెంచమని నాని అన్నకు చెప్పాను. పుష్ప వచ్చినపుడు ధరణి లుక్‌ని మనం ముందే అనుకున్నాం కదా అని భావించాను. ఈ రెండింటికీ పోటీ పెడతారని మాత్రం అనుకోలేదు.

**మీ గురువు సుకుమార్‌కు సినిమా చూపించారా?**

ఇంకా లేదండి.. ట్రైలర్, టీజర్ చూశారు. ఆయనకి చాలా నచ్చింది

**కొత్త ప్రాజెక్టులు గురించి?**

కొన్ని కథలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం దృష్టి అంతా దసరాపైనే ఉంది.

## దూసుకొస్తున్న 'రామబాణం'

లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్ సినిమాల తర్వాత మాచోస్టార్ గోపీచంద్, టాలెంటెడ్ దర్శకుడు శ్రీవాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్నచిత్రం రామబాణం... ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల భారీస్థాయిలోనిర్మిస్తున్నారు. . ఇందులో గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తున్నారు. ఈచిత్రంలో జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. హిట్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావటంతో రామబాణంపై ప్రేక్షకులుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఫస్ట్‌లుక్



పోస్టర్, గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. శ్రీరామనవమి సందర్భంగా పండుగ శుభాకాంక్షలు చెబుతూ,ఓప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పండుగ వాతావరణాన్ని ప్రతిభింబిం చేలా గుడి ఆవరణలో పంచెకట్లు, నుదుటన బొట్టుతోగోపీచంద్, జగపతిబాబు కన్పించారు.. తెలుగు దనం ఉట్టిపడేలా ఎంతో అందంగా ఉంది.. ఈసందర్భంగా ప్రత్యేక వీడియోను కూడ యూనిట్ విడుదల చేసింది.. ఫ్యామిలీ ఎమోషన్స్‌తోపాటు సామాజిక సందేశం కూడ మిళితమైన బలమైన కథాంశం ఉన్న చిత్రంగా తెలుస్తోంది.. గోపీచంద్‌కు ఇది 30వ సినిమా.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

## విశ్వక్‌సేన్ బర్త్‌డే కానుకగా కొత్త చిత్రం



యువ సంచలనం, మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం21గా ఒక చిత్రం రూపొంద నుంది. ప్రసిద్ధ నిర్మాణ సంస్థ సితార ఎంటం్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మించనుంది.. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయు క్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వెంకట్, గోపీ సహనిర్మాతలు. ప్రతిభ గల దర్శకుడు కృష్ణచైతన్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. హీరోగా విశ్వక్‌సేన్‌కు ఇది 11 వ చిత్రం. తాజాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈచిత్రాన్ని అధికారి కంగా ప్రకటించారు.. ఈసందర్భంగా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈచిత్రం రాజ మండ్రి పరిసరాల్లోని చీకటి సామ్రాజ్యం నేపథ్యంలో రూపొందనున్న పీరియాడిక్ ఫిల్మ్ అని తెలుస్తోంది..పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కబోతున్న ఈ చిత్రం మరో ఘన విజయాన్ని అందుకో వటం ఖాయమని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. కాగా విశ్వక్‌సేన్‌కు యువతలో మంచి క్రేజ్ ఉందనే సంగతి తెలిసిందే. ఇపుడు అగ్రనిర్మాణ సంస్థ బ్యానర్‌లో ఆయన అవకాశం దక్కించు కున్నారు. త్వరలో ఈచిత్రం షూటింగ్

## సుమన్‌చే 'రంగస్వామి' ట్రైలర్

నరసింహాచారి డాక్టర్ సకారం మారుతి, భాస్కరెడ్డి, చిత్రం శ్రీను, మీనాక్షి రెడ్డిన, పల్సర్ బైక్ ఝాన్సీ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం రంగస్వామి. డ్రీమ్ సినిమా పతాకంపై స్వీయ దర్శక,నిర్మాణంలో నరసింహాచారి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇటీవల ఈచిత్రాన్ని సీనియర్‌నటుడు సుమన్ వీక్షించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. యువత డ్రగ్స్ ఉపయోగించినపుడు ఎంత



ఆనందిస్తున్నారో ఆ తర్వాత ఎంతగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో ఇందులో చక్కగా చూపించారని అన్నారు.. యువతకు చక్కటి సందేశాన్ని ఇస్తుందన్నారు. చాలా రోజుల తర్వాత చక్కటి సందేశంతో కూడిన థ్రిల్లర్ చూసిన భావన కల్గిందన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇలాంటి కథలు రావటం ఈ సమాజానికి చాలా అవసరం అన్నారు. కార్యక్రమంలో సకారం మారుతి మాట్లాడుతూ, దర్శకుడు చెప్పింది తాము చేశామని, మా నుంచి

# కన్నుల పండువగా భద్రాద్రి సీతారాముల కల్యాణం

**ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించిన తెలంగాణ మంత్రి ఇంద్రకరణ్**

**తండోపతండాలుగా హాజరైన భక్తులు**

**నేడు పుష్కర పట్టాభిషేకానికి హాజరుకానున్న గవర్నర్ తమిళిసై**

**భద్రాచలం, మార్చి 30, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో దక్షిణఅయోధ్యగా ప్రసిద్ధి గాంచిన భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి శ్రీరామనవమి సందర్భంగా గురువారం జరిగిన శ్రీసీతారాముల కళ్యాణం వైకుంఠాన్ని తలపించింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య మిథిలా స్టేడియం నందు ఏకశిల్పకళాశోభిత మండపంలో జగదాభిరాముని కల్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఉదయం 6 గంటలకు స్వామివారికి తిరువారాధన, సేవాకాలం, తీర్థగోష్టి, 7 గంటలకు శ్రీరామయణ క్రతువు, హవనములు, 8.30 నిమిషాలకు పూర్ణాహుతి కార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను మేళతాళాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణాలు, భక్తుల కోలాహలం నడుమ ఊరేగింపుగా ఆలయం నుండి ప్రత్యేక పల్లకీలో ఆశీనులై బయలుదేరి 10 గంటలకు శ్రీస్వామివారి వివాహ వేదికైన మిథిలా స్టేడియంలోని ఏకశిల్పకల శోభిత మండపానికి వేంచేసారు. శ్రీసీతారాముల వివాహ మహోత్సవం ఆద్యంతం భక్తులు కనురెప్ప వాల్చకుండా వీక్షించి తరించారు. పునర్వసు నక్షత్రం అభిజిత్‌లగ్నంలో జానకీరాముల కల్యాణ క్రతువు కమనీయంగా జరిగింది.

పెండ్లికూతురుగా ముస్తాబైన సీతమ్మ తల్లి మేడలో రాములోరు మంగళసూత్రధారణ చేశారు. ఆ దివ్య క్షణాలను కన్నులారా వీక్షించి భక్తులు తన్మయనంతో మునిగిపోయారు. అఖండ కోటి బ్రహ్మాండనాయకుడి కళ్యాణ వైభవాన్ని కన్నులారా చూసేందుకు భద్రాద్రికి భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. కనివిని ఎరుగని భక్తజనంతో భద్రాద్రి భక్తజనసంద్రంగా మారింది. అదేవిధంగా వేదపండితుల మంత్రోచ్ఛరణాలు, త్రిదండీ చినజీయర్‌స్వామి వారి శ్రీరామభక్తి ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ .. ఈ రోజు నిర్వహించిన మహోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని, ఈ మహోత్సవం 12 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చేదని, అందుకే ఈ మహోత్సవాన్ని వసంతపక్ష పుష్కరోత్సవములుగా పిలువబడుతుందని, అంతేకాకుండా సీతమ్మ తల్లి కూడా త్రేతాయుగంలో ఇదే రోజు జన్మించారని భక్తజనులకు వివరించారు.




కళ్యాణ మండపానికి విచ్చేస్తున్న శ్రీస్వామివారు, పాల్గొన్న హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**పట్టువస్త్రసాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

ప్రభుత్వం తరపున శ్రీసీతారామస్వామి కల్యాణమహోత్సవానికి దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అదేవిధంగా కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తరామదాసు 10వ తరానికి చెందిన వంశస్తులు, తూము నర్సింహదాసు వంశస్తులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులు జైశ్రీరామ్ నినాదాలతో భద్రగిరి మారుమోగింది. భద్రాద్రి శ్రీసీతారాముల ఆలయ ప్రాంగణంలో పాటు భద్రాచల పురవీధులు అన్ని భక్తులకు కిక్కిరిసిపోయింది. భక్తులకు పంపిణీ చేసేందుకు 2 లక్షల ప్యాకెట్ల శ్రీస్వామి వారి తలంబ్రాలను సిద్ధం చేసి 70 ప్రత్యేక కౌంటర్‌లలో పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి శ్రీరామనవమి వేడుకను కన్నులారా వీక్షించడానికి వచ్చిన భక్తులకు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపార సంఘాలు,మహిళా సంఘాలు భద్రాచలం ప్రధాన కూడళ్లలో ఉచిత భోజన వసతి, మజ్జిగ ప్యాకెట్లు, పానకం, పులిహోర, దద్దోజనం, మంచినీళ్ల బాటిళ్లలను పంపిణీ చేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేసి భక్తులకుసేవలు అందజేశారు. పోలీసు శాఖ తిరు కళ్యాణ మహోత్సవం జరిగే విధంగా పటిష్టబందోబస్తును ఏర్పాటు చేశారు. భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాత మధు, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, హైకోర్టు, జిల్లా న్యాయమూర్తులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, జిల్లా ఎస్పీ వినీత్ .జీ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ, భద్రాద్రి ఇంచార్జ్ సబ్‌కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**మరోసారి భద్రాద్రి కల్యాణానికి ముఖం చాటేసిన సిఎం కెసిఆర్**

తొమ్మిది సంవత్సరాల తరువాత శ్రీసీతారాముల కల్యాణానికి సీఎం కేసీఆర్ వస్తున్నారనే వార్తలతో దేవాదాయ శాఖ, జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లను చేశారు. భద్రాద్రి అభివృద్ధికి గతంలో ప్రకటించిన రూ.100 కోట్ల నిధులు సీఎం పర్యటనతో విడుదల అవుతాయని, భద్రాద్రి అభివృద్ధి చెందుతుందని భద్రాద్రి వాసులు వెయ్యి కళ్లతో ఎదురుచూశారు. వారి ఆశలను నిరాశలు చేస్తూ సిఎం శ్రీస్వామి వారి కల్యాణానికి రాకపోవడంతో అంతా తీవ్ర నిరాశకు, నిస్పృహకు లోనయ్యారు.

భద్రాద్రి కలిగి ఉన్న రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు భద్రాద్రిపై వివక్షత చూపించడం తగదని రామభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నేడు సామ్రాజ్యమహాపుష్కరపట్టాభిషేకం.. హాజరుకానున్న గవర్నర్ తమిళిసై**

నేడు శ్రీరామచంద్రుని సామ్రాజ్య పుష్కర మహాపట్టాభిషేకం అంగరంగవైభవంగా జరగనుంది. ప్రతి యేటా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం జరిగిన మరుసటిరోజు శ్రీస్వామి వారి పట్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. కానీ 12 సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే పుష్కర పట్టాభిషేకం ఈ సంవత్సరం జరగడం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

ఈ పుష్కర మహాపట్టాభిషేక మహోత్సవానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరుకానున్నారు. పుష్కర మహాపట్టాభిషేక మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వ హించడానికి అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మహోత్సవం అనంతరం గవర్నర్ తమిళిసై దుమ్ముగూడెం మండలం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానాన్ని సందర్శించనున్నారు.

# లోకేష్ మనసులో మాట

**పెనుకొండ, మార్చి 30 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గంలో 55వ రోజు 700 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా లోకేష్ తమ పాదయాత్రలో గమనించిన అంశాలపై తన మనసులో మాటను విలేకర్లతో పంచుకున్నారు. ఆ విషయాలు ఇలా ఉన్నాయి..

ప్రశ్న : పాదయాత్రకు ముందు లోకేష్‌కి.. పాదయాత్ర చేస్తున్న లోకేష్‌కి తేడా ఏంటి..?

లోకేష్ : టిడిపి ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు ఎలా అమలయ్యాయి, ప్రజలు వాటి పట్ల ఆనందంగా ఉన్నారా, లేదా..? అనేది ప్రస్తుతం నేను గమనిస్తున్నాను. ఉదాహరణకు మేము రజకులకు వాషింగ్ మెషిన్లు ఇచ్చాం.. కానీ వాళ్ల కరెంటు బిల్లు ఎక్కువగా వచ్చి ఇబ్బంది పడుతున్నారనే విషయం మాకు గతంలో తెలియదు. ప్రస్తుతం వాళ్ల కరెంటు బిల్లు ఎక్కువగా రావడంతో ఇబ్బందిపడుతున్నారని తెలిసింది. దీన్ని బట్టి రజకులకు 500 యూనిట్లు వరకు



కియా కంపెనీ వద్దమాట్లాడుతున్న నారా లోకేష్

విద్యుత్ బిల్లులో సబ్సిడి ఇవ్వాలని నిర్ణయించాం. ఇలా ప్రతి పథకంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారాలను తెలుసుకుంటూ పాదయాత్ర కొనసాగిస్తున్నాను.

ప్రశ్న : పాదయాత్రలో మీ మనసును కలిచివేసిన ఘటన ఏంటి..?

జవాబు : ప్రధానంగా రెండు ఘటనలు నన్ను తీవ్రంగా కలిచివేశాయి. మ ఒదటిది సత్యవేదు నియోజకవర్గం దాటుతూ ఉండగా చివరి 200 మీటర్లలో ఓ మహిళ బోండాలు తయారు చేసి అమ్ముతుంది. ఆమె వద్దకు వెళ్లి మన ప్రభుత్వం వచ్చాక ఏం కావాలని కోరుకుంటుందో అడిగాను. ఆమె మాట్లాడుతూ.. నేను చిన్న హోటల్ నడుపుతూ నా కొడుకులు ఇద్దర్ని చదివించాను. వాళ్లకు నేడు ఉద్యోగాలు లేవు. వాళ్లకు మీరు ప్రభుత్వంలోకి వచ్చాక ఉద్యోగాలిప్పించండి అని కోరింది. రెండవ ఘటన పలమనేరులో మిస్బ ఆత్మహత్య. వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అరాచకాలు సాగిస్తున్నారు. వైసీపీ నాయకులు సుధాకర్ కూతురికి రెండవ ర్యాంకు, మిస్బకు మొదటి ర్యాంకు వస్తోందనే కారణంతో మిస్బకు బలవంతంగా టిసి ఇచ్చి పంపేయడంతో ఆ చెల్లి ఆత్మహత్య చేసుకుంది. తాను బాగా చదువుకోవాలని, డాక్టర్ కావాలని తన డ్రాయింగ్ పుస్తకంలో రాసుకున్న విషయాన్ని తెలుసుకున్న తర్వాత చాలా బాధపడ్డాను.

ప్రశ్న: రాష్ట్రంలో నిరుద్యోగం ప్రధాన సమస్య. దీన్ని పరిష్కరించడానికి మీ ప్రణాళిక ఏంటి..?

లోకేష్ : నిరుద్యోగ సమస్యను మూడు రకాలుగా పరిష్కరించాలి. ప్రైవేటు రంగంలో పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించాలి. గతంలో టీడీపీ పాలనలో 40వేల పరిశ్రమలు తెచ్చి వాటిలో 6 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని వైసీపీ ప్రభుత్వమే ఒప్పుకుంది. భవిష్యత్తులో కూడా పెట్టుబడులు తెచ్చేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. వాటిని తూచా తప్పకుండా చేస్తాం. రెండవది ప్రభుత్వ రంగంలోకి ఖాళీలన్ని భర్తీ చ ఏయాలి. వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖాళీలన్ని జాబ్ క్యాలెండర్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తాం. మూడవది స్వయం ఉపాధి ద్వారా యువతకు జీవనోపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. అంతేకాకుండా వ్యాపార రంగంలో ఆసక్తి ఉన్న యువతకు ప్రభుత్వం అండగా నిలిచి వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దుతాం.

ప్రశ్న : ప్రత్యక్షంగా 25వేల మందికి నేరుగా ఉద్యోగాలు ఇచ్చిన కియా కంపెనీ ప్రస్తుతం మీ ముందు ఉంది. ఈ కంపెనీ కోసం చాలా రాష్ట్రాలు పోటీ పడ్డాయి. కానీ ఏపికే ఎలా తీసుకువచ్చారు..? అది ఎలా సాధ్యమైంది..?

లోకేష్ : చంద్రబాబు అంటే ఒక బ్రాండ్. విజనరీకి మారుపేరు చంద్రబాబు అని గూగుల్‌లో వస్తుంది. చంద్రబాబు క్యాబినెట్ కూర్పులో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. సమర్థులకే ఆయన మంత్రి పదవులు కట్టబెడతారు. ఉమ్మడి అనంతపురం జిల్లాను మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌గా తీర్చి దిద్దాలనేది మా ఉద్దేశ్యం. అలాగే కడపకు ఉక్కు ఫ్యాక్టరీ. కర్నూలుకు సిమెంట్ ఫ్యాక్టరీ, చిత్తూరుకు ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ, ప్రకాశం జిల్లాకు పేపర్ మిల్, గుంటూరు, కృష్ణాకు రాజధాని ఉంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఫిషరీస్, ఫార్మా, డిఫెన్స్ డెవలప్‌మెంట్, ఉత్తరాంధ్రకు ఐటి, ఇలా అన్ని జిల్లాలకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి వికేంద్రీకరణ చేసిన ఘనత చంద్రబాబుది. రాజధాని ఒక్కటే ఉండాలి.. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనేది మా నినాదం. కియా, టిసిఎల్, ఫాక్స్ కాన్, డిక్సన్, సెల్‌కాన్, అదానీ డేటా సెంటర్, డిఫెన్స్ అకాడమీ, అదానీ డేటా సెంటర్ ఏదీ రాజధానిలో లేవు, చంద్రబాబు మరోసారి వెంటనే సీఎం అయి ఉంటే మరో 5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా కంపెనీలు వచ్చేవి. కియా పరిశ్రమ వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లా తలసరి ఆదాయం రూ.30వేలు పెరిగింది. ఇంకా ఎన్నాళ్లు ఉపాధి, ఉద్యోగాలు కోసం కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ వైపు మనంచూడాలి..? మనం ఎందుకు నంబర్ వన్ కాకూడదు..? ఇది చంద్రబాబు నినాదం, అందుకే కియాను ఏపికి తెచ్చి చూపించారు.

ప్రశ్న : టీడీపీ ప్రభుత్వం ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోతోంది..?

లోకేష్ : టీడీపీ పొత్తు ప్రజలతోనే ఉంటుంది. ప్రజల సమస్యలను టీడీపీ తెలుసుకుంటోంది. వారి సమస్యలపై పోరాడుతోంది. ఎన్నికలు సమీపించే సమయంలో పొత్తులపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది.

ప్రశ్న: ముందస్తు ఎన్నికలు వస్తాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దానికి టీడీపీ సిద్ధంగా ఉందా..?

లోకేష్ : ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీ సిద్ధంగా ఉంది. జగన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన తర్వాత మాత్రమే ప్రజల వద్దకు వెళ్లి ఓటు అడగాలని, ప్రజలు కూడా జగన్‌రెడ్డిని లదీయాలని కోరుతున్నాం.

ప్రశ్న :టీడీపీ పాలనలో రూ.6 లక్షల కోట్ల అవినీతి జరిగింది. పింక్ డైమండ్‌ను లోకేష్ దోచుకున్నాడు. అనే ఆరోపణలు ఉన్నాయి. ఆ డబ్బంతా ఎక్కడ దాచారు..?

లోకేష్ : దోపిడి సొమ్ము అంతా జగన్‌రెడ్డి ఇంట్లో ఉంటుంది. టీడీపీ పాలనలో అవినీతి జరిగిందని, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారే తప్ప, నిరూపించలేక పోయారు. అంటే మేం అవినీతికి పాల్పడలేదనిరాష్ట్ర ప్రజలకు అర్థమైంది. జగన్‌రెడ్డి దోచుకున్న డబ్బుతో బుల్లెట్‌ప్రూఫ్ కారుల్లో తిరుగుతున్నారు.

ప్రశ్న : వైఎస్ వివేకానందరెడ్డి చంద్రబాబు, లోకేష్ చంపించారని వైసీపీ నాయకులు నేటికీ ఆరోపిస్తున్నారు. దీనిపై మీ స్పందన ఏంటి..?

లోకేష్ : ఒక అబద్దాన్ని వెయ్యి సార్లు చెబితే ప్రజలు నమ్ముతారనేది వైసీపీ నమ్ముకున్న సిద్ధాంతం. సొంత బాబాయ్‌ని చంపిన జగన్‌రెడ్డి మాపై ఆరోపణలు చేస్తున్నాడు. అధికారంలోకి రాకముందు సీబిఐ విచారణ కావాలని కోరి, అధికారంలోకి వచ్చాక సిబిఐ విచారణను విరమించుకున్న వ్యక్తి జగన్‌రెడ్డి. నేడు సిబిఐ విచారణలో జగన్‌రెడ్డి, భారతీరెడ్డిల సహాయకులు, అధికారులు కూడా హాజరయ్యారు.

# టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ఆఫర్ల గురించి లేటుగా చెబుతున్న ఎమ్మెల్యేలు

## రాజకీయ వ్యూహామా?- విధేయతను నిరూపించుకోవడమా?

**విశాఖపట్నం, మార్చి 30 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసి వారం అవుతోంది. అయితే వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేలు.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఒక్కొక్కరు.. ఒక్కో రోజు బయటకు వచ్చి తమకు టీడీపీ ఆఫర్ ఇచ్చిందని ఆరోపణలు చేయడం ప్రారంభించారు. నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చి ఆఫర్ వదిలేశామని... ఎలాంటి పరిస్థితుల్లో అయినా జగన్ వెంటే ఉంటామని చెప్పుకొస్తున్నారు. అసలు వీరందరికి ఆఫర్లు వస్తే ముందే చెప్పకుండా ఎన్నికలైపోయిన వారానికి ఒక్కొక్కరిగా ఎందుకు బయటకు వస్తున్నారన్నది అంతు చిక్కని విషయంగా మారింది. ఇలా ఆఫర్లు వచ్చాయని చెప్పిన వారిలో ఇద్దరు ఇతర పార్టీల్లో గెలిచి వైసీపీకి మద్దతు ఇస్తున్నారు. వారు కూడా తమకు నైతిక విలువలు ఉన్నాయని చెబుతున్నారు. మొదటి జనసేన తరపున గెలిచి వైసీపీకి ఓటేసిన రాపాక వచ్చారు. తర్వాత టీడీపీ నుంచి గెలిచి వైసీపీకి ఓటేసిన మద్దాలి గిరి వచ్చారు. ఇప్పుడు వైసీపీ నుంచే గెలిచిన ఎమ్మెల్యే ఆర్థర్ ఆరోపణలు చేస్తున్నారు. దీంతో వీరు అసలు ఎందుకు ఇలా ఒక్కొక్కరుగా బయటకు వచ్చి ఆరోపణలు చేస్తున్నారన్నది సస్పెన్స్‌గా మారింది.

అధికార పార్టీగా ఉండి ఎమ్మెల్యేలకు ప్రలోభాలు పెడుతూంటే కనిపెట్టలేకపోయారా?

అధికార పార్టీకి ఎంతో అడా ంటేజ్ ఉంటుంది. అధికార పార్టీ చేతిలో ఇంటలిజెన్స్ ఉంటుంది. చీమ చిటుక్కుమన్నా కనిపెట్టేస్తుంది. చంద్రబాబు ఎమ్మెల్సీగా అనూరాధను పోటీ పెట్టాలని నిర్ణయించుకున్నప్పుడే ఏదో వ్యూహం ఉంటుందని వైఎస్సార్‌సీపీ పెద్దలు ఊహించి ఉంటారు. అందుకే ఎక్కడా నిర్లక్ష్యం ప్రదర్శించకుండా పూర్తిస్థాయిలో ఇంటలిజెన్స్‌ను ఉపయోగించాలని చెబుతున్నారు. అనుమానం ఉన్న ఎమ్మెల్యేలందరిపై పూర్తిస్థాయి నిఘా పెట్టడమే కాదు. సీఎం జగన్ స్వయంగా పిలిచి మాట్లాడారని చెబుతున్నారు. అప్పటికే ముందు రోజే క్యాంపులు ఏర్పాటు చేసి అందర్నీ బ్యాచ్‌ల వారీగా తీసుకెళ్లి ఓట్లు వేయించారు. అయినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. క్రాస్ ఓటింగ్ చేశారంటూ నలుగుర్ని సస్పెండ్ చేశారు. అందులోఇద్దరు ఓట్లను వైఎస్సార్‌సీపీ ముందుగానే పరిగణలోకి తీసుకోలేకపోయింది. మరో ఇద్దరు ఉదయగిరి, తాడికొండ ఎమ్మెల్యేలని చెప్పి సస్పెండ్ చేశారు. అయితే ఇంతా అడా ్వంటేజ్ ఉన్నా... వారి క్రాస్ ఓటింగ్ చేస్తారని ఊహించలేకపోయారు. వారికి ఎలాంటి అనుమానం రాలేదు. ఇప్పుడు తమకు ఆఫర్లు వచ్చాయని చెబుతున్నవారు కూడా అప్పుడు ఎలాంటి ఆరోపణలు చేయలేదు.

విచారణ చేయించే వ్యూహంతో వైఎస్సార్‌సీపీ హైకమాండ్ ఆరోపణలు చేయిస్తోందా....?

అయితే టీడీపీ నుంచి క్రాస్ ఓటింగ్ చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలకు డబ్బులు అందాయని వైఎఆస్సార్‌సీపీ ఆరోపిస్తోంది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఈ ఆరోపణలు నేరుగానే చేశారు. అయితే ఓటింగ్ కంటే ముందే వైఎస్సార్‌సీపీకి కోటంరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి దూరమయ్యారు. వారి ఓట్లను లెక్కలోకి తీసుకోలేదు. ఫలానా వారికి ఓటు వేయాలని కూడా వైఎఆస్సార్‌సీపీ చెప్పలేదు. ఇక మేకపాటి ధనవంతుడైన రాజకీయ నేత, పైగా సీఎం జగన్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి ఆయన వెంటే ఉన్నారు. ఆయన డబ్బులు తీసుకుని ఓటు వేస్తారని ఎవరూ అనుకోలేరు. ఉండవల్లి శ్రీదేవి జగన్ పట్ల ఎంత విధేయంగా ఉంటారో అసెంబ్లీలోనే నిరూపించుకున్నారు. ఆమె కూడా డబ్బులకు ఓటేస్తారని అనుకోరు. కానీ సజ్జల రామకృష్ణారెడ్డి అవే ఆరోపణలు తీవ్రంగా చేస్తున్నారు. ఇతర ఎమ్మెల్యేలతో ఆఫర్లు వచ్చినట్లుగా ఆరోపణలు చేయించడం ద్వారా విచారణకు ఆదేశాలిచ్చేలా చూసుకోవాలన్న వ్యూహం వైసీపీ అమలు చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

ఎమ్మెల్యేలు తమ విధేయతను ప్రదర్శించాలనుకుంటున్నారా?

మరో వైపు టీడీపీ తమకు ఎవరి ఓట్లు పడలేదని, తమ ఎమ్మెల్యేల ఓట్లు మాత్రమే పడ్డాయని చెబుతోంది. కానీ తమతో నలభై మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని అంటోంది. అదే సమయంలో చాలా మంది ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారన్న అనుమానం ఆ పార్టీలో ఉంది. ఇలా అనుమానం ఉన్న వాళ్లే తమ విధేయతను నిరూపించుకోవడానికి తమకు ఆఫర్ వచ్చింది కానీ జగన్‌పై నమ్మకంతోనే తిరస్కరించామని ప్రకటించుకుంటున్నారని భావిస్తున్నారు. టీడీపీ పిలిచినా వెళ్లలేదు కాబట్టి వచ్చే ఎన్నికల్లో తప్పకుండా టిక్కెట్ ఇస్తారన్నది వారు ఆలోచన కావొచ్చని అంటున్నారు. అందుకే అంతా అయిపోయిన తర్వాత ఒకరి తర్వాత ఒకరు తెరపైకి వస్తున్నారని అంటున్నారు. మొత్తంగా ఈ ఆరోపణల రాజకీయం మాత్రం రోజురోజుకు పెరుగుతోంది.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లకు అదనపు బోగీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 30 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైళ్లకు, ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం పలు రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. భువనేశ్వర్-చెన్నై-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12830/29 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనంగా మరో ఎసి-3వ తరగతి బోగిని ఏప్రిల్ 28 వరకు ఏర్పాటు చేశారు. భువనేశ్వర్-రామేశ్వరం-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 20896/95 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఎసి-3వ తరగతి బోగిని ఏప్రిల్ 30 వరకు, భువనేశ్వర్-బెంగుళూరు-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12845/46 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఎసి-3వ తరగతి బోగిని, మే 01 వరకు, భువనేశ్వర్-పాండిచ్చేరి-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12898/97 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఎసి-3వ తరగతి బోగిని, ఏప్రిల్ 26 వరకు, భువనేశ్వర్-పూణే-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 22882/81 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఎసి -3వ తరగతి బోగిని , భువనేశ్వర్-తిరుపతి-భువనేశ్వర్‌ల మధ్య తిరిగే నెంబర్ 22871/72సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఎసి-3 బోగిని, మే 1 వరకు, పూరి-యశ్వంతపూర్-పూరిల మధ్య తిరిగే నెంబర్ 22883/84 గరీబ్ ధర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనంగా మరో ఎసి-3 తరగతి బోగిని ఏప్రిల్ 29 వరకు, పూరి-చెన్నై-పూరిల మధ్య తిరిగే నెంబర్ 22859/60 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనంగా మరో ఎసి-3 తరగతి బోగిని మే 1 వరకు, సాంభల్‌పూర్-నాందేడ్-సాంభల్పూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 20809/10 నాగావళి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనంగా మరో స్లీపర్ క్లాస్ బోగీతో పాటు మరో ఎసి-3వ, తరగతి బోగీలను, మే 1 వరకు, విశాఖపట్నం-గాంధీధామ్-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 20803/04 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరొక స్లీపర్ క్లాస్ బోగీను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పేపర్ లీకేజి కేసు.. పాస్‌వర్డ్ చోరీపై మరోసారి సిట్ ఆరా!

## శంకరలక్ష్మిని మళ్లీ ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** టిఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో పలువురిని అరెస్ట్ చేశారు. ఇక తాజాగా ఈ కేసులో నిందితులు అయినటువంటి షమీమ్, రమేష్,సురేష్ ఇళ్లల్లో సిట్ అధికారులు సోదాలు చేశారు. రెండో రోజు కస్టడీలో భాగంగా ముగ్గురిని అధికారులు హిమాయత్‌నగర్‌లోని కార్యాలయంలో ప్రశ్నించారు. ఆ తర్వాత ముగ్గురిని ఇంటికి తీసుకెళ్లి సోదాలు చేశారు. షమీమ్,రమేశ్‌కి ప్రవీణ్,సురేష్,ప్రశాంత్‌రెడ్డికి... రాజశేఖర్‌రెడి గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రాలిచ్చినట్లు దర్యాప్తులో తేలింది. వారు చెప్పిన వివరాల ఆధారంగా... ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. టిఎస్‌పీఎస్సీ కాన్ఫిడెన్షియల్ సెక్షన్ అధికారి శంకరలక్ష్మిని మరోసారి కార్యాలయానికి సిట్ అధికారులు పిలిపించారు. ముగ్గురు నిందితులు చెప్పిన విషయాలపై వివరాలు తెలుసుకున్నారు. టిఎస్‌పీఎస్సీ కార్యాలయంలో షమీమ్,రమేశ్ చేసే పని ఇతర వివరాలపై శంకర లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. శంకర లక్ష్మిని ఇప్పటికే సిట్ అధికారులు రెండుసార్లు ప్రశ్నించి ఆమె నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. ఆమె చెప్పిన వివరాల ఆధారంగా ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో సాక్షిగా చేర్చారు. శంకరలక్ష్మీ తన డైరీలో రాసుకున్న లాగిన్ పాస్‌వర్డ్‌ని దొంగిలించిన ప్రవీణ్ రాజశేఖర్‌రెడ్డి సాయంతో కంప్యూటర్‌లోకి చొరబడినట్లు దర్యాప్తులో తేలింది. ప్రశ్నా పత్రాలను కాపీ చేసుకొని పెన్‌డ్రైవ్‌లో వేసుకున్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఇక గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో షమీమ్‌కు 126 మార్కులు,రమేశ్‌కు 122,సురేష్‌కు 100కు పైగా మార్కులొచ్చాయని అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. రాజశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌ల ద్వారా ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రాన్ని ముగ్గురు నిందితులు తీసుకున్నట్లు ఇప్పటికే తేల్చారు. వీరి ద్వారా ఇంకెవరికైనా ప్రశ్నాపత్రం వెళ్లిందా అనే కోణంలో సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు ముగ్గురిని వేర్వేరుగా ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ లీకేజీ కేసులో ఇప్పటి వరకు పోలీసులు 15 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సల్కర్‌పేటకు చెందిన తిరుపతయ్య ఉపాధి హామీ పథకం పర్యవేక్షకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. డాక్యానాయక్‌తో అతడికి పరిచయాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే డాక్యానాయక్ తన వద్ద ఏఈ ప్రశ్నాపత్రం ఉందని, తిరుపతయ్యకు తెలిపాడు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు ఫరూక్‌నగర్ మండలం నేరెళ్లపల్లికి చెందిన రాజేందర్ కుమార్‌తో రూ.10లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని...రూ.5లక్షల తీసుకొని ప్రశ్నాపత్రం చేతికిచ్చేందుకు తిరుపతయ్య దళారిగా వ్యవహరించినట్లు నిర్ధారణ కావడంతో అతన్ని అరెస్ట్ చేశారు. టిఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో ఉద్దేశపూర్వకంగానే టెక్నికల్ సర్వీస్ నుంచి టిఎస్‌పీఎస్సీకి డిప్యూటేషన్‌పై వచ్చిన రాజశేఖర్‌రెడ్డి,సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న ప్రవీణ్,మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలానికి చెందిన ఉపాధ్యాయురాలు రేణుకను నిందితులుగా సిట్ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు. మరోవైపు ఎల్‌బినగర్‌లోని షమీమ్ నివాసంలో సిట్ సోదాలు ముగిశాయి. షమీమ్ ఇంట్లో సిట్ అధికారులు గంట పాటు సోదాలు చేశారు.

# బిజెపి పాలనలో సామాన్యుడు సచ్చే దిన్

## కేంద్రం మందుల ధరల పెంపుపై మంత్రి హరీశ్‌రావు ధ్వజం

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** దేశ ప్రజల ప్రాణాలు కాపాడే ఔషధాల ధరలు 12 శాతం పెంచాలని కేంద్రం నిర్ణయించడం దారుణమని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యాన్ని దూరం చేసే చర్య అన్నారు. జ్వరం, ఇన్ఫెక్షన్, బీపీ, చర్మ వ్యాధులు, ఎనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతో పాటు పెయిన్ కిల్లర్లు, యాంటీ బయటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ వంటి 800కిపైగా నిత్యవసర మందుల ధరలు పెంచితే అది పేద, మధ్యతరగతి ప్రజలకి భారం అవుతుందని మంత్రి మండిపడ్డారు. సామాన్యుడిని ఇబ్బంది పెట్టడమే బీజేపీ ప్రభుత్వం పనిగా పెట్టుకున్నదని మండిపడ్డారు. అవకాశం దొరికిన ప్రతిసారి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం చివరకు జబ్బుచేస్తే ప్రాణాలు కాపాడే మందుల ధరలు కూడా పెంచేందుకు సిద్ధమైందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

# సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన యువకునిపై కేసు నమోదు

## రిమాండ్ తిరస్కరించిన న్యాయమూర్తి

**గన్నవరం(కృష్ణా), మార్చి 30, ప్రభాతవార్త :** సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని అరెస్ట్ చేయవద్దంటూ కోర్టులు చెప్పినా పోలీసుల వైఖరి మాత్రం మారటంలేదు. తాజాగా గన్నవరంలో ఓయువకుడిని పోలీసులు అరెస్ట్ చేసారు. గన్నవరం రామ్‌నగర్‌కు చెందిన పొందూరు అంజన్(34) బుధవారం రాత్రి ఇంట్లో ఉండగా గన్నవరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతని వద్ద నుండి సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌లను స్వాదీనం చేసుకున్నారు. తమ కుమారుడిని పోలీసులు ఎందుకు అదుపులోకి తీసుకున్నారో స్పష్టమైన కారణాలు చెప్పకుండా రాత్రంతా ఆయువకుడిని తమ అదుపులోనే ఉంచుకున్నారని అంజన్ తల్లిదండ్రులు ఆరోపించారు. గురువారం ఉదయం ఈవిషయం తెలిసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సైతం ట్విటర్‌లో పోలీసుల వైఖరిని ఖండించారు. దీంతో గురువారం సాయంత్రం పోలీసులు హడావుడిగా అంజన్‌ను గన్నవరం కోర్టులో హాజరు పరచాగా న్యాయమూర్తి శిరీష రిమాండ్ తిరస్కరించి స్టేషన్ బెయిల్ ఇవ్వాలని పోలీసులను ఆదేశించారు. అంజన్ అరెస్ట్ వివరాలను వెల్లడిస్తూ గురువారం సాయంత్రం గన్నవరం డిఎస్పీ విజయపాల్ పేరుతో పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేసారు. దీనిలోని సారంశం ప్రకారం అంజన్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, ట్విట్టర్‌లలో యువగళం అనే పేరుతో అకౌంట్ నిర్వహిస్తున్నాడని, ఇతను తన అకౌంట్ ద్వారా ప్రముఖ వ్యక్తులుపైన విద్వేషపూరిత పోస్టులు పెట్టడంతోపాటు సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టెలా పోస్టులు పెడుతున్నాడని వీటిపై గన్నవరంకు చెందిన ప్రశాంత్ అనే యువకుడు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇంకా అతని వ్యక్తిగత ప్రవర్తనపై సైతం పోలీసులు తీవ్ర ఆరోపణలు చేయటమే కాకుండా సదరు ప్రకటనలో నేరగాడు అంటూ సంబోధించటం ఈసందర్భంగా గమనార్హం. ఇతనిపై బుల్లీషీట్ తెరచి నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు తెలిపిన పోలీసులు అంజన్ ఏంపోస్టులు పెట్టాడు, ఎవరిపై అసభ్యకరమైన పోస్టులు పెట్టాడో చెప్పలేదు.

# క్యాష్‌రిచ్ లీగ్‌కు దూరం అవుతున్న స్టార్‌క్రికెటర్లు!




**న్యూఢిల్లీ:** అత్యంత అట్టహాసంగా ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023 సీజన్‌లో కొంతమంది స్టార్ ఆటగాళ్లు ఈసీజన్‌లో అదృశ్యం కావడం ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. గత సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ అయిన రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదంలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలయ్యాడు. ఈసీజన్‌కు ఆతడు దూరం అవుతున్నాడు. ఆతని స్థానంలో డేవిడ్‌వార్నర్ కెప్టెన్‌గా వస్తున్నాడు. ఇక వెన్నునొప్పి కారణంగా టీమిండియా స్టార్‌పేసర్ ఆరునెలలుగా దూరంగా ఉన్నాడు. ఆతని స్థానంలోముంబయి జట్టుజోఫ్రా ఆర్చర్ సేవలు అందుకుంటున్నది. వెన్నుగాయంతోనే కోల్‌కత్తాజట్టుకు దూరంగా ఉంటున్న శ్రేయస్ స్థానంలో నితీష్ రాణాను తాత్కాలిక కెప్టెన్‌గా కెకెఆర్ జట్టునియమించింది.

ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకున్న శ్రేయస్ రిస్క్‌చేయదలుచుకలేదు. అందుకే దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఇంగ్లండ్ వికెట్‌కీపర్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో కాలికి సర్జరీ కారణంగా ఐపిఎల్‌కు దూరం అవుతున్నాడు. పంజాబ్‌జట్టు ఆతడిస్థానంలో మాథ్యూ షార్ట్‌ను ఎంపికచేసింది. ఇక రాజస్థాన్ పేసర్ ప్రసిద్‌కృష్ణకు కూడా వెన్నునొప్పి సమస్య బాధిస్తోంది. ఆతనిస్థానంలో సందీప్‌శర్మను జట్టులోకి తీసుకున్నారుర. అద్భుత సెంచరీతో గత ఏడాది ఆకర్షించిన రజత్‌పటీదార్‌కు ఎడమ మడమ గాయం కారణంగా ఈసీజన్ తొలిమ్యాచ్‌లకు రావడంలతేదు. బెంగళూరులోని ఎన్సీఎలో ప్రస్తుతం శిక్షణలో ఉన్నాడు.

చెన్నై యువపేసర్ ముఖేష్‌చౌదరికూడా గాయాలే బాధిస్తున్నాయి. ఈసీజన్‌కు మిస్సయ్యే ఛాన్స్‌లే ఎక్కువ. జోష్ హేజల్‌వుడ్ బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకి కూడా దూరం అయ్యాడు. ఐపిఎల్ ఫస్టాఫ్‌కు సైతం రాలేదని అంచనా. ఆర్సీబీ పేసర్స్‌లో ఈతడు కీలక బౌలర్. కివీస్ పేసర్ కైల్ జెమీసన్‌కు కూడా వెన్నుగాయం వేధిస్తోంది. తొమ్మిదినెలలుగా ఆటకు దూరంగా ఉన్నాడు. చెన్నై జట్టు ఆతడిస్థానంలో దక్షిణాఫ్రికా పేసర్ సిసిండాతో ఒప్పందంచేసుకుంది. మోకాలి గాయంతో గ్లెన్‌మాక్స్‌వెల్‌కూడా కొన్ని మ్యాచ్‌లకు రాలేని పరిస్థితి ఉంది.

భారత్‌తో వన్డేసిరీస్‌లోనూ జట్టుతో ఉన్నా రెండు వన్డేల్లోకి రాలేదు. ఆసీస్‌కోచ్‌కూడా వన్డేప్రపంచకప్ నేపథ్యంలో మాక్స్‌వెల్ రిస్క్‌చేయడం మంచిది కాదని వ్యాఖ్యానించాడు. దీనితో ఆతడు సైతం ఐపిఎల్‌కు దూరం అవుతాడని అంచనా.

## ఆరెంజ్ ఆర్మీకి కెప్టెన్‌గా భువనేశ్వర్‌కుమార్



**ముంబయి:** క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్నఐపిఎల్ 2023 సీజన్‌కు మరో 24 గంటల్లో తెరలేస్తోంది. మార్చి 31న అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌మధ్య జరుగుతున్న మ్యాచ్‌తో ఈ ధనాధన్ లీగ్‌ప్రారంభం అవుతోంది. ఐపిఎల్ తొలిమ్యాచ్‌లకు దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాళ్లు దూరం అవుతున్నారు. దక్షిణాఫ్రికా నెదర్లాండ్ జట్లమధ్య వన్డేసిరీస్‌నేపథ్యంలో ప్రొటీస్ స్టార్ ఆటగాళ్లు మార్‌క్రమ్, డేవిడ్ మిల్లర్, రబాడ, మగాల, డికాక్, నోర్జేలు ఐపిఎల్ తొలిమ్యాచ్‌లకు అందుబాటులోకి వచ్చేవీలులేదు. ఈ ఏడాది ఐపిఎల్ సీజన్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా ఐడెన్‌మార్‌క్రమ్ ఎంపికయిన సంగతి తెలిసిందే. అయితే ఎస్సార్‌హెచ్ తొలి మ్యాచ్‌కు మార్‌క్రమ్ దూరం కానున్నాడు. ఐపిఎల్ 2022లో ఎస్సార్‌హెచ్ తమ తొలిమ్యాచ్‌లో ఏప్రిల్‌రెండున హైదరాబాద్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. ఈమ్యాచ్‌కు మార్‌క్రమ్ గైర్హాజరు నేపథ్యంలో ఎస్సార్‌హెచ్‌కెప్టెన్‌గా వెటరన్‌పేసర్ భువనేశ్వర్‌కుమార్ కెపన్టెన్‌గా వ్యవహారించనున్నట్లు తెలుస్తోంది. గతంలోకూడా కొన్ని మ్యాచ్‌ల్లో ఆరెంజ్ ఆర్మీ సారథిగా భువీ వ్యవహారించాడు. అలాగే గత కొన్ని సీజన్‌లనుంచి ఎస్సార్‌హెచ్‌జట్టులో కీలక సభ్యుడుగా భువీ కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే ఆతడికి జట్టుపగ్గాలు అప్పగించేందుకు ఆరెంజ్‌టీమ్ మేనేజ్‌మెంట్ యోచిస్తోంది.

## తొలిమ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌కు మొత్తం రంగం సిద్ధం అయింది. శుక్రవారం అహ్మదాబాద్ వేదికగా జరగనున్న గుజరాత్ టైటాన్స్ చెన్నై సూపర్‌కింగ్స్ మ్యాచ్‌తో ఈ క్యాష్‌రిచ్‌లీగ్‌కు తెరలేవనుంది. అయితే తొలిమ్యాచ్‌కు ముందు చెన్నై సూపర్‌కింగ్స్ ఊహించని షాక్ తగిలింది. ఆజట్టు కెప్టెన్ ఎంఎస్‌ధోనీ గుజరాత్‌జట్టుతోజరిగే తొలి మ్యాచ్‌కు గాయం కారణంగా దూరం కానున్నట్లు వార్తలొస్తున్నాయి. మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ధోనీ ఎడమకాలికి గాయమైనట్లు తేలింది. ఈక్రమంలో ఆతడికి తొలిమ్యాచ్‌కు విశ్రాంతి ఇవ్వాలని సిఎస్కే వైద్యబృందం సూచించింది. ఒకవేళ ధోనీ దూరం అయితే బెన్‌స్టోక్స్ లేదా రుతురాజ్ గైక్వాడ్‌లలో ఒకరిని చెన్నై కెప్టెన్‌గా తొలిమ్యాచ్‌కు నియమించే అవకాశం ఉంది. సీనియర్ అయిన బెన్‌స్టోక్స్‌కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. సిఎస్కే తుదిజట్టులో దేవాన్‌కానేవ్వ కీపర్‌గా వ్యవహారిస్తారు. రుతురాజ్ గైక్వాడ్, అజింక్య రహానె, మొయిన్ ఆలీ, శివందూబే, అంబటిరాయుడు, బెన్‌స్టోక్స్, రవీంద్రజడేజా, దీపక్ చాహర్, ముఖేష్ చౌదరి, మతీషా పతిరనాలు ఉంటారు.

# డ్రోన్లసాయంతో ఐపిఎల్ లేజర్ షో చిత్రాలు

## ఆరంభ వేడుకలకోసం భారీ ఏర్పాట్లు



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ ఆరంభ వేడుకలకోసం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ ఈస్టేడియంలో భారీ ఎత్తున ఏర్పాట్లుజరుగుతున్నాయి. శుక్రవారం ఇదే స్టేడియంలో గుజరాత్, చెన్నై జట్ల తొలిమ్యాచ్‌జరుగుతోంది. ఈమ్యాచ్ సాయంత్రం 7.30 గంటలకు ప్రారంభం అవుతున్నది. ఈ మ్యాచ్‌కంటేముందే సాయంత్రం ఆరుగంటలకు ఐపిఎల్ వేడుకలు ప్రారంభం అవుతాయి. వేడుకల్లో స్టార్ హీరోయిన్ తమన్నా భాటాయి మెరుపులు మెరిపిస్తోంది. డ్రోన్లసాయంతో ఐపిఎల్ ట్రోఫీ చిత్రం ఆకాశంలో కనిపించేలా ఏర్పాట్లుచేస్తున్నారు. ఇపుడు ఈ విడియోనెట్టింట వైరల్ అవుతోంది. ఈ విడియోచూసిన ఫ్యాన్స్ ఆరంభవేడుకలపై ఎంతో ఉత్కంఠగా ఉన్నారు. రెండేళ్ల తర్వాత మళ్లీ ఐపిఎల్ హోం, అవే పార్మాట్లలోజరుగుతోంది. కరోనా కారణంగా 2019తర్వాత ఈఫార్మాట్‌లో అసలు మ్యాచ్‌లు జరగలేదు. యుఎఇలోని కొన్ని మ్యాచ్‌లు జరిగితేగత ఏడాది కేవలం ఎంపికచేసిన రెండుమూడు వేదికల్లోనే సీజన్ అంతా జరిగింది. అలాంటిది ఇపుడు మళ్లీ ఆయా జట్లన్నీ తమ హోం స్టేడియాలకు చేరడంతో అభిమానులు సంబరపడుతున్నారు. చెన్నై, ఆర్సీబీ తదితర జట్లుకూడా సొంత స్టేడియాల్లోప్రాక్టీస్ సెషన్లునిర్వహించగా చూసేందుకు ఫ్యాన్స్ ఎగబడ్డారు. ఆరంభ వేడుకల్లో బాలివుడ్ స్టార్లుమెరుస్తారని అంచనా. స్టార్‌స్పోర్ట్స్‌ఓపాటు జియోసినిమాలోకూడా ప్రత్యక్షప్రసారం అవుతున్నాయి.



## ఐపిఎల్ కెప్టెన్లందరూ ఒకే వేదికపైకి!

**అహ్మదాబాద్:** క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్ 2023 సీజన్‌ప్రారంభానికి ముందురోజు గురువారం మోతేరా స్టేడియంలో మొత్తం పది మ ందిజట్ల కెప్టెన్లుమీడియాకు కనిపించారు. సన్‌రైజర్స్ కెప్టెన్ ఆడెన్‌మార్‌క్రమ్, ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మలు ఈ మీడియా మీట్‌కు రాలేదు. దక్షిణాఫ్రికా టి20 జట్టుకెప్టెన్‌గా ఉన్న మర్‌క్రమ్ సొంతగడ్డపై వెస్టిండీస్‌తో మూడు టి20ల సిరీస్ ఆడాడు. ఐపిఎల్‌లో ఫస్టాఫ్ కొంత ఆలశ్యంగా వస్తాడని అంచనా. ఆతని స్థానంలో వైస్‌కెప్టెన్ భువనేశ్వర్‌కుమార్ వచ్చాడు. చెన్నై కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ, ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్‌డుప్లెసిస్, ఎల్ఎస్జీ కెప్టెన్ కెఎల్‌రాహుల్; గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్య, రాజస్థాన్ రాయల్స్ జట్టుకెప్టెన్ సంజూశాంసన్; పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శిఖర్‌ధావన్, కెకెఆర్‌కెప్టెన్ నితీష్‌రాణా, ఎస్సార్‌హెడ్ కెప్టెన్‌గా భువనేశ్వర్‌కుమార్, ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్లతో బిసిసిఐ, ఐపిఎల్ నిర్వాహకులు సమావేశం ఏర్పాటుచేసారు. అనంతరం కెప్టెన్లందరూ మీడియాకు ఫోజులిచ్చారు.

## కామెంట్రీ బాక్స్‌లోకి డికె ఎంట్రీ!




**ముంబయి:** టీమిండియా వెటరన్ వికెట్‌కీపర్ దినేష్‌కార్తీక్‌కు బంపర్ ఆఫర్ వచ్చింది ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో వ్యాఖ్యాతగా వ్యవహరించే ఛాన్స్ వచ్చింది. ఈ ఏడాదిజరిగే ఈసిరీస్‌కోసం స్కై క్రికెట్ ఛానెల్ తరపున కార్తీక్ వ్యాఖ్యా బాక్స్‌లో ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ విషయం డికెనే స్వయంగా వెల్లడించాడు. ఈసిరీస్‌లో కార్తీక్‌తో పాటు ఇయాన్‌మోర్గాన్, కెవిన్ పీటర్సన్; రిక్కీపాంటింగ్; మార్క్ టేలర్,కుమారసంగక్కర, మెల్‌జోన్స్, ఇయాన్‌వార్డ్, నాసిర్ హుస్సేన్, అథెర్టన్,మార్క్‌బౌచర్, ఆండ్రూ స్ట్రాస్ వ్యాఖ్యాతలుగా ఉన్నారు. కాగా భారత్‌నుంచి ఈ సిరీస్‌లో కామెంట్రీ చేయబోతున్నది కార్తీక్ ఒక్కడే. దీనిపైదినేష్ స్పందిస్తూ2023 యాషెస్‌కామెంట్రీ ప్యానెల్‌లో భాగం అవుతున్నానని, దిగ్గజాలతో కలిసి వ్యాఖ్యాతగా వ్యవహరించే ఛాన్స్‌రావడం సంతోషంగా ఉందని, స్కైక్రికెట్‌కు ధన్యవాదాలని కార్తీక్ ట్వీట్‌చేసాడు. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో కూడా కార్తీక్ కామెంటేటర్‌గా వ్యవహారించాడు. జాతీయ జట్టులో కాకుండా వ్యాఖ్యాతగా కొనసాగుతూ ప్రస్తుతం ఐపిఎల్‌కు సిద్ధం అవుతున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గత సీజన్‌లో ఫినిషర్‌గా కార్టిక్ చెలరేగాడు. ఆర్సీబీ తొలిమ్యాచ్‌లో బెంగళూరు వేదికగా ముంబయి ఇండియన్స్‌తో ఏప్రిల్ రెండోతేదీ పోటీపడుతుంది.

# ఉద్యోగుల పెట్టుబడులపై కేంద్రం కొత్త ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, మార్చి 30:** అఖిల భారత సర్వీస్‌లలో ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఒక కేలండర్ ఇయర్‌లో స్టాక్స్, షేర్లు, ఇతర పెట్టుబడి సాధనాల్లో చేసే లావాదేవీల విలువ ఆరు నెలల మూల వేతనం కంటే అధికంగా ఉంటే ఆ వివరాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

అఖిల భారత సర్వీసు నిబంధనలలోని రూల్ 16(4) ప్రకారం యేటా వెల్లడించే వివరాలకు తాజాగా సమర్పించాల్సిన సమాచారం అదనమని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిబంధనలు ఐఎఎస్, ఐపిఎస్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లలో ఉన్న వారందరికీ వర్తిస్తాయని తెలిపింది. రూల్ 14(1) ప్రకారం, అఖిల భారత సర్వీసుల్లో ఉన్న ఏ వ్యక్తీ స్టాక్, షేర్, ఇతర



ఇన్వెస్ట్‌మెంట్ సాధనాలపై ఊహాజనిత పెట్టుబడులు పెట్టడం సరికాదని గుర్తుచేసింది. తరచూ స్టాక్స్, షేర్లు, ఇతర సెక్యూరిటీల్లో క్రమవిక్రయాలు ఊహాజనిత మదుపుగానే భావించాల్సి ఉంటుందని తెలిపింది. మరో వైపు షేర్లు, సెక్యూరిటీలు, డిబెంచర్లు వంటివి చరాస్తుల కిందకు వస్తాయని గుర్తుచేసింది. వీటిలో వ్యక్తిగత లావాదేవీల విలువ రెండు నెలల మూల వేతనం కంటే అధికంగా ఉంటే ఆ వివరాలను కూడా రూల్ 16(4) ప్రకారం, సంబంధిత అధికారులకు తెలియచేయాలని తెలిపింది. లావాదేవీ పూర్తయిన నెల రోజుల వ్యవధిలో సమాచారం అందచేయాల్సి ఉంటుందని పేర్కొంది.

# అన్‌ఎకాడమీలో మళ్లీ లేఆఫ్‌లు


**ముంబై, మార్చి 30:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార మంద గమనం వల్ల దిగ్గజ కంపెనీలు కూడా అల్లాడి పోతున్నాయి. వారి వద్ద బిలియన్ల కొద్ది డాలర్ల నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ ఖర్చులు తగ్గింపు కోసం చర్యలు చేపడుతూ ఉద్యోగులను ఇళ్లకు పంపిస్తున్నాయి. ఇదే క్రమంలో స్టార్టప్ కంపెనీల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. దేశంలోని స్టార్టప్ కంపెనీలు నిధుల కొరతనను భారీగా ఎదుర్కొంటున్నాయి. ఫండింగ్ వింటర్ కారణంగా వెంచర్ కేపిటలిస్ట్స్ నుంచి నిధులు నిలిచిపోగా, ఉన్న నిధులను



వీలైనంత ప్రభావవంతంగా ఉపయోగించాలని స్టార్టప్ కంపెనీలు ఆలోచిస్తున్నాయి. వీటన్నింటి కంటే ముఖ్యమైనది వ్యాపారాలను లాభదాయకంగా మార్చాలని పెట్టుబడిదారుల నుంచి పెరుగుతున్న ఒత్తిడి కంపెనీలకు కఠిన నిర్ణయాల వైపు నడుపుతున్నాయి. ఈ క్రమంలో ఎడ్‌టెక్ స్టార్టప్ అన్‌ఎకాడమీ గురువారం మరో రౌండ్ లేఆఫ్‌లను ప్రకటించింది. తాజా రౌండ్ ద్వారా 12శాతం మంది ఉద్యోగులను సంస్థ తగ్గించింది. తన ప్రధాన వ్యాపారాన్ని లాభదాయకంగా మార్చేందుకు ప్రతిఅడుగు సరైన దశలో వేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ప్రస్తుతం ఉన్నది సరిపోదని, మరిన్ని చర్యలు అవసరమని తెలిపింది. ఈ క్రమంలో దురదృష్టవశాత్తు మరొక కష్టమైన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందంటూ 12శాతం ఉద్యోగుల తొలగింపుపై కంపెనీ సహవ్యవస్థాపకుడు గౌరవ్‌ముంజాల్ నోట్ ద్వారా తెలిపారు. గత యేడాది కంపెనీ ఆగస్టులో 350 మందిని తొలగించింది. కరోనా సమయంలో బాగా కొనసాగిన ఆన్‌లైన్ ఎడ్‌టెక్ కంపెనీల వ్యాపారం పరిస్థితులు తిరిగి నార్మల్ కావడంతో గడ్డుకాలాన్ని ఎదుర్కొంటోంది. జూన్‌లో 150మందిని, ఏప్రిల్‌నెలలో కాంట్రాక్ట్‌ప్రాతిపదికన నియమించబడిన 600 మంది ఉద్యోగులను కూడా తొలగించింది. ఇటీవల తొలగించబడిన ఉద్యోగులకు రెండు నెలల జీతాన్ని పరిహారంగా చెల్లించడంతో పాటు యేడాది పాటు హెల్త్ ఇన్సూరెన్స్, ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ సపోర్ట్ వంటి ప్రయోజనాలను అందించింది.

# పనిచేయని పిఎఫ్ ఖాతాల్లో రూ.4,928 కోట్లు

**న్యూఢిల్లీ, మార్చి 30:** ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద నమోదైన ఖాతాల్లో ఇన్‌యాక్టివ్ స్థితిలో ఉన్న వాటిలో పెద్దఎత్తున నిధులు పేరుకు పోయాయని కేంద్ర కార్మిక శాఖ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. అలా 2022 మార్చి 31 నాటికి దాదాపు రూ.4,927.7 కోట్లు పోగుపడ్డాయని లోక్‌సభలో ఓ ప్రశ్నకు బదులిస్తూ వెల్లడించారు. అయితే ఇన్‌యాక్టివ్ ఖాతాలన్నింటికీ కచ్చితమైన హక్కుదారులున్నారని పేర్కొన్నారు. ఇపిఎఫ్ కింద నమోదైన ఉద్యోగులు తమ వేతనంలో 12 శాతాన్ని పిఎఫ్ ఖాతాకు బదిలీ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ ఖాతాల్లో వరుసగా 36 నెలల పాటు ఎలాంటి జమలు లేకపోతే, వాటిని ఇన్‌యాక్టివ్ ఖాతాలుగా పరిగణిస్తారు. పనిచేసే కంపెనీ నుంచి నిష్క్రమించిన తర్వాత మూడేళ్ల వరకు నిధులను ఉపసంహారించుకోకపోయినా, ఆ ఖాతాలను కూడా ఇన్‌యాక్టివ్‌గా గుర్తిస్తారు. అయితే ఖాతాల్లో ఉండే నిధులకు మాత్రం వడ్డీ జమ అవుతూనే ఉంటుంది.



# హోండా నుంచి రెండు ఎలక్ట్రికల్ స్కూటర్లు

**న్యూఢిల్లీ, మార్చి 30:** హోండా మోటార్ సైకిల్‌అండ్ స్కూటర్ ఇండియా సంస్థ ఇప్పటి వరకు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లోకి అడుగుపెట్టలేదు. పోటీ సంస్థలైన టివిఎస్, బజాజ్ చేతక్, హీరో మోటోకార్ప్, ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయిస్తున్నాయి. మారుతున్న వినియోగధోరణులకు అనుగుణంగా హోండా కూడా ఎలక్ట్రిక్‌టూవీలర్లను తీసుకొచ్చే ప్రాజెక్టుపై పనిచేస్తోంది. 2023-24లో రెండు ఎలక్ట్రిక్ టూవీలర్లను భారతమార్కెట్లోకి ప్రవేశపెట్టనున్నట్లు హోండామోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రకటించింది. ఈ రెండూ స్వాపబుల్ బ్యాటరీతో వస్తాయని తెలిపింది. అంటే ఇంట్లో గంటల తరబడి రీచార్జ్ పెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. బ్యాటరీ చార్జింగ్ చివరికి వచ్చినప్పుడు సమీపంలోని కేంద్రం వద్దకు వెళ్లి రీచార్జ్ అయిన బ్యాటరీతో మార్చుకోవచ్చు. భారత్‌లో తాము మధ్య శ్రేణి ఎలక్ట్రిక్ టూవీలర్లను తెస్తామని హోండా తెలిపింది. 2030 నాటికి యేటా 10 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సామర్థ్యాన్ని చేరుకోవాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. కర్ణాటకలోని నరసపురలోని ప్లాంట్‌లో ఎలక్ట్రిక్‌వాహనాలను తయారు చేయనుంది. వీటిని దేశీయ మార్కెట్‌తోపాటు, విదేశీ మార్కెట్లకూ ఎగుమతి చేయనుంది. స్వాపబుల్ బ్యాటరీతో స్కూటర్లను తెచ్చినప్పటికీ, వాటిని ఇంట్లో చార్జ్ చేసుకునే ఆప్షన్ కూడా ఉంటుంది.



# సిఇఒల తయారీ 'ఫ్యాక్టరీగా ఇన్ఫోసిస్'!

**ముంబై, మార్చి 30:** ప్రతీ కంపెనీని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు నాయకత్వ పాత్రలో ఉండేవారు కీలక పాత్ర పోషిస్తుంటారు. సంస్థ ఎదుగుదలకు వారు తీసుకున్న నిర్ణయాలు చాలా కీలకమైనవిగా ఉంటాయి. పైగా సిఇఒ శక్తి సామర్థ్యాలను ఉపయోగించే తీరు ఆ కంపెనీ భవితవ్యాన్ని నిర్దేశిస్తుంది. చాకుల్లాంటి సిఇఒలను ప్రపంచ కంపెనీలకు అందించే ఒక మెగా ఫ్యాక్టరీగా భారత టెక్ కంపెనీ ఇన్ఫోసస్ ఇటీవల అవతరిస్తోంది. ఈ కంపెనీలో కీలక పాత్రలను నిర్వహించిన సీనియర్ ఉద్యోగులు ప్రస్తుతందేశవిదేశాల్లోని చాలా కంపెనీలకు రథసారథులుగా మారడం కంపెనీకి కూడా మంచి పేరును తెచ్చిపెడుతోంది. ఈ నెల ప్రారంభంలో ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ మోహిత్ జోషి టెక్ మహీంద్రా సిఇఒ పదవీని చేపట్టడానికి రాజీనామా చేసిన విషయంవిదితమే. దీనికిముందు జనవరిలో కంపెనీ మాజీ ప్రెసిడెంట్ రవి కుమార్ కాగ్నిజెంట్ సిఇఒ అయ్యేందుకు కంపెనీని వీడారు. ప్రస్తుతం కంపెనీ సిఇఒగా ఉన్న సలీల్ పరేఖ్ కాంట్రాక్టును ఇన్ఫోసిస్ మరో 5యేళ్ల పాటు పొడిగించింది. అయితే ఈ పొడిగింపుకు ముందు కంపెనీని వీడిన ఇద్దరు సీనియర్లు గతంలో ఇన్ఫోసిస్ సిఇఒ పదవికి అర్హులుగా రేసులో ఉన్నారు. గతంలో కూడా కంపెనీని వీడిన సీనియర్లు చాలా మంది ప్రత్యర్థి సంస్థలకు సారథ్యం వహిస్తున్నారు. ఉత్తమ మేనేజ్‌మెంట్, మంచిపరిపాలన కంపెనీలో ఉన్నందున ఇన్ఫోసిస్‌నుంచి ఎక్కువసంఖ్యలో మంచి లీడర్లు తయారవుతున్నారు. జోషి, కుమార్ విస్తృత స్థాయి పాత్రలను నిర్వహించినప్పటికీ, దానిని భర్తీ చేయడానికి ఇన్ఫోసిస్‌కు 'బలమైన నాయకత్వ బెంచ్' ఉందని నిపుణులు గమనించారు. ఇన్ఫోసిస్‌లోని లీడర్‌షిప్ టాలెంట్‌ను పరిశ్రమ బాగా గుర్తించింది.


# ఫండ్స్‌పై సెబి కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, మార్చి 30:** పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు సెబి ఎప్పుడూ ప్రయత్నిస్తూ ఉంటుంది. ఇందులో భాగంగా నిబంధనలు మారుస్తూ, పలు కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువస్తుంది. ఈ మధ్య మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో వాటికి సంబంధించిన ఓ విషయంపై సెబి అప్‌డేట్ ఇచ్చింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఇన్వెస్టర్స్ సాధారణంగా ఇ-వాలెట్లను వినియోగిస్తుంటారు. అయితే ఇవి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన కెవైసి నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సెబి ఆదేశించింది. మే 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ ప్రకటించింది. మే 8, 2017న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఓ సర్క్యులర్ జారీ చేసింది. మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేసేందుకు ఇ-వాలెట్లను అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా ఒక ఆర్థిక సంవత్సరంలో 50వేలలోపు వీటి ద్వారా పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. యువతను సేవింగ్స్ వైపు ఆకర్షించడానికి, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి చేపట్టిన చర్యల్లో ఇదొక భాగం. మ్యూచువల్ ఫండ్స్ అనేవి అనేక మంది పెట్టుబడిదారుల నుంచి నిధులు సేకరిస్తాయి. వీటిని తిరిగి స్టాక్స్, బ్యాండ్స్, మనీ మార్కెట్ వంటి ఇన్వెస్ట్‌మెంట్ సాధనాల్లో పెట్టుబడులుగా పెడతాయి. తద్వారా సంపదను పెంచుకుంటాయి. అయితే గృహాల్లోని సేవింగ్స్‌ను కూడా మార్కెట్లోకి తరలించే విధంగా ప్రస్తుత విధానాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సెబి భావిస్తోంది.

# వాణిజ్యం

## ఏప్రిల్ 1 నుంచి మారనున్న పన్ను రూల్స్

**న్యూఢిల్లీ, మార్చి 30:** కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2023 ప్రకారం ఆదాయపు పన్ను వ్యవస్థలో కొన్ని కీలక మార్పులు రాబోతున్నాయి. ఇవి ఏప్రిల్ 1, 2023నుంచి అమల్లోకి వస్తాయి. పన్ను చెల్లింపు దారులు ఈ కీలక మార్పుల గురించి తప్పక తెలుసుకోవాల్సి ఉంది. బడ్జెట్ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పన్ను లిమిట్స్ శ్లాబ్ రేట్ల విషయంలో మార్పులను ప్రకటించింది. అలాగే కొత్త పన్ను విధానం కింద రూ.7 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. దీనికి తోడు రూ.7 లక్షలు దాటి స్వల్పంగా ఆదాయం పొందినప్పుడు కూడా ఊరట లభించే



విధంగా కూడా ఇటీవల ప్రకటించింది. అన్నింటి కంటే ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే కొత్త పన్ను విధానాన్ని కేంద్రం డీఫాల్ట్ టాక్స్ ఫైలింగ్ సిస్టమ్‌గా మార్చుతున్నట్లు ప్రకటించింది. రూ.15.5 లక్షల కంటే ఎక్కువ వార్షికఆదాయం కలిగి ఉంటేవారికి రూ.52,500 స్టాండర్డ్ డిడక్షన్ కింద లభించనుంది. అలాగే కొత్త పన్ను విధానంలో పన్ను రహిత ఆదాయం శ్లాబ్ రేటును రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. రూ.15 లక్షల కంటే ఎక్కువ వార్షిక వేతనం ఉన్నవారికి 30శాతం పన్ను రేటు, జీతం ఉన్న ఉద్యోగులకు టిడిఎస్ తగ్గింపు వంటివి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇదే సమయంలో పాత పన్ను విధానం కూడా పన్ను చెల్లింపుదారులకు అందుబాటులోనే ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రి వెల్లడించారు. భౌతిక బంగారాన్ని ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్‌గా మార్చుకోవడం లేదా రిసీట్‌లను గోల్డ్‌గా మార్చుకోవడాన్ని సెబి అధీకృత వ్యాల్ట్ మేనేజర్ ద్వారా చేసినట్లయితే వాటిపై ఏప్రిల్ 1 నుంచి ఎలాంటి పన్ను ఉండబోదు. రూ.5 లక్షల కంటే ఎక్కువ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం నుంచి వచ్చే ఆదాయం కూడా పన్ను పరిధిలోకి వస్తుంది. సాధారణ నివాసితులు రూ.50వేల కంటే ఎక్కువ బహుమతులు పొందితే అవి పన్ను పరిధిలోకి వస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.